
మంగళవారం 25, ఫిబ్రవరి 2025

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల!**

- ఐదు స్థానాలకు మార్చి 20న పోలింగ్
- అదే రోజు కౌంటింగ్

9



# సంక్షేమం.. అభివృద్ధి

## అదే మా ప్రభుత్వ ఆకాంక్ష - 2047నాటికి స్వర్ణాంధ్ర సాకారం

- పది మార్గదర్శక సూత్రాలతో పయనిస్తున్నాం
- 8 నెలల పాలనలో సాధించిన విజయాలెన్నో
- గత ప్రభుత్వ వినాశనాలను అధిగమించాం
- నిరుపేదరహిత సమాజావిష్కరణ లక్ష్యం



- ఉపాధి, నైపుణ్యంతో మానవ వనరుల అభివృద్ధి
- నీటి భద్రతకు పక్కా ప్రణాళికలు అమలు
- రైతు -వ్యవసాయ సాంకేతికతతో ప్రగతి ఫలితాలు
- ప్రపంచ ఉత్తమ వ్యూహరచనలు ఏపీలో అమలు
- వ్యయ నియంత్రణ, విద్యుత్ -ఇంధనంపై దృష్టి
- స్వచ్ఛాంధ్ర, సుపరిపాలన, పౌరుల రక్షణకు చర్యలు
- లక్ష్యాన్ని చేరేవరకూ విశ్రమించేది లేదు...
- ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ పిలుపు
- గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమైన బడ్జెట్ సెషన్స్
- 11 నిమిషాల్లో పలాయనం చిత్తగించిన వైసీపీ

>>2,3,4లో..

# ప్రజల్లోకి.. వాట్సాప్ గవర్నెన్స్

- ప్రతి కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్ పెట్టండి
- వినియోగ విధానంపై ప్రజావగాహన ముఖ్యం
- భవిష్యత్‌లో వాట్సాప్ ద్వారా 500 సేవలు
- ప్రభుత్వాఫీసులు, రైతు బజార్లలో క్యూఆర్ కోడ్ ఏర్పాటు
- బెల్టు షాపులను ఏమాత్రం ఉపేక్షించొద్దు



- నిత్యావసరాల ధరలు ఎప్పటికప్పుడు సమీక్షించండి
- అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశం

5



తొలి ప్రాధాన్యత ఓట్లతోనే..

## కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవాలి!

6

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీనేతలతో మంత్రి లోకేష్ సమీక్ష

# మిర్చి రైతుకు గుడ్‌న్యూస్

## ఫలించిన సీఎం చంద్రబాబు కృషి

5

## మిర్చి మద్దతు ధరను ప్రకటించిన కేంద్రం



కేసుల మాఫీ కోసం గత పాలకుల ఆరాటం..

## రాష్ట్ర ప్రయోజనాలే సీఎం చంద్రబాబుకు ప్రధానం

4

- మిర్చిరైతుల కోసం కేంద్రంతో నిరంతర చర్చలు
- ఫలించి.. నేడు రైతులకు ఊరట
- ప్రధానికి, కేంద్రానికి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు

## పదకొండు నిమిషాల్లోనే సభ నుంచి జగన్, బ్యాచ్ వాకౌట్

8

- ప్రతిపక్ష హెూదా ఇవ్వాలంటూ నినాదాలు
- గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే యత్నం

## వల్లభనేని వంశీ అక్రమాలపై సిట్

8

## అనర్హత భయంతో హాజరు కోసమే అసెంబ్లీకి

- జగన్, వైసీపీ ఎమ్మెల్యేల తీరుపై మంత్రి అచ్చెన్నాయుడు విమర్శ

7

- 11 స్థానాలతో ప్రతిపక్ష హెూదా అడగటం హాస్యాస్పదం

# కుట్రల పేటెంట్ జగన్‌దే!

**వర్ధెల్లి మురళి అబద్ధాల కుతంత్రం -13**

అవినీతి పుత్రిక సాక్షి ఎడిటర్ వర్ధెల్లి మురళి 23.02.2025న ఎడిట్ పేజీలో జగన్ అవలక్షణాల్ని చంద్రబాబుకు అంటగట్టి పెద్ద వ్యాసం రాశారు. అంతిమంగా ప్రజలు నమ్మేది వారి జీవితానుభవాల్ని కాని, జగన్ మాయమాటలు కాదు. అబద్ధాలు, కపట నాటకాలు, కుట్రలది అల్పాయుష్షు మాత్రమే. ఆవుతోలు కప్పుకున్న పులి ఆవులకు మేలు చేస్తుందనేది ఎంతటి అబద్ధమో, జగన్ పేదలకు మేలు చేస్తారనేదీ అలాంటి అబద్ధమే. ప్రకాశం పంతులు, ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలతో జగన్‌కు పోలిక పెట్టడం రోతగా లేదా? నక్కకూ నాగలోకానికి ముడిపెట్టడం కాదా? బొరుగులు పెట్టి బంగారం కొట్టేసే మోసకారి స్కీమ్‌లే నవరత్నాలు. పదిచ్చి వంద కొట్టేశారని పేదలు వారి జీవితానుభవాల ద్వారా గుర్తించి జగన్‌ను 11 స్థానాలకే పరిమితం చేశారనేది పచ్చి నిజం. అమ్మ ఒడికి రూ.13 వేలిచ్చి నాన్న బుడ్డిలో లక్ష కొట్టేశారు. విష పూరిత మద్యంపోసి 35 లక్షలమంది ఆరోగ్యాలు చెడగొట్టారు. అందులో 30 వేలమంది ప్రాణాలు పోయి వారి భార్యల మాంగల్యాలు మంటకలిశాయి.


ఇలా, ఒకటీ రెండూ కాదు. ఐదేళ్ల కాలం మొత్తం దగాలతోనే.. ప్రజల ధన, మాన ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేని టెర్రరిస్టు పాలన సాగించారు. ప్రజలు తమ జీవిత చేదు అనుభవాలను తలచుకొని బ్యాలెట్ బాక్సుల్లో నిశ్శబ్ద విప్లవం సృష్టించారు. జగన్‌ను 11స్థానాలకు పరిమితం చేశారనేది వాస్తవం. ఇంత జరిగినా.. జగన్ ఓటమిపట్ల సరైన ఆత్మ విమర్శ చేసుకోవడంలేదు. ఆత్మస్తుతి పరనిందలో మునిగి తెలుతున్నాడు. "ఎన్నికల్లో జగన్ పార్టీ ఓడిపోయిందని నమ్మడానికి పేదవర్గాల ప్రజలు సిద్ధంగా లేరు. ఏదో మాయ జరిగిందని వారు బలంగా నమ్ముతున్నార"నే జగన్ ఆత్మవంచనను వర్ధెల్లి మురళి వ్యాసంలో వల్లెవేశారు. ఈరకమైన భజన రాతలు వారి నాయకుడిని మరింత ముంచుతాయిగాని బాగు చేయవు.

6

## సంక్షేమం.. అభివృద్ధి

# అదే మా ప్రభుత్వ ఆకాంక్ష

- 2047నాటికి స్వర్ణాంధ్ర సాకారం
- పది మార్గదర్శక సూత్రాలతో పయనిస్తున్నాం
- 8 నెలల పాలనలో సాధించిన విజయాలెన్నో
- గత ప్రభుత్వ వినాశనాలను అధిగమించాం
- నిరుపేదరహిత సమాజావిష్కరణ లక్ష్యం
- ఉపాధి, నైపుణ్యంతో మానవ వనరుల అభివృద్ధి
- నీటి భద్రతకు పక్కా ప్రణాళికలు అమలు
- రైతు -వ్యవసాయ సాంకేతికతతో ప్రగతి ఫలితాలు
- ప్రపంచ ఉత్తమ వ్యూహారచనలు ఏపీలో అమలు
- వ్యయ నియంత్రణ, విద్యుత్ -ఇంధనంపై దృష్టి
- స్వచ్ఛాంధ్ర, సుపరిపాలన, పౌరుల రక్షణకు చర్యలు
- లక్ష్యాన్ని చేరేవరకూ విశ్రమించేది లేదు...
- ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ పిలుపు
- గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమైన బడ్జెట్ సెషన్స్
- 11 నిమిషాల్లో పలాయనం చిత్తగించిన వైసీపీ



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. తొలుత అప్రతిహత విజయం సాధించిన కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ.. ఎనిమిది నెలల కాలంలోనే సాధించిన విజయాలను ఏకరువు పెట్టారు. 2025-26 బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనసభల ఉమ్మడి సమావేశంలో ప్రసంగించడం తనకు దక్కిన గౌరవంగా ప్రకటించుకున్న గవర్నర్.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, భారత ప్రధాని నరేంద్ర మోదీల నాయకత్వంపట్ల విశ్వాసాన్ని, నమ్మకాన్ని ఉంచుతూ.. ఎన్టీయే సంకీర్ణ ప్రభుత్వ సంపూర్ణ మద్దతు ప్రతిబింబిస్తూ.. ఆంధ్రప్రదేశ్ ప్రజలు శాసనసభ ఎన్నికలలో తన ప్రభుత్వానికి అపూర్వమైన తీర్పునిచ్చారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వానికి లభించిన అఖండ, చారిత్రాత్మక మెజారిటీ ప్రజా సంకల్పానికి నిదర్శనం మాత్రమే కాదని, గత ప్రభుత్వ దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా బలమైన ప్రకటన కూడానని గవర్నర్ వ్యాఖ్యానించారు.

"ఎన్నికల్లో ప్రజలు మా ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారు. ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశాం. అన్న క్యాంటీన్లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం. కూటమి వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. అవకాశాలిస్తే ప్రతి ఒక్కరూ మెరుగైన సేవలు అందిస్తారని నమ్ముతున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నాం. విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాం. 2047నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం. బీసీ వర్గాలు సమాజానికి వెన్నెముక. వారికోసం ప్రత్యేక కార్యక్రమాలు. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేదే మా ఆకాంక్ష" అని ప్రభుత్వ పాలనా విధానాన్ని, ఆకాంక్షలను విస్పష్టంగా వెల్లడించారు.

'గత ప్రభుత్వంలో అన్నిరంగాల్లో జరిగిన దుర్వినియోగం వల్ల మనం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితిని ఇదే సభలో గతంలో చేసిన ప్రసంగాన్ని సభ దృష్టికి తెస్తున్నాను. గత ఐదేళ్లలో (2019-24) జరిగిన దుర్మార్గపు పాలన రాష్ట్రాన్ని ఆర్థిక పతనం అంచుకు చేర్చింది. గత ప్రభుత్వంవల్ల రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ఏడు శ్వేతపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేశాను. ఈ శ్వేతపత్రాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దుర్వినియోగాన్ని బయటపెట్టాయి. రాష్ట్ర వనరుల మళ్లింపు, సహజవనరుల దోపిడీ, ఎక్సైజ్, ఇసుక తవ్వకాల్లో లోపభూయిష్ట విధానాలతో రాష్ట్ర ఆదాయానికి గండిపడటం, ప్రభుత్వ పన్నులను దారి మళ్లించడం ద్వారా 25 ఏళ్ల భవిష్యత్తు ఆదాయాన్ని కోల్పోవడం, అధిక రుణస్థాయి మరియు అధిక వడ్డీరేట్లకు రుణాలు తీసుకోవడం, భారత ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం, కేంద్ర ప్రాయోజిత పథకం నిధుల మళ్లింపు, అన్ని ప్రాజెక్టులను స్తంభింపజేయడం ద్వారా నీటిపారుదల రంగం పతనం, ఇంధన రంగం విధ్వంసం, రూ.1.35 లక్షల కోట్లమేర అప్పులు ఉన్నాయి' అని గవర్నర్ నజీర్ వెల్లడించారు.

'అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి దార్శనిక నాయకత్వంలో నా ప్రభుత్వం ఆరు హామీలను అమలు చేసేందుకు, ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర పునరుజ్జీవనం కోసం నిరంతరం కృషి చేస్తూ బ్రాండ్ ఆంధ్ర పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడం ప్రారంభించింది. మొదటి కొద్ది రోజుల్లోనే, మేము వాగ్దానాలను నెరవేర్చడానికి మరియు ప్రజల జీవితాలలో స్పష్టమైన మెరుగుదలను తీసుకురావడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నాము. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయడం, సామాజిక భద్రతా పింఛన్లను రూ.4,000లకు పెంచడం, విద్యారంగాన్ని బలోపేతం చేయడం కోసం 16,347 మంది ఉపాధ్యాయుల నియామకానికి మెగా డిఎస్సీని ప్రకటించడం, ఉపాధి అవకాశాలను అంచనా వేయడానికి మరియు పెంచడానికి నైపుణ్య గణన నిర్వహించడం, 204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, గుంతలులేని రోడ్ల కోసం మిషన్, ఉచిత ఇసుక పాలసీ విధానం అమలు.. ఇందులో భాగమే' అన్నారు.

'గత దుర్భలపాలన, దుష్పరిపాలన నుంచి బాధ్యతాయుతమైన, సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడంలో గత ఎనిమిది నెలల్లో కూటమి ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించింది. గత ప్రభుత్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 74 పథకాలను పునరుద్ధరించి రూ.9,371 కోట్ల అప్పులు తీర్చాం. ఇది ప్రస్తుత మరియు భవిష్యత్తు సంవత్సరాలకు భారత ప్రభుత్వం నుండి మరిన్ని విడుదలకు ప్రేరేపించింది. ఆర్థిక కార్యకలాపాలను పునరుద్ధరించడానికి, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌పై విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి నీటిపారుదల, రోడ్లు, ఇతర పనులకు సంబంధించి రూ.10,125 కోట్ల బిల్లులను క్లియర్ చేశాం. దీర్ఘకాలంగా పెండింగ్‌లోవున్న రూ.2,488 కోట్ల ఆర్థిక సంఘం గ్రాంట్లను విడుదల చేయడం ద్వారా స్థానిక పాలనను బలోపేతం చేశాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగి నిర్మిస్తామని ఇటీవల శాసనసభ ఎన్నికలలో ఎన్డీయే హామీ ఇచ్చినట్లుగా పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు, అమరావతి రాజధాని ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు కర్మాగారం పునరుద్ధరణ, కొత్త రైల్వే జోన్ ఏర్పాటు హామీలను నెరవేర్చాలనే మా నిబద్ధతకు ఇది నిదర్శనం. సుస్థిర వృద్ధి, శ్రేయస్సుకు దోహదపడే 22 కొత్త విధానాలను ప్రారంభించడం ద్వారా బలమైన పునాది వేశాం' అని గవర్నర్ నజీర్ ప్రకటించారు.

### కందుకూరి వ్యాఖ్యలను ప్రస్తావించిన గవర్నర్

బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగిస్తూ కందుకూరి వీరేశలింగం వ్యాఖ్యలను ప్రస్తావించారు. "ప్రతి వ్యక్తిలో ప్రతిభ ఉంటుంది. అవకాశమిస్తే బయటకు వస్తుంది. సమాజాభివృద్ధికి సంక్షేమం, అభివృద్ధి కలిసికట్టుగా వెళ్లాలి. మా ప్రభుత్వం గత ఎనిమిది నెలల్లోనే గణనీయమైన పురోగతి సాధించింది. 22 కొత్త విధానాల ద్వారా సుస్థిర వృద్ధికి బాటలు వేశాం. పోలవరం, అమరావతి మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు పరిరక్షణ, రైల్వే జోన్ ఏర్పాటు హామీలు నెరవేర్చాం. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టాటా పవర్, గ్రీన్ కో గ్రూప్, బీపీసీఎల్, టీసీఎస్ కంపెనీలకు ఆకర్షించాం. ఇన్వెస్టర్లు ఇప్పటి వరకు రూ.6.5 లక్షల కోట్ల పెట్టబడులు పెట్టారు. ఆయా పెట్టుబడుల ద్వారా 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు రానున్నాయి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ.16 లక్షల కోట్లకు విస్తరించింది. తలసరి ఆదాయం కూడా రూ.2.68 లక్షలకు పెరిగింది. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి సీఎం శ్రీకారం చుట్టారు. అమెరికాలోని ప్రవాస తెలుగువాళ్ల తలసరి ఆదాయం ఎక్కువ. ప్రస్తుతం ఏపీ మరో విప్లవానికి నాయకత్వం వహిస్తోంది. పరిపాలన, పరిశ్రమలు, ఆర్థిక వృద్ధిలో ఏఐను వినియోగిస్తున్నాం. పీపుల్ ఫస్ట్ విధానంతో స్వర్ణాంధ్ర సాధనకు సమగ్ర రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేశాం. దేశంలోనే తొలిసారిగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించాం. తల్లులకు చేయూతనిస్తూ 'తల్లికి వందనం' అమలు చేయబోతున్నాం" అని గవర్నర్ వెల్లడించారు.

### పది మార్గదర్శక సూత్రాలు..

స్వర్ణాంధ్ర -2047 సుభిక్ష భవిష్యత్తు కోసం దార్శనికతను నిర్వచించే పది మార్గదర్శక సూత్రాలను కూటమి ప్రభుత్వం రూపొందించింది. సంపూర్ణ పేదరికం నిర్మూలన, మానవ వనరుల అభివృద్ధి -జనాభా నియంత్రణ, నైపుణ్యం పెంపుదల మరియు ఉపాధికల్పన, నీటి భద్రత, రైతు-అగ్రిటెక్, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, వ్యయ నియంత్రణ, విద్యుత్ -ఇంధనం, ఉత్పత్తి పరిపూర్ణత, స్వచ్ఛాంధ్ర, విస్తృత సాంకేతికత ఏకీకరణగా పది మార్గదర్శక సూత్రాలను పేర్కొన్నారు.

### స్వర్ణాంధ్ర -2047

వికసిత్ భారత్ దార్శనికతతో నా ప్రభుత్వం 'పీపుల్ ఫస్ట్' విధానంతో స్వర్ణాంధ్ర -2047 సాధనకు సమగ్ర రోడ్ మ్యాప్‌ను అమలు చేస్తోంది. 15శాతం వృద్ధి రేటుపై దృష్టి సారించడం ద్వారా 2047నాటికి, వందేళ్ల స్వతంత్ర భారతదేశానికి గుర్తుగా 'సంపన్న, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన' సుస్థిరమైన, అత్యంత నివాసయోగ్యమైన సమాజంగా మారడానికి.. రూ.58లక్షల తలసరి ఆదాయంతో రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా మారడానికి రాష్ట్రం ప్రత్యేకమైన అంతర్గత బలాలను సద్వినియోగం చేసుకుంటోంది.

### నిరుపేదరహిత సమాజం

వ్యక్తులు, కుటుంబాలకు సాధికారత కల్పించడం ద్వారా రాబోయే కొన్నేళ్లలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడం స్వర్ణాంధ్ర -2047 ప్రయాణంలో ఒక ఆవశ్యకత. ప్రతి నెలా 1నే ఇంటివద్దే పింఛన్లు అందించే దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం ఎన్టీఆర్ భరోసాకు శ్రీకారం చుట్టాం. ఈ పథకం ద్వారా సుమారు 64 లక్షలమంది లబ్ధి పొందుతున్నారు. నిరుపేదలకు ఆహార భద్రత కల్పించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థను (పిడిఎస్) బలోపేతం చేసి, రూ.5ల నామమాత్రపు ధరకే పౌష్టికాహారం అందించే 204 అన్న క్యాంటీన్లు పునరుద్ధరించాం. బలహీన వర్గాల విద్య, సామాజిక భద్రత, ఆర్థిక సాధికారతపై దృష్టి సారించాం.

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థులకు ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అమలు చేస్తున్నాం. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, ఆదాయకల్పన కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారించి రూ.2000 కోట్లను కేటాయిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఆర్థిక మద్దతు పథకాలను పునరుద్ధరించాం. ముఖ్యంగా 4.93 లక్షల మంది బలహీన గిరిజన సమూహాలతో కలుపుకొని 27.39 లక్షల షెడ్యూల్డ్ తెగల సమగ్ర సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. వెనుకబడిన తరగతుల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. బీసీ సామాజిక వర్గాల సంక్షేమం కోసం, స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు, ఆదాయం వచ్చే కార్యకలాపాల కోసం వివిధ కార్పొరేషన్లకు రూ.896 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడంతో సహా పలు కీలక కార్యక్రమాలను మేము అమలు చేయడం జరిగింది. రాష్ట్ర శాసనసభలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపించాం. స్థానిక సంస్థలు మరియు నామినేటెడ్ పోస్టులలో 34 శాతం రిజర్వేషన్లను కల్పించే దిశగా మేము పనిచేస్తున్నాం. ప్రత్యేక బీసీ పరిరక్షణ చట్టాన్ని తెచ్చేందుకు రోడ్‌మ్యాప్ రూపొందించాం. ఆలయ అర్చకుల గౌరవ వేతనాన్ని రూ.15,000లు, నాయీబ్రాహ్మణుల గౌరవ వేతనాన్ని రూ.25,000లకు పెంచాం. నిరుద్యోగ వేద విద్యార్థులకు రూ.3,000ల భత్యాన్ని ఇస్తున్నాం.

మహిళల సంక్షేమానికి దీపం-2 పథకాన్ని ప్రవేశపెట్టాం. ఇప్పటివరకు రూ.686 కోట్ల మొత్తం పంపిణీతో ఇప్పటికే 86.50 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరింది. "అందరికీ ఇల్లు" పేరిట అవసరమైనచోట ఇంటి స్థలాలను తగువిధంగా సమకూరుస్తూ సంతృప్త విధానంలో 2029 చివరినాటికి రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలన్నింటికీ శాశ్వత గృహాలను సమకూర్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. మొదటి ఏడాది పూర్తయ్యేనాటికి పట్టణ మరియు గ్రామీణ పేదల కోసం

- (మిగతా వివరాలు 3లో)

## సంక్షేమం.. అభివృద్ధి

# అదే మా ప్రభుత్వ ఆకాంక్ష



(2వ పేజీ తరువాయి)

4 నుండి 5 లక్షల ఇళ్ళను పూర్తి చేయనున్నాం. ఈ విధంగా సమష్టి దార్శనికత, ఆలోచనలు, అంకితభావంతో కూడిన కార్యక్రమాలకు స్థూలస్థాయిలో ప్రణాళికలు రచించి, సూక్ష్మస్థాయిలో అమలు చేయడం ద్వారా ప్రతి పౌరుడికి సుసంపన్నమైన, స్వావలంబన, గౌరవప్రదమైన భవిష్యత్తును నిర్ధారిస్తూ పేదరికంలేని సమాజం దిశగా ఆంధ్రప్రదేశ్‌ను ప్రభుత్వం నడిపిస్తోంది.

### మానవ వనరుల అభివృద్ధి మరియు జనాభా నిర్వహణ

సుస్థిర ఆర్థిక వృద్ధికి మరియు మానవ వనరుల అభివృద్ధికి నైపుణ్యం, ఆరోగ్యకరమైన శ్రామిక శక్తి మూలస్తంభమని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుంది. దార్శనికతకు అనుగుణంగా విద్య, ఆరోగ్య రంగాలపై వ్యూహాత్మక దృష్టి సారించడం ద్వారా మానవ వనరుల సామర్థ్యాన్ని బలోపేతం చేస్తున్నాం. ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టితో డిజిటల్ పరిజ్ఞానం, సృజనాత్మకతను మేళవించి ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నాం. సుమారు రూ.1770 కోట్లమేర పెండిగ్ బకాయిలు తీర్చి.. ఎన్టీఆర్ వైద్యసేవ, ఉద్యోగుల ఆరోగ్య పథకంవంటి కీలక పథకాలను పునరుద్ధరించాం. ప్రతి శాసనసభ నియోజకవర్గంలోనూ 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం కోసం ఒక విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

వ్యవసాయం, ఆహారపు అలవాట్లు మరియు ఆరోగ్యం మధ్య అనుసంధానంపై దృష్టి పెట్టడం ద్వారా మన జనాభా యొక్క మారుతున్న ధోరణులను పరిష్కరిస్తున్నాం. ప్రోటీన్ అధికంగా ఉండే గుడ్లు మరియు సేంద్రీయ ఉత్పత్తులు వంటి ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలను ప్రజలు ఎక్కువగా ఎంచుకుంటున్నారు. ఈ మార్పులో ఏపీ అగ్రగామిగా ఉంది.

మన సమాజ మూలాలను పటిష్టపరచడానికి ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర విద్యా సంస్కరణలను నా ప్రభుత్వం అమలు చేస్తున్నది. సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా మేము దేశంలోనే మొట్టమొదటి మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌హోను నిర్వహించాం. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం' అనే మధ్యాహ్న భోజన కార్యక్రమానికి మేము తిరిగి రూపకల్పన చేశాం. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కార్యక్రమం ద్వారా 35.94 లక్షల మంది విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించనున్నాం. 'మనబడి -మన భవిష్యతు' వంటి కార్యక్రమాల ద్వారా మేము మౌలిక సదుపాయాలను ఆధునీకరిస్తున్నాం. ఉన్నత విద్యను క్రమబద్ధీకరించడానికి, సుస్థిర కార్యవిధానాలను అనుసరించి, పూర్తిగా ప్రతిభ ఆధారంగా 9 విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సలర్లను నియమించాం. దూరదృష్టి, లక్ష్యసాధనతో, సుస్థిర ఆర్థికాభివృద్ధికి పునాది వేస్తూ ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి, సమర్థవంతమైన జనాభా నిర్వహణను ప్రోత్సహిస్తున్నది.

### ఉపాధి, నైపుణ్యం

విద్య, నైపుణ్యాల పెంపు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వ్యూహానికి కేంద్ర బిందువులు. నైపుణ్యాల ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ అప్‌గ్రేడేషన్‌పై దృష్టిసారిస్తూ స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రజల నైపుణ్యాలను గుర్తించడానికి రాష్ట్రం మొట్టమొదటిసారిగా నైపుణ్య గణనను నిర్వహిస్తోంది. అభివృద్ధికి 'ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త' అనే అంశంపై దృష్టిసారిస్తూ ఉపాధికల్పనకు బలమైన పునాది వేయడమే ప్రభుత్వ సమగ్ర విధానం. ఆత్మగౌరవం, ఆర్థిక స్థిరత్వం రెండింటినీ తీసుకొచ్చే వృత్తులకు విలువనిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎల్లప్పుడూ స్వీయ సంతృప్తికరమైన పనిని స్వీకరించడం జరిగింది. అవకాశాలను చురుకుగా ఉపయోగించుకోవడానికి ప్రేరేపిస్తుంది, నైపుణ్యాలను స్థిరమైన జీవనోపాధిగా మారుస్తుంది. స్థానిక పరిశ్రమ అవసరాలను తీర్చడానికి నిరుద్యోగ యువత, కళాశాల డ్రాపవుట్‌లకు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, డిగ్రీ కళాశాలల్లో 200 స్కిల్ హబ్‌లను ఏర్పాటు చేశాం. మనం ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుకున్నాం. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై దృష్టి సారించారు. ఈ కార్యక్రమం క్రింద 4,700 ఎకరాల్లో 800పైగా భూకేటాయింపులను విజయవంతంగా నిర్వహించి, రూ.78,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు 48,789 ఉద్యోగాలను కల్పించడమయింది.

కీలక ఉపాధికల్పన రంగంగా ఉన్న పర్యాటకం సమాజాలలో సాధికారత తీసుకురావడంలో, సుస్థిరవృద్ధిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఆంధ్రప్రదేశ్ టూరిజం పాలసీ 2024-29 రాష్ట్రం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వం, సహజ సౌందర్యం, వైద్యం మరియు ఎకో టూరిజం సామర్థ్యాలను ఉపయోగించుకోవడం ద్వారా రాష్ట్రాన్ని ప్రపంచపర్యాటక కేంద్రంగా మార్చాలని భావిస్తున్నది. పర్యావరణ ప్రభావాన్ని తగ్గించేందుకు పచ్చదనం కార్యకలాపాలను ఏకీకృతం చేస్తూ సుస్థిర పర్యాటకంపై రాష్ట్రం దృష్టిసారిస్తున్నది.

ఎంఎస్ఎంఈలు, టెక్స్‌టైల్స్, పర్యాటకం వంటి అధిక వృద్ధి రంగాలపై దృష్టిసారిస్తూ బ్లూ, వైట్ కాలర్ ఉద్యోగాలతో సహా అన్ని కేటగిరీల్లో ఉపాధిని కల్పించడం ఆంధ్రప్రదేశ్ సమగ్ర వ్యూహం. ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్స్, అపెరల్ అండ్ గార్మెంట్ పాలసీ 2024 ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం విధానంలో ఐదు టెక్స్‌టైల్ పార్కుల ద్వారా ఐదేళ్లలో రూ.10,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం మరియు 2 లక్షల ఉద్యోగాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇలాంటి వ్యూహాత్మక చొరవలు, అచంచలమైన నిబద్ధత ద్వారా, ఆంధ్రప్రదేశ్ ఉపాధి, అధునాతన నైపుణ్యానికి కేంద్రంగా రూపాంతరం చెందుతున్నది. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి కల్పించడానికి లేదా ఉపాధి భత్యం ఇవ్వడానికి మేము కట్టుబడి ఉన్నాం.

### నీటి భద్రత

ప్రతి ఇంటికి తాగునీరు అందించడం, సమాన పంపిణీ, వ్యవసాయ స్థితిస్థాపకత కోసం నదుల అనుసంధానం, సంరక్షణ చర్యల ద్వారా అన్ని రంగాల్లో నీటి వినియోగాన్ని గరిష్టతరం చేయడాన్ని కట్టుదిట్టం చేస్తూ నీటి సురక్షిత భవిష్యత్తుకు ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉంది. నీటికి సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరించడానికి మరియు కరువు ప్రభావాన్ని తగ్గించేందుకు పరిష్కారాలను కనుగొనడానికి ప్రాధాన్యతా ప్రాతిపదికన వినియోగదారులందరికీ నీటి లభ్యతను సులభతరం చేయడానికి, గృహ అవసరాలు, పారిశ్రామిక, వ్యవసాయ మరియు ఇతర వినియోగదారులకు నీటిని అందించేందుకు ఒక కొత్త రాష్ట్ర జల విధానాన్ని రూపొందించడమవుతున్నది.

గత ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టులు మరియు మౌలిక సదుపాయాలను పూర్తిగా ఉపేక్షించడంతో రాయలసీమ మరియు ఉత్తరాంధ్ర ప్రాంతాలలోని ప్రాజెక్టులన్నీ ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం తిరిగి దృష్టిసారించి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పోలవరానికి అనుసంధానం చేస్తుంది. మన జీవనాడి అయిన పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు 73శాతం పురోగతి సాధించి, వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే కాకుండా 28.5 లక్షల మందికి లబ్ధిని చేకూరుస్తూ, 540 గ్రామాలకు తాగునీటిని కూడా అందిస్తుంది. పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చడానికి 960 మెగావాట్ల జలవిద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. గత ప్రభుత్వ అనైతికత వల్ల డయాఫ్రమ్ వాల్ కూలి, ప్రాజెక్టు జాప్యానికి కారణమయింది. పోలవరం ప్రాజెక్టు ఇప్పుడు మళ్లీ పట్టాలెక్కి 2027నాటికి దాని వాస్తవ స్థాయికి పూర్తి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉంది. కరవు రహిత రాష్ట్ర లక్ష్యాన్ని సాధించే దిశగా, మా ప్రభుత్వం పోలవరం నుండి బనకచెర్ల నదీ అనుసంధాన ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. ఇది లింక్ కాలువ ద్వారా గోదావరి నది నుండి బనకచెర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటిని బదిలీ చేస్తుంది. ఇది జీవితాలను మార్చడమే కాదు, కరువును అభివృద్ధిగా, కొరతను సమృద్ధిగా మరియు నిరాశను నమ్మకంగా మారుస్తున్నది. ఒకప్పుడు సుదూర స్వప్నంగా ఉన్న నీరు ఇప్పుడు సాకారమై, రాయలసీమను నీటి సురక్షిత ప్రాంతంగా మార్చనుంది.

అమృత్ -జల్ జీవన్ మిషన్ (జెజెఎం) అమలు గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయింది. మనం ఈ అవకాశాన్ని కోల్పోయినపుడు, ఇతర రాష్ట్రాలు వాటిని పెద్దఎత్తున అమలు చేశాయి. జెజెఎం విషయంలో ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర వాటా నిధులు విడుదల చేయకపోవడం వల్ల కేవలం రూ.2,255 కోట్లు మాత్రమే వినియోగించుకుంటూ, ఏపీ అట్టడుగున నిలిచింది. దీనిని ఇప్పుడు కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది. కేంద్ర ప్రభుత్వ మద్దతుతో, ప్రతీ కుటుంబానికి కుళాయి నీరు అందేటట్లు చేయడానికి, నిధులను వినియోగించుకోవాలనీ మరియు 95.44 లక్షల గ్రామీణ కుటుంబాలన్నింటికీ వర్తింప చేయాలన్న నిశ్చయంతో ఉంది. ఈ చొరవల ద్వారా ఆంధ్రప్రదేశ్ నీటి భద్రత, వ్యవసాయపరంగా సుసంపన్నమైన, పర్యావరణపరంగా సుస్థిర భవిష్యత్తుకు పునాది వేస్తోంది.

### రైతు -వ్యవసాయ సాంకేతికత

వ్యవసాయం ఎల్లప్పుడూ ఏపీకి వెన్నెముకగా ఉంది. ఇప్పుడు రైతు -వ్యవసాయ సాంకేతిక జోక్యాల ద్వారా ఈ రంగాన్ని మరింత లాభదాయకంగా మరియు సుస్థిరంగా మారుతోంది. ఆహార ఉత్పత్తి నుంచి ఆహార ప్రాసెసింగ్ వైపుకు మళ్లించడం, వ్యవసాయ ఉత్పత్తులకు విలువను జోడించడం మరియు రైతులకు కొత్త అవకాశాలను సృష్టించడంపై దృష్టి సారించింది. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, పద్ధతులను అవలంభించాలనే తపనతో ఉన్న వినూత్న మరియు అభ్యుదయ రైతులకు ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడూ నిలయంగా ఉంది. రాబోయే ఐదేళ్లలో ప్రకృతి సేద్య అనుసరణను 10.68 లక్షల మంది రైతుల నుంచి 50 లక్షల మంది రైతులకు పెంచడానికి, విస్తీర్ణాన్ని 4.95 లక్షల హెక్టార్ల నుంచి 20 లక్షల హెక్టార్లకు పెంచి, ప్రకృతి సేద్యంలో ఆంధ్రప్రదేశ్-ను అగ్రగామిగా చేయాలనే లక్ష్యంతో ప్రకృతి సేద్య పద్ధతులను అవలంభించేలా మేము రైతులను ప్రోత్సహిస్తున్నాం. సమీకృత, సాంకేతిక ఆధారిత చొరవలపై దృష్టిసారించడం ద్వారా, ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా లాభదాయకంగా మరియు సుస్థిరంగా ఉండే స్థితిస్థాపక వ్యవసాయ రంగాన్ని నిర్మిస్తోంది.

### ప్రపంచ ఉత్తమ వ్యూహరచనలు

మెగా పోర్టులు, అంతర్జాతీయ విమానాశ్రయాలు మరియు మల్టీ మోడల్ రవాణా కేంద్రాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. అవి మన రాష్ట్రాన్ని ప్రపంచ మార్కెట్లతో అనుసంధానించే కొత్త వాణిజ్య కారిడార్లను ఏర్పాటు చేస్తాయి. బహిరంగ వర్తక విధానాన్ని అమలు చేయడం, తదుపరి తరం కమ్యూనికేషన్ కోసం టెలికం స్పెక్ట్రమ్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం మరియు విస్తృత డిజిటల్ కనెక్టివిటీని నిర్ధారించడం ద్వారా రాష్ట్రం ప్రపంచ స్థాయి డిజిటల్ మరియు భౌతిక మౌలిక సదుపాయాలను కలిగివుండాలని లక్ష్యంగా పెట్టుకుంది. 1,053 కిలోమీటర్ల తీరప్రాంతం, వ్యూహాత్మక కనెక్టివిటీ మరియు ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను అందిపుచ్చుకోవడం ద్వారా ఏపీని ప్రపంచ అత్యుత్తమ లాజిస్టిక్స్ రాష్ట్రంగా రూపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. విశాఖపట్నం, కృష్ణపట్నం, రామాయపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం మరియు మూలపేట ఓడరేవులతోపాటు ప్రస్తుతమున్న 10 పోర్టులన్నింటినీ ప్రపంచస్థాయి ఓడరేవులుగా తీర్చిదిద్దుతున్నాము.

2029నాటికి, వైజాగ్ 46.23 కిలోమీటర్ల మెట్రో రైల్ నెట్‌హోవర్క్‌హోను కలిగి ఉండగా, విజయవాడలో 38.40 కిలోమీటర్ల నెట్‌హోవర్క్ కలిగి ఉంటుంది. రూ.22,507 కోట్ల ఉమ్మడి పెట్టుబడితో ఈ ప్రాజెక్టులు రవాణా మౌలిక సదుపాయాలను ఆధునీకరించి, ప్రయాణ సమయాన్ని తగ్గించడంతోపాటు ఆర్థిక వృద్ధికి దోహదపడతాయి.

వాటర్ షెడ్లు, వీధిదీపాలు మరియు పారిశుధ్య సదుపాయాలు వంటి గ్రామీణ మౌలిక సదుపాయాలను ప్రభుత్వం బలోపేతం చేస్తుంది. ప్రజల చురుకైన భాగస్వామ్యంతో, సమగ్ర గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించింది. సిసి రోడ్లు, బిటి రోడ్లు, పశువుల షెడ్లు.. ఇలా 30,000 పనులను మంజూరు చేసింది. 4,300 కి.మీ.ల సిసి రోడ్లను మంజూరు చేసింది. వాటిలో 3,000 కి.మీ.లు పూర్తయ్యాయి. 1300 కి.మీ.లు తుది దశలో ఉంది.

### వ్యయ నియంత్రణ, విద్యుత్ -ఇంధనం

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వ్యూహానికి ఇంధనం ఒక కీలక అంశం. ప్రపంచస్థాయి క్లీన్ ఎనర్జీ చొరవలతో రాష్ట్రం ముందంజలో ఉంది. ఇంధన రంగంలో వ్యయ నియంత్రణలో విద్యుత్ -ఇంధన శాఖ యొక్క అచంచలమైన నిబద్ధత ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుస్థిరతను పునర్నిర్మిస్తోంది.

2024, ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ, ఇంధన ఉత్పత్తి మరియు వినియోగంలో స్వయం స్వావలంబన సాధించాలన్న రాష్ట్ర లక్ష్యంతో కలుపుకొని 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని జోడించడం, రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం మరియు 7.5 లక్షల ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగాలను సృష్టించడాన్ని లక్ష్యంగా నిర్దేశించుకోవడమయింది. వాహనాలన్నింటినీ 100శాతం విద్యుదీకరణ చేయడానికి సంబంధించిన ప్రణాళికలతో ఎలక్ట్రిక్ వాహనాలకు మారడంలో కీలక పాత్ర పోషించనుంది. మొత్తం విద్యుత్ రంగాన్ని పునర్ నిర్మించడం ద్వారా ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో

- (మిగతా వివరాలు 4లో)

చైతన్యరథం

### కేసుల మాఫీ కోసం గత పాలకుల ఆరాటం..

# రాష్ట్ర ప్రయోజనాలే సీఎం చంద్రబాబుకు ప్రధానం

- మిర్చిరైతుల కోసం కేంద్రంతో నిరంతర చర్చలు
- ఫలించి.. నేడు రైతులకు ఊరట
- ప్రధానికి, కేంద్రానికి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు



అమరావతి (చైతన్యరథం): గత పాలకులు కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడితే... చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రగతిశీల ప్రభుత్వం నిరంతరం రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం పరితపిస్తోందని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మిర్చి రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన ప్రయత్నాలు ఫలించాయన్నారు. కేంద్రప్రభుత్వ పెద్దలతో ముఖ్యమంత్రి నిరంతరం జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరోసగం భరించేలా మిర్చిరైతులకు క్వింటాలు కనీస మద్దతు ధర రూ.11,781లు చెల్లించేందుకు కేంద్రం అంగీకరించింది. 2024-25 సంవత్సరంలో రైతులు పండించిన 2.58లక్షల టన్నుల మిర్చిని కనీస మద్ధతుధరకు కొనుగోలు చేయాలని నిర్ణయించడం హర్షణీయం. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు వినతికి పెద్దమనసుతో సానుకూలంగా స్పందించి, మిర్చి రైతులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కి, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

### సంక్షేమం.. అభివృద్ధి

# అదే మా ప్రభుత్వ ఆకాంక్ష

**(3వ పేజీ తరువాయి)**

ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నది. కుప్పం నియోజకవర్గంలో గృహ, వ్యవసాయ వినియోగదారులు, ప్రభుత్వ భవనాలను 100 శాతం సోలరైజేషన్ సాధించి సుస్థిరాభివృద్ధికి కొత్త ప్రమాణాలను నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఉత్పత్తి పరిపూర్ణత

ఆవిష్కరణ, నాణ్యత మరియు ప్రపంచ పోటీతత్వాన్ని నడిపించే ఉత్పత్తి పరిపూర్ణ పర్యావరణ వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తోంది. సంపద సృష్టిని వేగవంతం చేస్తూ, ఈ పర్యావరణ వ్యవస్థ పెద్దఎత్తున ఉపాధి అవకాశాలను పెంపొందిస్తుంది. ఉత్పత్తి పరిపూర్ణత అనేది "మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్"ను ప్రపంచ విశిష్టతకు చిహ్నంగా మార్చేటట్లు చేయడం కోసం ఎన్డీయే ప్రభుత్వం యొక్క అచంచలమైన నిబద్ధత. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏకీకృతం చేయడం, ఉత్తమ పద్ధతులను అవలంబించడం మరియు బలమైన నాణ్యతా నియంత్రణ వ్యవస్థలను అమలు చేయడం ద్వారా, మేము మా ఉత్పత్తులను అత్యంత కఠినమైన అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మెరుగుపరుస్తున్నాం. నాణ్యత, విశిష్ఠతకు ప్రమాణాలను నిర్దేశిస్తూ, ఉద్యానవన రంగం, ఆక్వాకల్చర్‌లో ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయిలో అగ్రగామిగా అవతరించింది. భారతదేశపు అతిపెద్ద పండ్ల ఉత్పత్తిదారుగా, దేశం మొత్తం ఉత్పత్తిలో 15.6 శాతం వాటాను అందిస్తూ ఆయిల్ పామ్, బొప్పాయి, నిమ్మ, కోకో, టమోటా మరియు కొబ్బరి వంటి కీలక పంటల ఉత్పాదకతలో రాష్ట్రం అగ్రగామిగా ఉంది. రాష్ట్రంలో 11 కీలక పంటలకు క్లస్టర్ ఆధారిత విలువ చైనులను సుస్థిర అభివృద్ధి, మార్కెట్ పోటీతత్వానికి తగ్గట్టుగా ప్రోత్సహిస్తుంది. ఈ-మిర్చా కార్యక్రమం మిరప ఉత్పత్తి, మార్కెటింగ్ కోసం డిజిటల్ ఆవిష్కరణలను ఉపయోగిస్తోంది.

## స్వచ్ఛాంధ్ర:

పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, సుస్థిర ఆంధ్రప్రదేశ్ కోసం సమగ్ర దార్శనికతను ప్రతిబింబిస్తుంది స్వచ్ఛాంధ్ర. ఈ చొరవ భౌతిక పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, కుటుంబ పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ మరియు పనిప్రాంత పరిశుభ్రతకు మించి ఉంటుంది. ఇది ఆలోచనల స్వచ్ఛత, ఆరోగ్యకరమైన జీవనం మరియు మన పరిసరాల పట్ల సమిష్టి బాధ్యతను పెంపొందిస్తుంది. నా ప్రభుత్వం వ్యర్థాలను వేరుచేయడం, చెత్తను తగ్గించడం మరియు బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం, పర్యావరణ స్పృహ కలిగిన పద్ధతులను అవలంభించడానికి పౌరులను ప్రోత్సహిస్తోంది. ప్రతినెలా 3వ శనివారం "స్వచ్ఛాంధ్ర దినోత్సవం"గా పాటిస్తూ పరిశుభ్రత కార్యక్రమాలు మరియు అవగాహన కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనడాన్ని ప్రోత్సహిస్తున్నాం.

## విస్తృత సాంకేతికత ఏకీకరణ

పరిపాలన, సర్వీస్ డెలివరీ, రిసోర్స్ మేనేజ్‌మెంట్‌ను పెంచడం ద్వారా అన్ని రంగాల్లో విస్తృత సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ పరివర్తనకు ప్రభుత్వం నాయకత్వం వహిస్తోంది. ఏఐ, బ్లాక్ చెయిన్, డ్రోన్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) పరిపాలనా ప్రతిస్పందనలో సమర్థత, పారదర్శకతను పెంచుతున్నాయి. సర్వీస్ డెలివరీ మరియు నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి విస్తృత సాంకేతికత ప్రభుత్వం యొక్క భౌతిక మౌలిక సదుపాయాలను భర్తీ చేస్తోంది. పరిపాలనా ప్రతిస్పందనను పెంచడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చెయిన్, కంప్యూటర్ విజన్ మరియు డ్రోన్లను ఉపయోగిస్తూ రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్-టిజిఎస్) 4.0 ఈ డిజిటల్ పరివర్తనలో ముందంజలో ఉంది. దేశంలోనే తొలిసారిగా వాట్సప్ గవర్నెన్స్ అందుబాటులోకి వచ్చింది. 161 పౌరసేవలు అందిస్తూ 'మన మిత్ర' అనే వాట్సప్ గవర్నెన్స్ కార్యక్రమాన్ని మేము ప్రారంభించాం. ఇది డిజిటల్ గవర్నెన్స్‌కు జాతీయ ప్రమాణాలను నిర్దేశించింది.

## సుపరిపాలన - పౌరుల రక్షణ

నేరాలపట్ల ఏమాత్రం ఉపేక్షలేని ధృడమైన నిబద్ధతతో మంచిపాలనకు కట్టుబడి ఉంది. మానవ సంక్షేమం, సామాన్యుల భద్రత మా ముఖ్య ప్రాధాన్యత. నా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ మౌలిక సదుపాయాలు మరియు ప్రజా భద్రతా చర్యలను బలోపేతం చేస్తోంది. ప్రజా భద్రత, ట్రాఫిక్ నిర్వహణ మరియు రియల్ టైం గవర్నెన్స్‌ను మెరుగుపరచడానికి, లక్షలాది ప్రైవేట్ సిసిటివి కెమెరాలను అనుసంధానించడంతో పాటు సుమారుగా 20,000 సిసిటివి కెమెరాలతో ఒక రాష్ట్ర వ్యాప్త క్లౌడ్ ఆధారిత ఐపి సిసిటివి నిఘా వ్యవస్థను మోహరించడమైనది. సైబర్ నేరాలను నేర్పుగా ఎదుర్కోవడానికి, ప్రతి జిల్లాలో ఒక సైబర్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించడమవుతున్నది. ఏపీలో గంజాయి మరియు మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈఎజిఎల్ఇ), విద్యాసంస్థలు మరియు యువతపై దృష్టిని సారిస్తోంది. మా ప్రభుత్వం, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, గంజాయి అక్రమ రవాణా మరియు మహిళలపై నేరాలు వంటి సంఘ విద్రోహ శక్తులను ముందస్తుగా నియంత్రించడం మరియు అటువంటి దుర్మార్గపు చర్యలను నిర్మూలించడానికి తగిన పద్ధతులను తీసుకురావడం ద్వారా వాటిని పరిష్కరిస్తోంది. నేరాలను ఏమాత్రం సహించకుండా, సురక్షితమైను సమాజాన్ని నిర్వహించడానికి, ముఖ్యంగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా, శాంతి భద్రతలను కఠినంగా అమలు చేయడమవుతుంది. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత మరియు అందరికీ న్యాయం మరియు భద్రతనిస్తూ, మహిళలపై జరిగే ఏ నేరాన్నైనా కఠినంగా అణచివేయడం జరుగుతుంది. సాంకేతిక పరిజ్ఞానం యొక్క నిరంతర అనుసంధానంతో, విజిబుల్ పోలీసింగ్, ఇన్విజిబుల్ పోలీసు ద్వారా సమర్థవంతంగా శాంతిభద్రతలను కట్టుదిట్టం చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాం.

## ముగింపు

స్వర్ణాంధ్ర దిశగా ఏపీ పయనం సమృద్ధి, సమ్మిళితత్వం, సుస్థిరతపట్ల అచంచలమైన నిబద్ధతకు ఒక స్పష్టమైన ఉదాహరణ. ఈ దార్శనికత అంకెలు, ఆర్థిక సూచికలకు అతీతంగా ఉంటుంది. ఇది ప్రజలను శక్తివంతం చేయడం, వర్గాలను బలోపేతం చేయడం మరియు రాష్ట్రం యొక్క ప్రతి మూలకు పురోగతి చేరేలా చూస్తుంది. ఇది కేవలం ప్రభుత్వ చొరవ మాత్రమే కాదు, ఆధునిక, స్వావలంబన, అంతర్జాతీయంగా పోటీతత్వం కలిగిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి భాగస్వామి సహకరించాలని పిలుపునిచ్చే ఉద్యమం. పొలాల్లో సమృద్ధిని పెంపొందించే రైతులు, ఆవిష్కరణలను ప్రోత్సహించే పారిశ్రామికవేత్తలు, కొత్త శక్తిని తీసుకువచ్చే యువత మరియు సమ్మిళితత్వాన్ని నిర్ధారించే సామాజిక నాయకులు ఇందులో ఉన్నారు.

వేగంగా మారుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పాల్గొనడానికి అవసరమైన సాధనాలతో యువతను సన్నద్ధం చేస్తూ విద్య, నైపుణ్యం మరియు డిజిటల్ ప్రాప్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రతి వ్యక్తి సాధికారతను పొంది మరియు అందరినీ కలుపుకున్నట్లు భావించినప్పుడు మాత్రమే పురోగతి సాధించామని నిజంగా చెప్పగలం.

"లేవండి, మేల్కొనండి మరియు లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించవద్దు" అని స్వామి వివేకానంద చెప్పిన మాటలను నేను ఇప్పుడు ఉదహరిస్తున్నాను. చివరగా, ఆంధ్రప్రదేశ్ యొక్క బలం దాని విధానాలు మరియు ప్రాజెక్టులలో మాత్రమే కాదు, దాని ప్రజల మమైకత, దృఢసంకల్పం మరియు ఆవిష్కరణ స్ఫూర్తిలో ఉందని గుర్తుంచుకుందాం. ముందున్న మార్గం అవకాశాలతో నిండి ఉంది. వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మనలో ప్రతి ఒక్కరిపై ఉంది. ఇది మనదైన తరుణం. వ్యవహరించాల్సిన సమయమూ ఇప్పుడే. కలిసికట్టుగా పనిచేద్దాం, కలిసి నిర్మించుకుందాం, కలిసి ఎదుగుదాం, ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశానికే కాదు, ప్రపంచానికే ఒక అభివృద్ధి మార్గదర్శిగా నిలిచేలా చేద్దాం' అని గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రభుత్వం తరపున పిలుపునిచ్చారు.

### విద్యుదాఘాతంతో

# నలుగురు మృతి

- మంత్రులు గొట్టిపాటి, నాదెండ్ల, దుర్గేష్ దిగ్భ్రాంతి
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ

అమరావతి (చైతన్యరథం): గుంటూరు జిల్లా పెదకాకానిలో విద్యుదాఘాతంతో నలుగురు మృతిచెందారు. ఒక గోశాలలో సంపులో పనులు చేస్తుండగా విద్యుదాఘాతంతో నలుగురు మృతి చెందారు. గోశాల వృథా నీరు మొత్తం పక్కనే ఉన్న మూడు సంపుల్లో చేరేలా నిర్వాహకులు ఏర్పాటు చేశారు. సంపులో చెత్త పేరుకుపోవడంతో నీరు నిలిచిపోయింది. అక్కడే పనిచేస్తున్న ఏకుల రాజేష్, యాదగిరి బాలయ్య, గంధాల మహంకాళి రావు పూడిక తీసేందుకు సంపులోకి మోటర్ తీసుకుని దిగారు. మోటార్‌కి ఉన్న విద్యుత్ తీగ ప్రమాదవశాత్తు వారికి తగలడంతో ముగ్గురూ కరెంట్ షాక్ తగిలి చనిపోయారు. వారిని కాపాడేందుకు ప్రయత్నించిన సూపర్వైజర్ శివరామ కాళీబాబు కూడా కరెంట్ షాక్ తగిలి ప్రాణాలు విడిచాడు.

## అండగా ఉంటాం: మంత్రి గొట్టిపాటి

ఈ ఘటన పై విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చనిపోయిన నలుగురు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ప్రమాద ఘటన పై స్థానిక శాసన సభ్యుడు ధూళిపాళ్ల నరేంద్రతో పాటు స్థానిక అధికారులతో కూడా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ మేరకు మంత్రి గొట్టిపాటి రవి హామీ ఇచ్చారు. కరెంట్‌కు సంబంధించిన పనులు చేసేటప్పుడు ప్రజలు జాగ్రత్త వహించాలి మంత్రి విజ్ఞప్తి చేశారు. ముందస్తుగా స్థానికంగా ఉండే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అధికారులకు సరైన సమయంలో సమాచారం అందించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.

## మంత్రి నాదెండ్ల దిగ్భ్రాంతి

పెదకాకాని మండలంలో జరిగిన విద్యుదాఘాతం ఘటనపై గుంటూరు జిల్లా మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోవడంతో మంత్రి విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుర్గేష్ సంతాపం

గుంటూరు జిల్లాలో విద్యుత్ షాక్ ఘటనలో నలుగురు కార్మికులు మృతి చెందడం పై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోశాల సంపు శుభ్రం చేస్తూ విద్యుత్ ఘాతానికి గురైన దుర్ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా సంబంధిత మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

## 11 నిమిషాల్లోనే వెళ్లిపోయిన జగన్!

అనర్హత వేటు తప్పించుకునేందుకు అసెంబ్లీకి వచ్చారనే విమర్శల మధ్య.. బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన 11 నిమిషాలకే ఇక చాల్లే పోదం పదండి అన్నట్టు వైకాపా సభ్యులతో కలిసి జగన్ బయటకు వచ్చేశారు. గవర్నర్ ప్రసంగం సాగుతుండగా సభలో గందరగోళం సృష్టించేందుకు వైసీపీ సభ్యులు తీవ్రంగా యత్నించారు. ప్రతిపక్షంగా గుర్తించాలని ఆ పార్టీ సభ్యులు నినాదాలు చేశారు. అయినా వైసీపీ దుష్ట ప్రయత్నం ముందుకు సాగకపోవడంతో.. తోకముడిచి బయటకు వెళ్లిపోయారు.

చైతన్యరథం

# ప్రజల్లోకి.. వాట్సాప్ గవర్నెన్స్

- ప్రతి కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్ పెట్టండి
- వినియోగ విధానంపై ప్రజావగాహన ముఖ్యం
- భవిష్యత్‌లో వాట్సాప్ ద్వారా 500 సేవలు
- ప్రభుత్వాఫీసులు, రైతు బజార్లలో క్యూఆర్ కోడ్ ఏర్పాటు
- బెల్టు షాపులను ఏమాత్రం ఉపేక్షించొద్దు
- నిత్యావసరాల ధరలు ఎప్పటికప్పుడు సమీక్షించండి
- అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశం



అమరావతి (చైతన్య రథం): జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్లో ప్రత్యేకంగా 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ సెల్ ఏర్పాటుచేసి, వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రజలు విస్తృతంగా ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు 500 సేవలు కల్పించనుందని వెల్లడించారు. సోమవారం సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్‌ను సీఎం చంద్రబాబు సమీక్షించారు. వాట్సాప్ గవర్నెన్స్ అమలు ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి వారు ఈ-సేవలను విస్తృతంగా ఉపయోగించుకునేలా చేయడంపై అధికారులందరూ ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్లందరూ ఈ విషయంలో కీలకంగా పనిచేయాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వాట్సాప్ గవర్నెన్స్ కోసం ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి, ఆయా జిల్లాల్లో వాట్సాప్ గవర్నెన్స్ అమలును పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు చాలా సులభతరంగా అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని, ఇందులో వాట్సాప్ గవర్నెన్స్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల్లో ప్రభుత్వ సేవలు వాట్సాప్ ద్వారా సులభంగా పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించేలా క్యూఆర్ కోడ్ ప్రదర్శించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలనుంచి వినతులు, వాటి పరిష్కారాలు కూడా మెరుగవ్వాలన్నారు. అలాగే ప్రభుత్వానికి ప్రజలు చెల్లించాల్సిన బిల్లులు కూడా వాట్సాప్ ద్వారా విరివిగా జరిగేలా చూడాలని.. ఆ దిశగా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. చాలామంది ప్రజల్లో వాట్సాప్ గవర్నెన్స్ ఎలా ఉపయోగించాలో సరైన అవగాహన లేదని, వారిలో అవగాహన పెంచేలా ప్రసార మాధ్యమాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. గ్రామ, వార్డ్ సచివాలయాల్లో కూడా ఆ ప్రాంత ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌పట్ల అవగాహన కల్పించే ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి ఇంట్లోనూ ఒక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు నిపుణులు ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు.

### డ్రోన్ పెట్రోలింగ్

శాంతిభద్రతల పర్యవేక్షణలో టెక్నాలజీని విరివిగా వాడుకుని సత్ఫలితాలు సాధించాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. పోలీసు గస్తీకి సమాంతరంగా డ్రోన్లను విరివిగా ఉపయోగించుకుని డ్రోన్ పెట్రోలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దానివల్ల పోలీసులకు గస్తీ ప్రక్రియ మరింత సులభతరమవ్వడమే కాకుండా సత్ఫలితాలు వస్తాయన్నారు. ఆర్టీజీఎస్‌లో డేటా లేక్ ఏర్పాటు ప్రక్రియలో భాగంగా జరుగుతున్న డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సీఎం సూచించారు.

### ఆర్టీసీ బస్సులన్నిటికీ జీపీఎస్ ఉండాలి

రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులన్నిటికీ జీపీఎస్ వ్యవస్థ ఉండాలని సీఎం సూచించారు. తద్వారా ప్రయాణీకులకు తాము ప్రయాణించాల్సిన బస్సు ఏప్రాంతంలో ఉంది, ఎక్కడుంది, ఎంత సమయానికి వస్తుందనేది సులభంగా తెలిసిపోతుందని చెప్పారు. గూగుల్ సహకారం తీసుకుని ఈ వ్యవస్థను త్వరతిగతగిన ఏర్పాటు చేసుకోవాలన్నారు. పింఛన్ల పంపిణీకి జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ పెట్టి పర్యవేక్షించే అవకాశాన్ని పరిశీలించాలన్నారు.

### బెల్టు షాపులపై ఉక్కుపాదం


రాష్ట్రంలో బెల్టు షాపులపట్ల అధికారులు కఠినంగా ఉండాలని, వాటిని ఏమాత్రం ఉపేక్షించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో బెల్టుషాపులు నడుస్తున్నాయని.. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. వీటిపైన అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. ఆయా బెల్టుషాపుల నిర్వాహకులు ఎవరు? ఏ మద్యం షాపు నుంచి మద్యం సరఫరా చేశారనేదానిపై నిఘాపెట్టి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజలకు ఉచిత ఇసుక సరఫరా మెరుగుపడు తోందని, అయితే అక్కడక్కడా ఇంకా కొన్ని సమస్యలు కనిపిస్తున్నాయని వాటిపెనా దృష్టి పెట్టాలని కోరారు. ఆర్టీజీ సెక్రటరీ భాస్కర్ కాటంనేని మట్లాడుతూ డేటా లేక్, వాట్సాప్ గవర్నెన్స్ తదితర కార్యక్రమాలపై ఆర్టీజీఎస్ చేపడుతున్న ప్రగతి గురించి సీఎంకు వివరించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సాధరణ పరిపాలన ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, సీఎం కార్యదర్శులు పీఎస్ ప్రద్యుమ్న, రవిచంద్ర, రాజమౌళి, ఆర్టీజీఎస్ సీఈఓ కె దినేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతుకు గుడ్‌న్యూస్

## ఫలించిన సీఎం చంద్రబాబు కృషి - మిర్చి మద్దతు ధరను ప్రకటించిన కేంద్రం





ఢిల్లీ: ఏపీలో మిర్చి రైతులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఆయన రాసిన లేఖకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ శుభవార్త చెప్పింది. క్వింటా మిర్చికి రూ.11,781 ఇవ్వాలని పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద కేంద్ర ప్రభుత్వం ఈ మద్దతు ధర ప్రకటించింది. 2.58 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి సేకరణకు అవకాశం కల్పించింది. నెలపాటు ఈ ఉత్తర్వులు అమల్లో ఉండనున్నాయి. మిర్చి రైతుల ఇబ్బందులపై ఇటీవల సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయడంతో పాటు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తోనూ మాట్లాడారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ఢిల్లీ వెళ్లిన సీఎం చంద్రబాబు.. ఆ సమయంలోనూ మిర్చి రైతుల సమస్యలను కేంద్రం వద్ద ప్రస్తావించారు. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లి.. అప్పటికప్పుడే ఉన్నతాధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆ శాఖ కార్యదర్శికి ఆదేశాలు ఇప్పించారు. ఆ సమావేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో మిర్చి రైతుల వేతలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆ సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు మిర్చి రైతులకు మేలు జరిగేలా కృషి చేయాల్సిన బాధ్యతనూ అప్పగించారు. అదేవిధంగా రైతులకు ధైర్యం చెప్పేందుకు గత శనివారమే మిరప రైతులు, వ్యాపారులు, ఎగుమతిదారులు, అధికారులతో సుదీర్ఘంగా సుమారు 4 గంటలపాటు సచివాలయంలో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. ధరలపై మిరప రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని, వారిని ఆదుకునేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశంలో భరోసానిచ్చారు. మార్కెట్ జోక్యం పథకం (ఎంఐఎస్) కింద సాయం అందించేందుకు కేంద్రం ముందుకొచ్చిందని, నష్టపోయిన ప్రతి రైతుకూ సాయం అందించాలన్నదే తమ తాపత్రయమని ఆ సమావేశంలో స్పష్టం చేశారు. మిర్చి సాగు, పెట్టుబడి ఖర్చులు, ఎగుమతులపై సమగ్ర వివరాలు తెలుసుకున్న సీఎం చంద్రబాబు, క్వింటాలు మిర్చి ధర రూ.11,781 కంటే తక్కువగా ఉంటే మార్కెట్ జోక్యం కింద కొనుగోలుకు కేంద్రం అనుమతించిందని, ఉత్పత్తి వ్యయం, మార్కెట్ ధర మధ్య వ్యత్యాసాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50శాతం చొప్పున భరించి రైతుకు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

అదే సమావేశంలో రైతుల సందేహాలను చంద్రబాబు నివృత్తి చేశారు. 'మార్కెట్లో అమ్ముకునే మిర్చికి మాత్రమే ఎంఐఎస్‌ను వర్తింపజేస్తే, 'మీకు ప్రభుత్వం బోనస్ ఇస్తుంది కదా' అని వ్యాపారులు ధరలు ఇంకా తగ్గిస్తారని రైతులు ముఖ్యమంత్రి వద్ద భయాందోళన వ్యక్తం చేశారు. 'గ్రామాల్లో రైతుల నుంచి దళారులే కొని, మార్కెట్లో అమ్ముకుంటారు. తద్వారా ప్రభుత్వ సాయం వారికే అందుతుంది. ఇతర రాష్ట్రాలనుంచి కూడా ఇక్కడి మార్కెట్లకు మిర్చి తెస్తారు. రాష్ట్ర రైతులకు న్యాయం జరగదు. వ్యవసాయశాఖ ఈ-క్రాప్ ఆధారంగా సాగుదారులు, పంట విస్తీర్ణాన్ని పరిశీలించి ఎకరాకు 20 క్వింటాళ్ల దిగుబడి లెక్కన సాయం అందించేలా చూడండ'ని రైతులు కోరారు. ఈ-క్రాప్‌లో నమోదై, మార్కెట్లో అమ్ముకున్న రైతుల వివరాలు పరిశీలించి, ఆ మేరకు సాయం చేయడాన్ని పరిశీలిస్తామని సీఎం హామీ ఇచ్చారు. మార్కెట్లో అమ్మకాలకే ఈ పథకం వర్తిస్తుందని, ఈ-క్రాప్ ద్వారా సాయం చేయడంపై కేంద్రంతో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మిర్చి రైతుకు భరోసా ఇచ్చినట్టుగానే ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషితో.. తాజాగా కేంద్రం మిర్చికి ధరను ప్రకటించింది.

# తొలి ప్రాధాన్యత ఓట్లతోనే..
# కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవాలి!

## - గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీనేతలతో మంత్రి లోకేష్ సమీక్ష

అమరావతి (చైతన్యరథం): ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో ఘన విజయం సాధించాలని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ సీనియర్ నేతలతో మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో సోమవారం సమీక్షించారు.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ప్రచారానికి అతితక్కువ సమయం మాత్రమే ఉండటంతో టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రతిఓటరును అభ్యర్థించాలని దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల ముందురోజు శివరాత్రి పండుగ నేపథ్యంలో ప్రతి ఓటరు పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా ఇన్‌చార్జి మంత్రులు, శాసనసభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్నికల రోజు పరిస్థితిని ఎప్పటికప్పుడు కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షించేందుకు వార్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కూటమి నాయకులంతా కలసికట్టుగా పార్టీ అభ్యర్థుల ఘన విజయానికి కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, జోనల్ కోఆర్డినేటర్లు సుజయకృష్ణ రంగారావు, ఎం.వి సత్యనారాయణ రాజు, దామచర్ల సత్య, మందలపు రవి, తదితరులు పాల్గొన్నారు.



# కుట్రల పేటెంట్ జగన్‌దే!

## వర్ధెల్లి మురళి అబద్ధాల కుతంత్రం -13

అవినీతి పుత్రిక సాక్షి ఎడిటర్ వర్ధెల్లి మురళి 23.02.2025న ఎడిట్ పేజీలో జగన్ అవలక్షణాల్ని చంద్రబాబుకు అంటగట్టి పెద్ద వ్యాసం రాశారు. అంతిమంగా ప్రజలు నమ్మేది వారి జీవితానుభవాల్ని కాని, జగన్ మాయమాటలు కాదు. అబద్ధాలు, కపట నాటకాలు, కుట్రలది అల్పాయుష్షు మాత్రమే. ఆవుతోలు కప్పుకున్న పులి ఆవులకు మేలు చేస్తుందనేది ఎంతటి అబద్ధమో, జగన్ పేదలకు మేలు చేస్తారనేదీ అలాంటి అబద్ధమే. ప్రకాశం పంతులు, ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలతో జగన్‌కు పోలిక పెట్టడం రోతగా లేదా? నక్కకూ నాగలోకానికి ముడిపెట్టడం కాదా? బొరుగులు పెట్టి బంగారం కొట్టేసే మోసకారి స్కీమ్‌లే నవరత్నాలు. పదిచ్చి వంద కొట్టేశారని పేదలు వారి జీవితానుభవాల ద్వారా గుర్తించి జగన్‌ను 11 స్థానాలకే పరిమితం చేశారనేది పచ్చి నిజం. అమ్మ ఒడికి రూ.13 వేలిచ్చి నాన్న బుడ్డిలో లక్ష కొట్టేశారు. విష పూరిత మద్యంపోసి 35 లక్షలమంది ఆరోగ్యాలు చెడగొట్టారు. అందులో 30 వేలమంది ప్రాణాలు పోయి వారి భార్యల మాంగల్యాలు మంటకలిశాయి. వాహనమిత్ర పేరుతో కొందరు డ్రైవర్లకు రూ.10 వేలు ఇచ్చారు. రెండోవైపు పెట్రోల్, డీజిల్ రేట్లు, పోలీసు జరిమానాలు పెంచి ఒక్కొక్క డ్రైవర్ నుంచి లక్ష కోట్టేశారు. ధరలు, పన్నులు, చార్జీలు విపరీతంగా పెంచి ప్రజల సంపాదన కొల్లగొట్టారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ లక్ష కోట్ల నిధులు దారిమళ్లించి పేదల్ని సొంత కాళ్లపై నిలబడకుండా చేశారు. ఏటా డిఎస్సీ వేస్తామన్న హామీపై మాట తప్పి మడమ తిప్పారు. లక్షలాది ఎకరాల పేదల అసైన్‌మెంట్ భూముల్ని కబ్జా చేశారు. అన్న క్యాంటీన్లు, విదేశీ విద్య, నిరుద్యోగ భృతి, రైతు రుణ మాఫీ, పసుపు కుంకుమ, పెండ్లి కానుకలు, పండుగ కానుకలులాంటి 100 చంద్రన్న సంక్షేమ పథకాల్ని జగన్ రద్దు చేశారు. ప్రశ్నించిన బీసీ, ఎస్సీ, మైనార్టీలు 600మందిని జగన్ ముఠా హత్యలు చేసింది. వేలాదిమందిపై అక్రమ కేసులు పెట్టి జైళ్లల్లో పెట్టారు. లాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయి, ఎర్రచందనం మాఫియాలుగా మారి లక్షల కోట్లు దోపిడీ చేశారు. లాండ్ టైట్లింగ్ యాక్టు పెట్టి ప్రైవేటు ఆస్తుల్ని కూడ కబ్జా చేశారు. చిన్నాన్న హంతకుల్ని కాపాడారు. తల్లి, చెల్లికి ద్రోహం చేశారు. ఇలా ప్రజల ధన, మాన ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేని టెర్రరిస్టు పాలన సాగించారు. ప్రజలు తమ జీవిత చేదు అనుభవాలను తలచుకొని బ్యాలెట్ బాక్సుల్లో నిశ్శబ్ద విప్లవం సృష్టించారు. జగన్‌ను 11స్థానాలకు పరిమితం చేశారనేది వాస్తవం.

జగన్ ఓటమిపట్ల సరైన ఆత్మ విమర్శ చేసుకోవడంలేదు. ఆత్మస్తుతి పరనిందలో మునిగి తెలుతున్నాడు. "ఎన్నికల్లో జగన్ పార్టీ ఓడిపోయిందని నమ్మడానికి పేదవర్గాల ప్రజలు సిద్ధంగా లేరు. ఏదో మాయ జరిగిందని వారు బలంగా నమ్ముతున్నార"నే జగన్ ఆత్మవంచనను వర్ధెల్లి మురళి వ్యాసంలో వల్లెవేశారు. ఈరకమైన భజన రాతలు వారి నాయకుడిని మరింత ముంచుతాయిగాని బాగు చేయవు.

జగన్ చిత్తశుద్ధితో చేసిన తప్పులు గుర్తించి సరి చేసుకోకుండా గతంలోలాగే అబద్ధాలు, కపట నాటకాలు, కుట్రలు, విద్వేషాలు రెచ్చగొట్టి తిరిగి అధికారానికి వస్తాననుకుంటే అది పగటి కలగానే మిగిలిపోతుంది. వై నాట్ 175/ 175 లాగే అవుతుంది. "జగన్ ఓడిపోవడానికి ఏదో మాయ జరిగిందని పేద ప్రజలు ఎవరూ అనుకోవడం లేదు. అది మీ కల్పన మాత్రమే". చంద్రబాబు పాలనలోనే ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. చంద్రబాబు మాత్రమే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించకుండా పేదల్ని సొంత కాళ్లపై నిలబెడతానని భావిస్తున్నారు. పేదల బిడ్డలకు చంద్రబాబు మాత్రమే ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తారని వారు భావిస్తున్నారు. అసైన్మెంట్ భూములు కబ్జా కావని నమ్ముతున్నారు. జగన్ మాస్ లీడర్ కాదు... మాఫియా లీడర్ మాత్రమే. అధికారంలో ఉండగా ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయి, ఎర్రచందనం మాఫియాలు ప్రతిరోజూ దోపిడీ డబ్బు లెక్క పెట్టుకునేవారు. విలాసాలు, జల్సాలు చేసుకునేవారు. అధికారం లేకపోయేసరికి ఈ మాఫియాలకు దోచుకుతినడానికి బ్రేక్‌పడింది. కాబట్టి తిరిగి అధికారం పొందేందుకు కుట్రలు చేస్తారు. అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు. వీధుల్లో నాటకాలు ఆడుతారు. గతంలో కోడి కత్తి, గులకరాయి కుట్రలు చేశారు. వివేకానందరెడ్డిని క్రూరంగా హత్య చేయించి సాక్షి టీవీలో గుండెపోటు అని స్క్రోలింగ్ ఇచ్చారు. 'నారాసుర రక్త చరిత్ర' అంటూ వికృత రాతలు రాశారు. రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌ను తగలబెట్టించారు. కుల, మత, ప్రాంతీయ చిచ్చుపెట్టారు. ఈ వలలో చిక్కుకొని ఎంత నష్టపోయారో.. ప్రజలు తమ జీవితానుభవం ద్వారా గుర్తించి ఉన్నారు. ఇకపై ఈ కుట్రల్ని ప్రజలు సాగనివ్వరు. జగన్ లక్షణాల్ని చంద్రబాబుకు అంటగట్టి, చెప్పిన అబద్ధమే 100సార్లు చెబితే ఇంకా నమ్మి మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరు. జగన్ వీధుల్లోకి వస్తే ఆయన చుట్టూ మాఫియాలు మూగి సీఎం.. సీఎం.. అంటూ వీరంగం చేస్తున్నారు. ప్రజలు నవ్వుకుంటారనే ఇంగిత జ్ఞానం కూడా వారికి లేదు. పిల్లలచేత నాటకాలు ఆడిస్తారు. కెమెరాల మాయాజాలంతో జనప్రవాహం ఉన్నట్టు ప్రదర్శిస్తారు. ఈ నాటకాలకు ప్రజలు మరోసారి మోసపోరు. చంద్రబాబును ప్రజల్లోకి వెళ్ళకుండా ఇంటి గేటుకు ఆనాడు తాడు కట్టారు. ఆయన ఇంటిపై దాడికి ప్రయత్నం చేశారు. అమరావతిలో పర్యటిస్తుంటే చంద్రబాబు కాన్వాయ్‌పై చెప్పులు వేయించారు. అంగళ్లు, ఎర్రగొండపాలెం, నందిగామలో చంద్రబాబుపై దాడి చేశారు. చివరకు కనీస ఆధారాలు లేకుండా అక్రమ కేసులు పెట్టి 53 రోజులు జైల్లో పెట్టారు. జగన్‌కు ఇప్పుడు అలాంటి స్థితి లేదు. ఆయన ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి మిర్చి యార్డుకు పోయాడు. 144 సెక్షన్ ఉల్లంఘించి వినుకొండకు పోయారు. జగన్ ఇంటికి తాడు కట్టి నిర్బంధించలేదు. ఆయన కాన్వాయ్‌పై దాడులు జరగలేదు. ఆయనే "పోలీసుల బట్టలూడదీస్తా"నని హెచ్చరికలు జారీ చేశాడు. అధికారుల్ని, కూటమి నేతల్ని బెదిరిస్తున్నాడు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం-చట్టబద్ధ పాలన చేస్తుంది. నేరస్తులపై మాత్రమే కేసులు పెడుతుంది. జగన్ పాదయాత్ర చేస్తే ఆనాడు చంద్రబాబు ప్రభుత్వం ఆటంకపరచలేదు. కానీ లోకేష్ పాదయాత్రను జగన్ ప్రభుత్వం అడుగడుగునా ఆటంకపరిచిన వైనాన్ని ప్రజలు చూశారు. ఎన్టీఆర్ కన్నబిడ్డలు, కుటుంబ సభ్యులు వెన్నుపోటు పొడవలేదు. ఎన్టీఆర్‌కు పక్కపోటు పొడిచిన దుష్ట శక్తిని జగన్ చేరదీశారు. కేసుల మాఫీ కోసం, తిరిగి దోచుకోవడం కోసం తెలంగాణ వ్యక్తి స్థాపించిన వైఎస్‌ఆర్ పార్టీని హైజాక్ చేసింది జగనే కదా! రాజశేఖర్ రెడ్డిని దించడానికి చంద్రబాబు కుట్ర చేశారనేది కూడా పచ్చి అబద్ధమే. చంద్రబాబును దించడానికి బషీర్‌బాగ్ ఆందోళనలో వైఎస్ గ్యాంగ్ దూరి రెచ్చగొట్టి పోలీసు కాల్పులకు కారణమయ్యారు.

అలిపిరి ల్యాండ్ మైన్ బ్లాస్ట్ చేసిన వారికి, జగన్ కుటుంబానికి సన్నిహితుడైన గంగిరెడ్డి సాయం చేశారు. చెన్నారెడ్డిని అధికారం నుంచి దించడానికి హైదరాబాదులో మారణహోమం సృష్టించి.. ఎందరో ప్రాణాలు పోవడానికి కారకులయ్యారు. 2009లో ప్రజారాజ్యం, లోక్‌సత్తా ఓట్లు చీల్చి ఉండకపోతే టీడీపీ ఓడి ఉండేది కాదు. బషీర్‌బాగ్, అలిపిరి కుట్రలు చేసి ఉండకపోతే 2004లో టీడీపీ ఓడిపోయేది కాదు. అమరావతిపై విద్వేష ప్రచారాలు, కోడి కత్తి, వివేక హత్య లేకుంటే 2019లో టీడీపీ ఓడిపోయి ఉండేది కాదు. ఈ కుట్రలు ఇంకానా? ఇకపై సాగవు. 2004లో చంద్రబాబు ప్రభుత్వం కొనసాగివుంటే ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లా కేంద్రాలు 23 మినీ సైబరాబాద్‌లు అయ్యేవి. 2019లోనైనా చంద్రబాబు ప్రభుత్వం కొనసాగివుంటే పోలవరం నదుల అనుసంధానం పూర్తై ఈ పాటికే కరవురహిత ఆంధ్రప్రదేశ్ అయ్యేది. ప్రజా రాజధాని అమరావతి పూర్తై నవ్యాంధ్రలోని 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు, ఉపాధి వచ్చి ఉండేది. ఈ వాస్తవాలు ప్రజలకు ఇప్పుడు తెలుసు. 2029లో తిరిగి కూటమిని ప్రజలు గెలిపించుకుంటారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధిస్తారు. తెలుగు వారు దేశ దేశాల్లో ప్రముఖులుగా ఎదుగుతారు.



**- గురజాల మాల్యాద్రి,**
**చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

# ప్రతిపక్ష హోదా కావాలంటే జర్మనీ వెళ్లండి

- అక్కడ ఓట్ల శాతం పరిగణలోకి తీసుకుంటారు
- ఇక్కడ సీట్ల ప్రాతిపదికనే.. నిబంధనల ప్రకారమే
- వైసీపీ కావాలనే సభా సమయం, ప్రజాధనం వృథా
- ఆ పార్టీ నేత సభకు వస్తే సమయం ఎంతిస్తారో తెలుస్తుంది
- గవర్నర్ ప్రసంగ సమయంలో వారి తీరు విచారకరం
- మీడియా పాయింట్‌లో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్



అమరావతి(చైతన్యరథం): వైసీపీకి ప్రతిపక్ష హోదా అనేది ఈ ఐదేళ్లలో రాదు. ఫిక్స్ అయిపోండి. అది ముఖ్యమంత్రి చంద్రబాబో, నేనో కావాలని చేసింది కాదు. ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం..మన రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనల ప్రకారం ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇచ్చే అవకాశం లేదు. దీన్ని ఆ పార్టీ నాయకుడు, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు అర్థం చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమైన నేపథ్యంలో గవర్నర్ ప్రసంగం అనంతరం ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి మీడియాతో మాట్లాడారు. భారతదేశ ప్రజాస్వామ్య పద్ధతుల ప్రకారం ప్రతిపక్ష హోదా దక్కడానికి కావల్సిన సీట్లను వైసీపీ గెలవలేకపోయింది. ఆ విషయం తెలిసినా కావాలనే వైసీపీ నాయకులు విలువైన శాస నసభా సమయం వృథా చేస్తున్నారు. సీట్ల శాతం ప్రకారమే భారతదేశంలో నిబంధనలు ఉంటాయి.. ఓట్ల శాతం ప్రకారం ప్రతిపక్ష హోదా కావాలంటే వైసీపీ పార్టీ నాయకులు జర్మనీ వెళ్లిపోతే బాగుంటుందని సూచించారు. ఇటీవలే జర్మనీలో ఎన్నికలు నిర్వహించా రు..అక్కడ ఓట్ల శాతాన్ని పరిగణనలోకి తీసుకుంటారు..ఇక్కడ సీట్లు ప్రాతిపదికగా ఉం టుందని వైసీపీ వాళ్లు గ్రహించాలని సూచించారు.

### తమ కన్నా ఓ సీటు ఎక్కువొచ్చినా..

రాష్ట్ర అసెంబ్లీలో రెండో అతి పెద్ద పార్టీగా జనసేన ఉంది. జనసేన కంటే ఒక సీటు అధికంగా తెచ్చుకుని ఉంటే వైసీపీకి ప్రతిపక్ష హోదా అడగకుండానే వచ్చేది. కానీ వారికి ప్రజలు కేవలం 11 సీట్ల ను మాత్రమే ఇచ్చారు. ఇది ప్రజలు ఇచ్చిన తీర్పు. దీన్ని వైసీపీ నాయకులు అర్థం చేసుకోవాలి. అంతేకాని రాని ప్రతిపక్ష హోదా కోసం విలువైన సమయాన్ని, ప్రజాధనాన్ని వృథా చేయడం తగదు. అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష హో దా డిమాండ్ పేరుతో వైసీపీ నేలబారు వ్యూహాలు అమలు చేస్తోంది. దీన్ని ప్రజలు గమనిస్తున్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ కొద్దిరోజులుగా ఆరోగ్యం బాగాలేకపోయినా బడ్జెట్ సమావేశాల మొదటిరోజు ఆయన ప్రసంగించేందుకు వచ్చారు. ప్రసంగాన్ని పూర్తిస్థాయిలో వినకుండా వైసీపీ నానా యాగీ చేసింది. ప్రసంగ ప్రతులు చింపేయడం, ప్రసంగం మధ్యలో వెళ్లిపోవడం సరైన పద్ధతి కాదు. వారు అనుసరిస్తున్న వైఖరి నిజంగా బాధాకరం. గవర్నర్ ప్రసంగంలో ఏముందో తెలుసుకోకుండానే వైసీపీ నాయకులు ఇష్టా నుసారం అరుపులు, కేకలు వేయడం వారి తీరును బయటపెడుతోందని తెలిపారు.

### తక్కువ చేసి చూడలేదు.. మర్యాద ఇస్తున్నాం

వైసీపీ నాయకుడు, వారి ప్రజాప్రతినిధులు మొదట అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలి. ప్రజల సమస్యలపై స్పందించాలి. హుందాగా చర్చల్లో పాల్గొనాలి. మొదట వైసీపీ నాయకుడు సభకు వస్తే అసెంబ్లీలో మాట్లాడేందుకు ఎంత సమయం ఇస్తారో తెలుస్తుంది. అసలు సభకే రాకుండా రాని ప్రతిపక్ష హోదా కోసం డిమాండ్లు చేయడం అనేది పూర్తిగా అనైతికం. మొదటి సమావేశాల్లోనే వైసీపీ నాయకులకు గవర్నర్, ముఖ్యమంత్రి, తాను తగిన గౌరవం ఇచ్చాం. 11 సీట్లే వచ్చాయని వారిని ఎవరూ తక్కు వ చేసి చూడలేదు. తగిన మర్యాద ఇస్తున్నాం. అయితే అసెంబ్లీకి రాకుండా మాకు సమ యం ఇవ్వరు.. మేం మాట్లాడలేం అని మాటలు చెప్పకుండా అసెంబ్లీకి వచ్చి చూస్తే సమయం ఎంత ఇచ్చారు..మీరు ఎం మాట్లాడారో కూడా ప్రజలకు తెలుస్తుందని సూచించారు.

### ప్రోటోకాల్‌ను ఎవరైనా పాటించాల్సిందే

ప్రభుత్వ ప్రోటోకాల్ నిబంధనలను ఎవరైనా పాటించాల్సిందే. ప్రోటోకాల్ మేరకు మంత్రివర్గ ప్రమాణ స్వీకారం సమయంలో మంత్రుల వరుసలోనే కూర్చున్నాను. అలాగే ఈ రోజు అసెంబ్లీ సమావేశాల ప్రారంభ సమయంలో కూడా గవర్నర్‌ను ఆహ్వానించేందుకు రావాలని తెలిపినా ప్రోటోకాల్ ప్రకారం స్పీకర్, ముఖ్యమంత్రి,శాసనమండలి చైర్మన్ వెళతారని నేను వెళ్లలేదు. ఎవరైనా ఆ ప్రోటోకాల్‌ను పాటించాల్సిందే. దీన్ని వైసీపీ నాయకులు గమనించాలి. మీకు ప్రజలు ఇచ్చిన సీట్ల సంఖ్య ప్రకారం మాత్రమే హోదా దక్కుతుంది. దాని ప్రకారం అసెంబ్లీలో మాట్లాడేందుకు, ప్రజా సమస్యలు చర్చించేందుకు తగిన సమయం ఇస్తారనేది గుర్తుంచుకోవాలని తెలిపారు. జాతీయ మీడియా ప్రతినిధులు సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు అంశంపై ప్రశ్నించగా మార్చి 14న ఆవిర్భావ సభ వేదికగా ఈ అంశంపై వివరంగా మాట్లాడుతాను. వక్ఫ్‌బోర్డు ఉంది.. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు కూడా ఏర్పాటు కావాలి అని సమాధానమిచ్చారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రివర్గం తోనూ చర్చించి మిర్చి రైతులను ఆదుకునే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## అనర్హత భయంతో హాజరు కోసమే అసెంబ్లీకి

**జగన్, వైసీపీ ఎమ్మెల్యేల తీరుపై మంత్రి అచ్చెన్నాయుడు విమర్శ ◆ 11 స్థానాలతో ప్రతిపక్ష హోదా అడగటం హాస్యాస్పదం**

**అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టే యత్నం ◆ ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు**



అమరావతి (చైతన్యరథం): అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకే జగన్, వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చారని వ్యవసాయమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాలకు ఇలా వచ్చి అలా వెళ్లిన వైసీపీ ఎమ్మెల్యేలు, జగన్ తీరుపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. గవర్నర్ ప్రసంగం తరువాత సోమవారం సభ వాయిదా పడిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ హాజరు కోసమే వారంతా సభకు వచ్చారని తేటతెల్లమైందని వ్యాఖ్యానించారు. సభ్యత్వాలు పోతాయనే భయంతోనే వచ్చారని భావిస్తున్నామన్నారు. వైసీపీ ఎమ్మెల్యేల తీరు అటెండెన్స్ వేయించుకొని వెళ్లినట్లుంది. అవినీతి, అబద్ధాల పునాదులపై ఆ పార్టీ పుట్టింది. గతంలో చెప్పిన అవాస్తవాలనే మళ్లీ చెబుతున్నారు. సభకు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడతారని భావించాం. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామనడం ఎక్కడా చూడలేదు. అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారు. 11 స్థానాల్లో గెలిచి ప్రతిపక్ష హోదా అడగడం హాస్యాస్పదం. ఆ పార్టీలో సీనియర్ నాయకులు కూడా జగన్‌కు వత్తాసు పలకడం దురదృష్టకరమని అచ్చెన్నాయుడు తప్పుబట్టారు. ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప శాసనసభకు రామని చెప్పిన వైసీపీ అసలు రాజకీయ పార్టీయేనా అని ప్రశ్నించారు.

ప్రతిపక్ష హోదా స్పీకర్, సీఎం చంద్రబాబు ఇచ్చేది కాదని.. ప్రజలు ఇవ్వాలన్నారు. జగన్ వింత పోకడలు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోందన్నారు. బొత్స సత్యనారాయణకు మండలిలో బలం వుందని అందుకే ప్రతిపక్ష హోదా ఇచ్చామని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ప్రజలు వైసీపీని అసహ్యించుకుంటున్నారని, మరో 4 రోజులు పోతే సీఎం పదవి ఇస్తే తప్ప సభకు రానంటారేమోనని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. ప్రతిపక్షంగా సభకు వచ్చి అడిగితే స్పష్టంగా సమాధానం చెపుతామన్నారు. ఏ పార్టీ అయినా రాజ్యాంగానికి లోబడి ప్రవర్తించాలన్నారు. అవినీతి అక్రమాలతో పుట్టిన ఆ పార్టీకి అసత్యాలు చెప్పటం ఆలవాటు అయిపోయిందని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.

## ప్రజాతీర్పును అవమానిస్తున్న జగన్

- ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే అసెంబ్లీకి రావాలి
- లేదంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- మంత్రి కొల్లు రవీంద్ర డిమాండ్



అమరావతి (చైతన్యరథం): ప్రజలు ఇచ్చిన తీర్పును జగన్ రెడ్డి అవమానిస్తున్నారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సోమవారం జగన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. గత ఐదేళ్లు అధికారంలో ఉండి జగన్ రెడ్డి విధ్వంస, అరాచక పాలన సాగించారు. జగన్ రెడ్డి అవినీతి, అరాచక పాలనపై విసిగిపోయి మొన్నటి ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సింది పోయి... ప్రతిపక్ష హోదా ఇస్తేనే ప్రజల పక్షాన నిలబడతామని చెప్పడం సిగ్గు చేటు. ప్రతిపక్ష హోదా అడగడానికి మాత్రమే అసెంబ్లీకి రావడం చట్ట సభల్ని కించపరచడమే. గత ఐదేళ్లు టీడీపీకి ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తామని జగన్ రెడ్డి మాట్లాడిన మాటలు మరిచిపోయారా? గత ఐదేళ్లు మీరు ఎన్ని అరాచకాలకు పాల్పడినా, ఇబ్బందులకు గురి చేసినా టీడీపీ నేతలు అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై పోరాడారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు అనే విషయం కూడా తెలియకుంటే ఎలా? ఓట్లేసి గెలిపించిన ప్రజలు, ఎంఎల్‌ఏగా అవకాశం కల్పించిన ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే జగన్ రెడ్డి అసెంబ్లీకి రావాలి. ప్రజాతీర్పుని గౌరవించను అంటే ఎంఎల్‌ఏ పదవికి రాజీనామా చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు.

చైతన్యరథం

## పదకొండు నిమిషాల్లోనే

# సభ నుంచి జగన్, బ్యాచ్ వాకౌట్

### ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ నినాదాలు - గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే యత్నం

అమరావతి (చైతన్యరథం): అనర్హత వేటు పడకుండా అసెంబ్లీలో హాజరు వేయించుకున్న జగన్ సహా ఎమ్మెల్యేలు పదకొండు నిమిషాల్లో అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. బడ్జెట్ సమావేశాల తొలిరోజు సోమవారం గవర్నర్ ప్రసంగం మొదలుపెట్టిన కొన్ని క్షణాలకే జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ సభలో నినాదాలు మొదలుపెట్టిన వైసీపీ ఎమ్మెల్యేలు చివరికి తమ డ్రామాకు తెరదింపి గవర్నర్ ప్రసంగిస్తూ ఉండగానే సభనుంచి వాక్ అవుట్ చేసారు. పదో నిమిషంలో అందరూ బయటకు వెళ్లిపోయారు. జగన్ కూడా వారితో పాటు వెళ్లిపోయారు.మొత్తంగా అసెంబ్లీలో పదకొండు నిమిషాల పాటు గడిపారు. ఉభయసభల సమావేశం కావడంతో బొత్స సత్యనారాయణ, జగన్ పక్క పక్కనే కూర్చున్నారు. శాసనమండలిలో బొత్సకు ప్రతిపక్ష నేత హోదా ఉంది. జగన్‌కు లేదు. అందుకే బొత్స మిగతా ఎమ్మెల్యేలతో పాటు ముందుకు వెళ్లి నినాదాలు చేయలేదు. అయితే అందరితో పాటు బయటకు వెళ్లిపోయారు. జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనే డిమాండ్‌పై తాము వాకౌట్ చేస్తున్నట్లుగా ఎమ్మెల్యేలు చెప్పుకొచ్చారు. వైసీపీ వ్యవహారం చూసి జనం కూడా ముక్కున వేలేసుకునే పరిస్థితి వచ్చింది. ఏదైనా ప్రజాసమస్య కోసం ఇలా చేసినా కాస్తంత గౌరవం ఉండేదమో కానీ..లేని.. ప్రజలు ఇవ్వని గౌరవం కోసం జగన్ ఇలా మిగతా వారిని ఉపయోగించుకోవడం ఆశ్చర్యకరంగా మారింది.

వై నాట్ 175 అంటూ.. ఐదేళ్ల తన విధ్వంసకర పరిపాలనతో పేట్రేగిపోయిన జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదాలో కూర్చునే అవకాశం కూడా ఇవ్వలేదని ఆగ్రహంతో రగిలిపోతున్నాడు. ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని ప్రజల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించకుండా తన స్వార్ధ బుద్ధిని మరోసారి రుజువు చేసుకున్నాడు. అసెంబ్లీకి వెళ్తున్నట్లు ఫోటోలు, వీడియోలకు ఫోజులు ఇచ్చిన జగన్ రెడ్డి అండ్ కో అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం కనీసం 10నిమిషాలు కూడా వినడానికి ఇష్టపడలేదు అంటే...ప్రజలకు జరుగుతున్న మంచిని తాను జీర్ణించుకోలేకపోతున్నాడని స్పష్టంగా రుజువు చేశాడు. 11 సీట్లు అతి కష్టం మీద గెలిచిన జగన్మోహన్ రెడ్డి అడ్డగోలుగా ప్రతిపక్ష హోదా



కావాలని అసెంబ్లీలో, కోర్టుల్లో చేసే హడావుడి చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుతున్నారు. చేతిలో 151 సీట్లు ఉండగా ప్రజల యోగక్షేమాలను గాలికొదిలేసిన జగన్ రెడ్డి 2024 ఎన్నికల్లో ప్రజల ఆగ్రహ సునామీలో కొట్టుకుపోయి 11 సీట్లకు పరిమితమయ్యాడు. ప్రజలు మనల్ని ఛీ కొట్టారు...కనీసం ప్రతిపక్ష హోదాలో కూడా మా గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు...అని స్పష్టమైన తీర్పు ఇచ్చారనే ఇంగిత జ్ఞానం జగన్ రెడ్డికి నేటికీ రాలేదంటే...ఎంత మూర్ఖుడో అర్థమవుతుంది. తాను అధికారంలో ఉండగా కనీసం 10శాతం సీట్లు ఉంటేనే ప్రతిపక్ష హోదా ఉంటుందని చిలకపలుకులు పలికిన జగన్ రెడ్డి....నేడు 11 సీట్లు జేబులో వేసుకొచ్చి అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కావాలని కాకి అరుపులు అరవడం ప్రజాస్వామ్యాన్ని, ప్రజల దేవాలయం అసెంబ్లీని అగౌరవపర్చడం కాక మరేమిటి?

ప్రజాస్వామ్యంపై ఉన్న గౌరవంతో భారతదేశ రాజకీయ చరిత్రలో ప్రతిపక్ష హోదా లేకపోయినప్పటికీ అటల్ బిహారీ వాజ్ పేయి వంటి అగ్రనాయకులు ప్రజావాణిని చట్టసభల్లో వినిపించిన దాఖలాలు లేకపోలేదు. ఏపీ అసెంబ్లీలో వెంకయ్యనాయుడు, జయపాల్ రెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య వంటి గొప్ప నేతలు ప్రజా సమస్యలను సమర్ధవంతంగా సభ దృష్టికి తెచ్చిన పరిస్థితులు ఉన్నాయి. కానీ జగన్ రెడ్డి తన వితండవాదనతో ప్రతిపక్ష హోదా ఉంటేనే అసెంబ్లీలో మాట్లాడతాననడం తనను నమ్మిన ప్రజలను వంచన చేయడమే. తనతోపాటు తన పార్టీ సింబల్ మీద గెలిచిన మరో 10మంది వైసీపీ ఎమ్మెల్యేలను సైతం చట్టసభల్లో తమను నమ్ముకున్న ప్రజల సమస్యలపై మాట్లాడనీయకుండా వివక్షపూరితంగా అసెంబ్లీకి దూరం చేస్తున్నాడు. ఇలాంటి ప్రజా ద్రోహి జగన్ రెడ్డికి ప్రజల గురించి నోరెత్తే నైతిక హక్కు లేదు అని రాష్ట్ర ప్రజలకు అర్థమైంది. వేర్వేరు ఘటనల్లో రోడ్ల మీదకు వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాను అని చెప్పే జగన్ రెడ్డి...అసెంబ్లీలో తనకు వచ్చే అవకాశాన్ని ఎందుకు దుర్వినియోగం చేస్తున్నాడో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి. జగన్ రెడ్డి 2019-24 మధ్య ఆడిన డ్రామాలు ఇప్పుడు చెల్లడంలేదని తెలుసుకుని అసెంబ్లీలో తమ సభ్యత్వాలను కాపాడుకోవడం కోసం అటెండెన్సు వేసుకుని, సభలో కాసేపు హడావుడి చేసి పారిపోయాడు. ఇలాంటి బాధ్యత లేని జగన్ రెడ్డి అండ్ కో ప్రజాక్షేత్రంలో పని చేయరు...వాళ్లకు ప్రజల గురించి మాట్లాడే అర్హత, హక్కు రెండూ లేవు అని గుర్తుపెట్టుకోవాలి.

#### బెడిసికొట్టిన ఎత్తుగడ

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తొలి రోజు శాసనసభకు హాజరై తన శాసనసభ సభ్యత్వంపై వేలాడుతున్న అనర్హత వేటును తప్పించుకుందామని భావించిన వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యూహం బెడిసికొట్టిందా.. అన్న దిశగా విశ్లేషణలు సాగుతున్నాయి. అటు అసెంబ్లీకి అయినా, ఇటు శాసన మండలికి అయినా సభ్యులుగా ఎన్నికైన వారు వరుసగా 60 రోజుల పాటు సభా సమావేశాలకు హాజరు కాకుంటే వారిపై అనర్హత వేటు తప్పదన్న నిబంధన ఉన్న సంగతి తెలిసిందే. సభకు రాని వైసీపీ సభ్యులతో పాటుగా ఆ పార్టీ అధినేత జగన్ పైనా అనర్హత వేటు తప్పదంటూ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు స్పష్టం చేస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే పదవి కాపాడుకునే ఉద్దేశంతో జగన్.. సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగం ప్రారంభమయ్యే వరకు సభలో ఉన్న వైసీపీ సభ్యులు ఆ తర్వాత సభ నుంచి వాకౌట్ చేసి వెళ్లిపోయారు. ఆ తర్వాత పార్టీ సభ్యులతో భేటీ అయిన జగన్.. ప్రధాన ప్రతిపక్షం ఇవ్వని సభకు ఇక వెళ్లబోమని తీర్మానం చేశారు. ఇకపై ప్రజల్లోనే ఉంటూ పోరాడదాం అంటూ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు.

అయితే.. బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా అటు పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం అయినా, ఇటు అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం అయినా.. అది సంప్రదాయం (కస్టమరీ) మాత్రమే.. దీనికి హాజరయ్యే సభ్యుల హాజరును పరిగణనలోకి తీసుకునే అవకాశం లేదనే చర్చ జరుగుతోంది. ఈ లెక్కన సోమవారం సభకు వచ్చిన వైసీపీ సభ్యుల హాజరు పరిగణనలోకి రాదు. మంగళవారం నాటి సమావేశాలకు వచ్చి రిజిష్టర్లలో సంతకం చేస్తేనే.. సభకు హాజరైనట్టు అవుతుందని చెబుతున్నారు. దీంతో సోమవారం గవర్నర్ ప్రసంగానికి హాజరై అనర్హత వేటు నుంచి తప్పించుకుందామన్న జగన్ ప్లాన్ బెడిసికొట్టినట్లే. మంగళవారం సభకు వస్తేనే ఆయన హాజరు పరిగణలోకి తీసుకుంటారు.

## వల్లభనేని వంశీ అక్రమాలపై సిట్

అమరావతి (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అక్రమ మైనింగ్ వ్యవహారాలు, భూకబ్జాలపై వచ్చిన ఆరోపణల నిగ్గు తేల్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ కిషోర్‌కుమార్ సిట్‌కు నేతృత్వం వహిస్తారు. ఏలూరు జిల్లా ఎస్పీ, కే ప్రతాప్ శివకిషోర్, తూర్పుగోదావరి ఎస్పీ డీ నరసింహ కిషోర్ సభ్యులుగా ఉంటారు. సిట్ అధినేత.. రాష్ట్ర డీజీపీని కోరి మరో అధికారిని సభ్యుడిగా నియమించుకునే అవకాశం కల్పించారు.



#### మూడు రోజుల కస్టడీకి అనుమతి

ఇలాఉంటే వల్లభనేని వంశీని మూడు రోజుల పాటు కస్టడీకిస్తూ విజయవాడ ఎస్సీ ఎస్టీ స్పెషల్ కోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విచారించాలంటూ ఆదేశించింది. విజయవాడ లిమిట్స్‌లోనే కస్టడీలోకి తీసుకొని విచారించారంటూ న్యాయస్థానం స్పష్టం చేసింది. న్యాయవాది సమక్షంలోనే విచారించాలంటూ ఎస్సీ ఎస్టీ కోర్టు ఆదేశించింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులో వంశీని పదిరోజుల పాటు కస్టడీ కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సత్యవర్ధన్ కిడ్నాప్ వ్యవహారంలో వంశీ పాత్ర కీలకంగా ఉందని, అతని కనుసన్నల్లోనే నడుస్తోందని.. మరింత విచారణ చేసేందుకు వంశీని కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు కోరారు.

సీఎం చంద్రబాబుపై

## అనుచిత వ్యాఖ్యలు

**వైసీపీ కార్యకర్త అవుతు శ్రీధర్‌రెడ్డి అరెస్ట్**

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో వైకాపా సోషల్ మీడియా కార్యకర్త అవుతు శ్రీధర్ రెడ్డిని విజయవాడ పోలీసులు అరెస్టు చేశారు. గతంలో జడ్జీలు, న్యాయవ్యవస్థను దూషించిన కేసులో అతడిని సీబీఐ అరెస్టు చేసింది. ఆ కేసులో సుమారు 3 నెలల పాటు జైల్లో ఉన్నా.. అతడి బుద్ధి మారలేదు. తాజాగా సీఎం చంద్రబాబుపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలతో కూడిన పోస్టు పెట్టాడు. దీనిపై అందిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి..సోమవారం విజయవాడ పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఫైబర్‌నెట్ ఛైర్మన్ జీవీరెడ్డి రాజీనామా, ఆమోదం

- అదే సమయంలో ఎండీ దినేష్‌కుమార్ బదిలీ
- జీఏడీలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు

అమరావతి (చైతన్యరథం): ఏపీ ఫైబర్‌నెట్ ఛైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో ఫైబర్‌నెట్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జీవీ రెడ్డి రాజీనామాకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మరోవైపు ఆ సంస్థలో జరుగుతున్న వివాదంపై నివేదిక సీఎం చంద్రబాబు వద్దకు చేరింది. ఫైబర్ నెట్ ఎండీ దినేష్ కుమార్‌ను బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆర్టీజీఎస్ సీఈఓ, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఎండీ, ఏపీ గ్యాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీగా అదనపు బాధ్యతలనుంచి కూడా ఆయనను తప్పించింది. ఆయనను జీఏడీలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## సీఎం సీపీఆర్ఓగా ఆలూరి రమేష్

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (సీఓఈఆర్ఓ)గా ఆలూరి రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ జేసింది.

# ఎన్నాళ్లు భ్రమల్లో బతుకుతావ్... అసెంబ్లీకి రా

- జగన్‌కు మంత్రి సవిత హితబోధ
- ఏ అంశంపైనయినా చర్చకు సిద్ధం
- ప్రతిపక్ష హెూదా ఎలా వస్తుందో తెలియదా
- తెలిసీ అనవసర రాద్ధాంతం ఎందుకు



అమరావతి (చైతన్యరథం) : ప్రతిపక్ష హెూదా ఎవరిస్తారో నీకు తెలీదా..అధికారంలో 30 ఏళ్లు ఉంటాన్నంటూ ఇంకా ఎన్నాళ్లు భ్రమల్లోనే బతుకుతావ్... నిన్ను గెలిపించిన పులివెందుల కోసం ప్రజల కోసమైనా అసెంబ్లీకి రావాలని ఎమ్మెల్యే వైఎస్ జగన్‌కు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత హితబోధ చేశారు. అసెంబ్లీకి వస్తే ఏ అంశంపైన అయినా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి సవిత సోమవారం మాట్లాడుతూ అబద్ధాలతో ప్రజలను భ్రమల్లో ఉంచాలని జగన్ భావిస్తున్నారని, ఆయనను నమ్మే స్థితిలో ఎవరూ లేరని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలవుతోందని, ఇంకా రాజారెడ్డి రాజ్యాంగమే కొనసాగుతోందని జగన్ అనుకుంటున్నారని మంత్రి సవిత ఎద్దేవా చేశారు.

జగన్ మాటలను నమ్మేస్థితిలో జనాలు లేరని, రాష్ట్రాభివృద్ధి ఎవరితో సాధ్యమని గ్రహించే ఆయనకు గత ఎన్నికల్లో 11 సీట్లు మాత్రమే కట్టబెట్టారని అన్నారు. పరామర్శకు వెళ్లినప్పుడు ఆసుపత్రిలో ఎలా మెలగాలో కూడా జగన్‌కు తెలియదని, ఎన్నికల కోడ్ ఉంటుండగా గుంటూరు మిర్చి యార్డుకు ఎలా వెళతారని ప్రశ్నించారు. జగన్‌కు ఎక్కడ ఎలా మెలగాలో కూడా తెలియకపోవడం శోచనీయమన్నారు.

## మైక్ ఇస్తాం రా...

ప్రజా సమస్యలపై మాట్లాడానికి అసెంబ్లీకి రావాలని, కనీసం ఆయన్ను గెలిపించిన పులివెందుల ప్రజల కోసమైనా సభకు రావాలని జగన్ నుద్దేశించి మంత్రి సవిత కోరారు. ప్రజల కోసం పోరాటం చేయండి...ప్రజా సమస్యలపై మాట్లాడండి.. తప్పనిసరిగా మైక్ ఇస్తామని మంత్రి సవిత స్పష్టం చేశారు. జగన్ కు ఎందరో సలహాదారులు ఉంటారని, వారందరి సలహాలు సూచనలు తీసుకుని అసెంబ్లీకి రావాలని, ఏ సబ్జెక్టుపైనైనా చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి సవాల్ విసిరారు.

## జగన్‌కు మేధావులు మెసేజ్‌లు పంపాలి

మాజీ ముఖ్యమంత్రి కొడుకుగా, మాజీ సీఎంగా, మాజీ ఎంపీగా, పులివెందుల ఎమ్మెల్యేగా ప్రతిపక్ష హెూదా ఎలా వస్తుందో జగన్‌కు తెలియదా అని మంత్రి సవిత ఎద్దేవా చేశారు. మేధావులు, నిపుణులు స్పందించి, ప్రతిపక్ష హెూదా ఎలా వస్తుందో జగన్ కు మెసేజ్ రూపంలో తెలియజేయాలని మంత్రి కోరారు. కేవలం ఎనిమిది నెలల్లో రాష్ట్రంలో అభివృద్ధిని సీఎం చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తుండటంతో జగన్ జీర్ణించుకోలేకపోతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు.

# లేని ప్రతిపక్ష హెూదా కోసం డ్రామాలు

- జగన్‌పై మంత్రి అనగాని ధ్వజం
- ప్రజలివ్వని హెూదా కావాలనడం వితండవాదం

అమరావతి (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హెూదా కోసం డ్రామాలు ఆడుతున్నారని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి అనగాని మాట్లాడుతూ జగన్‌కు కావాల్సింది ప్రతిపక్ష హెూదానే కాని ప్రజా సమస్యలు మాత్రం ఆయనకు పట్టవని విమర్శించారు.

శాసనసభ సభ్యత్వం రద్దవుతుందనే భయంతోనే సోమవారం జగన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చారన్నారు. ప్రతిపక్ష నేత హెూదా లేకున్నా గతంలో వెంకయ్యనాయుడు, జైపాల్ రెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య లాంటి నేతలెందరో ఏపీ అసెంబ్లీలోప్రజా సమస్యలను సమర్థవంతంగా లేవనెత్తారని మంత్రి అనగాని సత్యప్రసాద్ గుర్తుచేశారు. అదేవిధంగా లోక్‌సభలో వాజ్‌పేయికి ప్రతిపక్ష నేత హెూదా లేకున్నా దేశ సమస్యలను అర్థవంతంగా సభ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. జగన్ రెడ్డి మాత్రం ప్రజా సమస్యలను ప్రస్తావించాలంటే ప్రతిపక్ష హెూదా కావాలంటూ వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలివ్వని హెూదాను జగన్ కోరుకోవడం ఆయన నియంత ధోరణికి నిదర్శనమని విమర్శించారు. జగన్ రెడ్డికి ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి



ఉన్నా, చట్ట నిబంధనలపై గౌరవం ఉన్నా శాసనసభా సమావేశాలకు హాజరయ్యేవారని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.

# ప్రయాగ్‌రాజ్‌కు మంత్రి నారాయణ బృందం

- మహాకుంభమేళా ఏర్పాట్లపై అధ్యయనం
- ట్రాఫిక్, భద్రత, స్నానఘాట్ల పరిశీలన



అమరావతి(చైతన్యరథం): మహా కుంభమేళా ఏర్పాట్ల అధ్యయనానికి పుర పాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణతో కూడిన బృందం ప్రయాగ రాజ్‌లో వెళ్లింది. ఈ బృందంలో మంత్రితో పాటు మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్, రాజమండ్రి మున్సిపల్ కమిష నర్ కేతన్‌గార్గ్ ఉన్నారు. 2027లో ఏపీలో జరిగే గోదావరి పుష్కరాల ఏర్పాట్ల కోసం మహా కుంభమేళాలో చేసిన ఏర్పా ట్లు, తీసుకున్న చర్యలను అధ్యయనం చేయడం కోసం వెళ్లారు. సోమవారం ప్రయాగరాజ్‌లో కుంభమేళా అథారిటీ ఆఫీసు ను సందర్శించారు. కుంభమేళా ఏర్పాట్లు, రద్దీ నియంత్రణకు తీసుకున్న చర్యలు,ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్య లు గురించి కుంభమేళా అధికారి విజయ్ కిరణ్ ఆనంద్ ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం ఈ బృందం కుంభమేళా అథా రిటీ కమాండ్ కంట్రోల్ రూంను పరిశీ లించింది. స్నాన ఘాట్ల వద్ద ఏర్పాట్లను అక్కడి అధికారులతో కలిసి మంత్రి నారాయణ, అధికారులు పరిశీలించారు.

## ఐదేళ్ల పాలన భరించలేక
# జగన్‌ను ఓడించారు

- పదవులపై శ్రద్ధ.. ప్రజా సమస్యలపై లేకపోవడం సిగ్గుచేటు
- ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసీపీ అడ్రస్ గల్లంతు ఖాయం
- సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



అమరావతి(చైతన్యరథం): మరో 30 ఏళ్లు తనదే అధికారం అంటూ విర్రవీగిన జగన్‌ను ప్రజలు ఐదేళ్లకే భరించలేక ఛీత్కరించి ఓడించారని సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ మరో 30 ఏళ్లు అధికారంలో ఉంటామంటూ పగటి కలలుకంటూ వైసీపీ కార్యకర్తలను మభ్యపెడుతున్నారని మం డిపడ్డారు. ఇవాళ సభలో జగన్ పట్టుమని పది నిమిషాలు కూడా ఉండలేకపోయారు. పదవుల మీద ఉన్న ఆరాటం ప్రజా సమస్యలపై లేకపోవడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. వరుసగా 60 రోజులు శాసనసభకు రాకపోతే తన పదవి రద్దవుతుందనే కారణంతోనే జగన్ నేడు సభకు వచ్చారు. పదవి కాపాడుకునేందుకు సభకు వచ్చే ఇలాంటి వారు ప్రజలకు అవసరమా? అని ప్రశ్నించారు. గతంలో గవర్నర్ ప్రసంగ సమయంలో జగన్ ఏం మాట్లాడారో గుర్తుకు తెచ్చుకోవాలని హితవుపలికారు. అధికారం మారిందని మాట తీరు మారితే నాయకునికి ఏం విలువ ఉంటుంది? ప్రజల్లో ఏం విశ్వసనీయత ఉంటుం ది? జగన్ తనకు ప్రతిపక్ష హెూదా కావాలని నానా యాగీ చేశారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హెూదా మేమెలా ఇస్తాం? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష హెూదా ఇస్తేనే సభకు వస్తామనడం సరికాదు. ఉమ్మడి రాష్ట్రంలో కమ్యూనిస్టులు తక్కువ సంఖ్యా బలమే ఉన్నా సభలో ప్రజా సమస్యలపై తమ వాణి వినిపించేవారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి రావ డం పగటి కల. ఎన్నికలు ఎప్పుడు జరిగిన వైసీపీ అడ్రస్ గల్లంతవ్వడం ఖాయమని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేల బలం లేకుంటే
# ప్రతిపక్ష హెూదా ఎలా ఇస్తారు

- జగన్ కోసం ప్రత్యేక చట్టం తేవాలా
- సీనియర్ ఎమ్మెల్యే సోమిరెడ్డి మండిపాటు



అమరావతి (చైతన్యరథం): వైఎస్ జగన్ అసెంబ్లీకి హాజరుకావడంపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సీనియర్ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి స్పందించారు. సోమ వారం మీడియాతో మాట్లాడుతూ.. అనర్హత వేటు భయంతోనే జగన్ అసెంబ్లీకి వస్తున్నారని తప్పుబట్టారు. ప్రతిపక్ష హెూదాకు అవసరమైన సంఖ్యలో ఎమ్మెల్యేల బలం లేని పార్టీకి ఆ హెూదా ఎలా ఇస్తారని ప్రశ్నించా రు. జగన్ కోసం ఏమైనా ప్రత్యేక చట్టం తీసుకురావాలా అని సోమిరెడ్డి వ్యంగ్యబాణాలు సంధించారు. తన హయాంలో జరిగిన అక్రమాలు, తప్పుడు వ్యవహారాలన్నీ తెరపైకి వస్తాయనే భయంతోనే అసెంబ్లీకి జగన్ ముఖం చాటేస్తున్నారంటూ సోమిరెడ్డి దుయ్యబట్టారు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల!

- ఐదు స్థానాలకు మార్చి 20న పోలింగ్
- అదే రోజు కౌంటింగ్

అమరావతి (చైతన్యరథం): ఆంధ్ర ప్రదేశ్‌లో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) విడుదల చేసింది. ఈ ఎన్నికలకు సంబంధించి వచ్చే మార్చి 3న నోటిఫికేషన్ జారీ కానుంది. మార్చి 20న పోలింగ్, అదే రోజు కౌంటింగ్ జరగనున్నాయి. ఏపీలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 29తో ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది.

ఖాళీ అవుతున్న ఎమ్మెల్సీలు:

1. జంగా కృష్ణమూర్తి
2. దువ్వాడ రామారావు
3. పరుచూరి అశోక్‌బాబు
4. బి తిరుమల నాయుడు
5. యనమల రామకృష్ణుడు

# మార్చి 21 వరకు బడ్జెట్ సమావేశాలు

అమరావతి (చైతన్యరథం): బడ్జెట్ సమావేశాలను మార్చి 21 వరకు నిర్వహించాలని శాసనసభా వ్యవ హారాల కమిటీ(బీఏసీ) నిర్ణయించింది. మార్చి 19న బడ్జెట్‌ను శాసనసభ ఆమోదం తెలపనుంది. బడ్జెట్ ఆమోదం పొందాక సభ వాయిదా పడటం ఆనవాయితీ. కానీ, ఇతర అంశాలేమైనా ఉంటే చర్చించేందుకు వీలుగా మార్చి 20, 21 తేదీలను రిజర్వ్ దినాలుగా ప్రకటించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# సన్నబియ్యం ఎగుమతి రకాలపై చర్చిస్తాం

- వారం రోజుల్లో సమగ్ర నివేదిక రూపొందిస్తాం
- ప్రభుత్వ ఆమోదం మేరకు తుది నిర్ణయం
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- సన్నబియ్యం, వరి ఎగుమతి రకాలపై సమీక్ష



అమరావతి(చైతన్యరథం): సన్నబియ్యం ఎగుమతులకు సంబంధించి రకాలపై వారంరోజుల్లో సమగ్ర నివేదిక రూపొందించి కమిటీలో అంతర్గతంగా చర్చించి రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం మేరకు తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం మంత్రి అధ్యక్షతన సన్నబియ్యం, ఎగుమతి వరి రకాలపై సమీక్ష జరిగింది. వ్యవసాయశాఖ కమిషనం, ఎక్స్ అఫిషి యో సెక్రటరీ సి.సౌరభ్‌గౌర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.ఢిల్లీరావు, పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీ మనజీర్ జిలాని, ఏఎన్‌జీఆర్‌ఏయూ పరిశోధనా సంచాలకులు పి.వి.సత్యనారాయణ, రైతులు, వ్యవసాయాధికారులు, వివిధ జిల్లాల నుంచి బియ్యం ఎగుమతిదారులు, రైస్ మిల్లర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎగుమతిదారులు మాట్లాడుతూ కాకినాడ పోర్టు నుంచి 30 లక్షల టన్నుల ఎగుమతి రకాలకు అవకాశం ఉందని తెలిపారు. ఐఆర్-64, ఎంటీయూ-1010, ఎంటీయూ-1273, ఎంటీయూ-1293, ఎంటీయూ-1156ల గింజ పొడవు ఆరు మిల్లీ మీటర్ల కంటే ఎక్కువ ఉంటే ఆ రకాలు ఎగుమతులకు అనుకూలమైనవిగా వివరించా రు. ఈ రకాలు రాష్ట్రంలో 25 వేల హెక్టార్లలో మాత్రమే సాగవుతున్నాయని, దీనిని ఆరు లక్షల హెక్టార్లకు మించి పెం చాల్సిన అవసరం ఉందని చెప్పారు. దీనిపై వారంరోజుల్లో సమగ్ర నివేదిక రూపొందించి కమిటీలో అంతర్గతంగా చర్చించి తుది నిర్ణయం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపడం జరుగుతుందని మంత్రి సమాధానమిచ్చారు. వ్యవసాయ డైరెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఖరీఫ్ పంట కాలంలో వివిధ వ్యవసాయ మండలాల్లో సాగవుతున్న వరి రకాలు, వాటి విస్తీర్ణం, ఉత్పత్తులు, రబీ పంట కాలంలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో సాగు చేసిన వరి రకాలు, వాటి విస్తీర్ణం, సాధించిన దిగుబడి గురించి వివరించారు. ఖరీఫ్‌లో సన్న రకాలతో పాటు, ఎంటీయూ-7029, ఎంటీయూ-1318, ఎంటీయూ-1121, ఎంటీ యూ-1061, ఎంటీయూ-1064, ఎంటీయూ-1262, పీఎల్‌ఏ-1100, ఎంటీయూ-1224 వంటి రకాలు ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే రబీ పంట కాలంలో సన్న రకాలతో పాటు ఎంటీయూ-1121, ఎంటీయూ-1156, ఎంటీయూ-1153, ఎంటీయూ-1262, ఎంటీయూ-1271, ఎంటీయూ-1224, ఎంటీయూ-7029 వంటి రకాలను ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేయడం జరుగు తుందని చెప్పారు. ఖరీఫ్‌లో ఎంటీయూ-1121, ఎంటీయూ-1061, ఎంటీయూ-1064, పీఆర్-126, రబీలో ఎంటీయూ-1121, పీఆర్-126, ఎంటీయూ-1153 రకాల విస్తీర్ణం తగ్గించాలని, ధాన్యం సేకరణను నిలిపివేయాలని సమావేశంలో కమిటీ నిర్ణయం తీసుకుంది. పై రకాలకు ప్రత్యామ్నాయ వరి రకాలను సూచించాలని ఏఎన్‌జీ ఆర్‌ఏయూకు తెలిపారు. ఆ రకాలకు విత్తనాల సరఫరా, ధాన్యం సేకరణ చేయాలని ఆయా శాఖలకు వివరించారు. సన్న వరి రకాలైన బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048, బీపీటీ-3291, ఎంటీయూ-1224, ఆర్‌జీఎల్-2537, ఎన్ఎల్ఆర్-34449, ఎన్‌డీఎల్ఆర్-7, పీఎల్‌ఏ-1100, జేజీఎల్-384, హెచ్ఎంటీ, జైశ్రీరామ్, సాధన సన్న వరి రకాలను సాగు చేయాలని కమిటీ రాష్ట్ర రైతాంగానికి సూచించింది.

# భూ కబ్జాలు, మోసాలపై ఫిర్యాదులు

- ప్రజావినతుల కార్యక్రమానికి వినతులు
- అర్జీలు స్వీకరించిన నిమ్మల, పోలంరెడ్డి



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజావినతుల కార్యక్రమంలో మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అర్జీలు స్వీకరించారు. భూ కబ్జాలు, ఆక్రమణలు, ఆన్‌లైన్‌లో భూముల అక్రమ మార్పులు, ఉద్యోగాల పేరుతో మోసాలపై అర్జీదారులు వినతులు అందించి న్యాయం చేయాలని కోరారు.

– పాస్ పుస్తకాలు ఉండి రిజిస్ట్రేషన్ ఉన్న భూమిని గత ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో 22ఏలో పెట్టారని దయచేసి దాన్ని సరిచేసి సమస్యను పరిష్కరించాలని గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం గనికపూడి గ్రామానికి చెందిన షేక్ అప్సాన విజ్ఞప్తి చేశారు.

– తమకు వారసత్వంగా వచ్చిన భూమికి వైసీపీకి చెందిన మణి అనే వ్యక్తి దొంగ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసేందుకు కుట్ర చేస్తున్నాడని తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం మల్లం గ్రామానికి చెందిన పర్రి కోటేశ్వరమ్మ ఫిర్యాదు చేసింది. విచారించి దొంగ డాక్యుమెంట్లను రద్దు చేయాలని విజ్ఞప్తి చేసింది.

– తమ స్థలాన్ని కబ్జాదారులు ఆక్రమించుకుని ఆవులను కట్టేయడమే కాకుండా తమను చంపుతామని బెదిరిస్తున్నారని శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మండలం శ్రీకంఠపురం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి ఆవేదన వ్యక్తం చేసింది. తమ స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తుల నుంచి తమకు ప్రాణహాని ఉందని.. దయచేసి తమకు రక్షణ కల్పించి స్థలాన్ని కబ్జా నుంచి విడిపించాలని వేడుకున్నారు.

– మేకల లక్ష్మీపతి అనే వైసీపీ వ్యక్తి పూర్వం నుంచి తాము వెళుతున్న రహదారి ఆక్రమించి మూసి వేశాడని తూర్పుగోదావరి జిల్లా తోకాడ గ్రామానికి చెందిన పలువురు ఎస్సీ కాలనీకి చెందిన వ్యక్తులు ఫిర్యాదు చేశారు. తమకు దారి సమస్య ఏర్పడిందని.. దయచేసి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

– రాజవరం గ్రామంలో తామ భూములను మరొకరి పేరు మీదకు అక్రమంగా మార్చారని తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం వాడపల్లికి చెందిన గోలి రాధ ఫిర్యాదు చేశారు. ఆ భూములకు సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని.. వాటిని పరిశీలించి న్యాయం చేయాలని విన్నవించారు.

– చిలకలూరిపేటకు చెందిన బత్తుల శ్రీ గణేష్ అనే వ్యక్తి ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి నలుగురి వద్ద రూ.35లక్షలు తీసుకుని మోసం చేశాడని ప్రకాశం జిల్లా తుళ్లూరు మండలం తురకపాలెం గ్రామానికి చెందిన చంద్రగిరి శ్రీనిసువాసులరెడ్డి తెలిపారు. అతనిపై చర్యలు తీసుకుని తమ డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరారు.

– తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారని జానకీరామయ్య అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. దాదాపు రూ.2 కోట్ల వరకు స్వాహా చేశారని.. విచారించి బాధ్యులపై చర్యలు తీసు కోవాలని కోరారు.

– 1947 నుంచి రిజిస్టర్ అయ్యి లింక్ డాక్యుమెంట్లు ఉన్న తమ స్వాధీనంలోని భూమిని ఆన్‌లైన్ చేయమంటే పట్టించుకోవడం లేదని ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన ఎలుబండి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు.

– రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ గురుకులాల్లో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ వర్కర్లు, సెక్యూరిటీ గార్డులను తొలగిస్తున్నట్లు ప్రచారం జరుగుతుందని, తమను యధావిధిగా కొనసాగించాలని పలువురు అర్జీ ఇచ్చారు.





# అటెండెన్సు కోసమే అసెంబ్లీకి..!?

అనర్హత వేటునుంచి తప్పించుకోడానికి.. అటెండెన్సు కోసం మొక్కుబడిగా అసెంబ్లీ సమావేశాలకు హాజరై.. ప్రతిపక్ష హోదా ఇవ్వాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినాదాలు చేసి, గవర్నర్ ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేసి వెళ్లిపోయాడు జగన్. ఎమ్మెల్యేలు, అధికారం ఎప్పుడూ అతని చేతుల్లోనే ఉండాలన్న గొంతెమ్మ కోరిక జగన్‌ది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాసన సభ్యులుగా ప్రమాణం చెయ్యడానికి ఒకసారి, గవర్నర్ ప్రసంగ సమయంలో ఒకసారి అసెంబ్లీకి వచ్చారు వైసీపీ ఎమ్మెల్యేలు, జగన్! తర్వాత జరిగిన అసెంబ్లీకి రాలేదు. తాజాగా తమకు ప్రతిపక్ష హోదా కావాలని పట్టుబడుతున్నారు. కూటమి నేతలు, స్పీకర్ సంఖ్యాబలంతోనే ప్రతిపక్ష హోదా వస్తుందని పదే పదే చెబుతున్నా.. జగన్ మాత్రం ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానంటూ మొండిగా వాదిస్తున్నాడు.

అసెంబ్లీ నిబంధనల ప్రకారం రాజ్యాంగంలోని 101 క్లాజ్ 4 ప్రకారం వరుసగా 60 రోజులు అకారణంగా, సమాచారమివ్వకుండా సభకు రాకపోతే సభ్యుల సభ్యత్వం రద్దవుతుందని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు అధికారికంగా ప్రకటించడంతో.. దిక్కుతోచక భయంతో అసెంబ్లీకి అటెండెన్స్ కోసం వచ్చారు తప్ప మరేమీ కాదు. ప్రస్తుత పరిస్థితుల్లో సభ్యుల సభ్యత్వం రద్దయి.. ఉప ఎన్నికలు వస్తే పరిస్థితి ఏమిటన్నది గ్రహించలేనంత దద్దమ్మలైతే కాదు వైసీపీ. అది గ్రహించబట్టే తన ఎమ్మెల్యేలతో అటెండెన్సు కోసం అసెంబ్లీకి వచ్చారు తప్ప ప్రజల కోసమైతే కాదు. జనమివ్వని ప్రతిపక్ష హోదాను ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చెయ్యడం జగన్ అసంబద్ధ ఆలోచనకు తార్కాణం. ప్రతి విషయం జగన్ చెప్పినట్టే జరగాలనుకోవడం ఇదేమైనా రాచరికమా? ప్రజాస్వామ్యాన్ని కాపాడండంటూ నినాదాలు చేశారు. మీ హోదాకోసం అసెంబ్లీకి వెళ్లకుండా బహిష్కరించడం ప్రజాస్వామ్యాన్ని కాపాడటమా? ఐదేళ్ల ప్రజాస్వామ్య వస్త్రాపహరణ చేసిన జగన్‌రెడ్డి.. నేడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం సిగ్గుచేటు కాదా. తనకోసం తప్ప సామాన్య జనం కోసం జగన్ ఎప్పుడూ ఆలోచించరని మరోసారి రుజువైంది. నవ్విపోదురుగాక నాకేమి సిగ్గు అన్న చందంగా సంప్రదాయానికి భిన్నంగా ప్రతిపక్ష నేత హోదా కోసం చెప్పే సాకులన్నీ జగన్‌రెడ్డి కోసమే తప్ప జనం కోసమైతే కానే కాదు.

ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది స్పీకర్ కాదు, ప్రజలు. సభలో పార్టీల సభ్యుల సంఖ్యాబలం ప్రకారమే ప్రతిపక్ష హోదా లభిస్తుందని తెలిసీ జగన్నాటకాలు ఆడుతున్నాడు జగన్. మరో నలుగురు తెలుగుదేశం సభ్యులను గుంజుకొంటే ప్రతిపక్ష హోదా కూడా ఊడుతుందని గతంలో జగన్ అనలేదా? అధికారం ఉంటే ఒకలా, లేకపోతే మరోలా మాట్లాడటం జగన్ నైజం. వైసీపీ జమానాలో అసెంబ్లీలో సంఖ్యాబలం ఆధారంగానే తెలుగుదేశం సభ్యులకు సభలో సమయం కేటాయించిన విషయం గుర్తులేదా? ఇప్పుడు సభ్యులతో సంబంధం లేకుండా ప్రతిపక్ష హోదా ఇవ్వాలని, సభలో సీఎం చంద్రబాబుతో సమానంగా మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కోరడం ఇదేం పద్ధతి? ప్రతిపక్ష హోదా కోసం చేసే రాద్ధాంతమంతా మీ హోదా కోసమే తప్ప జనం కోసమా? అధికారంలో ఉన్నప్పుడు ఉన్మాదిలా బాధ్యత లేకుండా పాలనచేసిన జగన్‌రెడ్డికి, ప్రతిపక్ష హోదా కూడా అక్కరలేదని ప్రజలు చిత్తుగా ఓడించి 11 సీట్లకే పరిమితం చేశారు. ఎన్నికల ప్రచారంలో తన పాలన నచ్చితేనే నాకు ఓట్లు వెయ్యమని ఓటర్లను కోరిన విషయం గుర్తు లేదా?. మీ పాలన నచ్చకనేకదా.. ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు ప్రజలు. కౌల్ అండ్ షక్దర్ రూల్స్ పుస్తకంలో కూడా ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలంటే ఆ పార్టీకి పదిశాతం సభ్యులు ఉండాల్సిందేనని చెబుతున్నది. కానీ జగన్‌కి ప్రతిపక్ష హోదా దక్కాలంటే పదిశాతం సీట్లు అంటే, 18మంది ఎమ్మెల్యేల బలం ఉండాలి. మరి జగన్ సహా 11మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. జగన్ తన స్వప్రయోజనాల కోసమే శాసనసభలో ప్రతిపక్ష నేత హోదా కావాలని పట్టుబడుతున్నారు. సభలో ప్రజా సమస్యలు లేవనెత్తాలంటే ప్రతిపక్ష హోదానే అక్కరలేదు, ఎమ్మెల్యే అయినా చాలు. కానీ జగన్ తన స్వార్థం కోసం, క్యాబినెట్ ర్యాంక్ మంత్రికి సమానమైన పదవి కోసం, ప్రతిపక్షనేత హోదాలో తన దర్పం వెలగపెట్టడం కోసం పాకులాడుతున్నాడు తప్ప ప్రజల కోసం మాత్రం కాదు. ఒక ఎమ్మెల్యేగా మిగిలిపోవాల్సి వస్తుందని ఆయన ప్రతిపక్ష హోదా రాద్ధాంతం చేస్తున్నాడు.

ప్రతిపక్ష హోదా ఇవ్వనందుకు నిరసనగా జగన్‌మోహన్‌రెడ్డి తన నివాసం నుండే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాననడం సిగ్గుచేటు. అసెంబ్లీలో ప్రతిపక్షం అడిగే ప్రశ్నలకు, వాటికి ప్రభుత్వం ఇచ్చిన సమాధానాలు అధికారికంగా రికార్డు అవుతాయన్న విషయం మరచి తన నివాసం నుండే ప్రశ్నిస్తాననడమంటే ఆయనకి అసెంబ్లీ పట్ల ఎంత భాధ్యత వుందో అర్థం అవుతుంది. నిజంగా ప్రజా సమస్యలపట్ల బాధ్యతవుంటే ప్రతిపక్ష హోదాతో సంబంధం లేకుండానే సమావేశాలకు హాజరై ప్రజల పక్షాన నిలబడి పోరాటం చెయ్యడం ఆయన బాధ్యత. ఆ బాధ్యతనుంచి తప్పుకుని సమావేశాలు బహిష్కరించడమంటే అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేక పారిపోవడమే అవుతుంది. నిజంగా జగన్ ప్రజాహితం కోరితే ఈ విధంగా వ్యవహరించరు. ప్రజాసమస్యలను ప్రశ్నించడానికి అసెంబ్లీకి వెళ్లనప్పుడు ఎమ్మెల్యేలుగా వుండటానికి, జీతం, మరియు ఇతర అలవెన్సులు పొందడానికి అనర్హులు? ప్రజలు ఎన్నుకున్న చట్టసభ ప్రతినిధులుగా సభకు వెళ్లాలి. తమ అభిప్రాయం చెప్పాలి. సభను గౌరవించే లక్షణం లేనప్పుడు సభ్యులుగా కొనసాగడం ఎందుకు? అసెంబ్లీకి హాజరై ప్రజల సమస్యలపై చర్చించి పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడమే ఎమ్మెల్యేల పని. అంతే తప్ప రాజ్యాంగంలో ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా వేరే పనులు కేటాయించలేదు.

గత ఐదేళ్లు అసెంబ్లీని జగన్ తన జాగీరుగా భావించి సభలో సమస్యలపై చర్చలకు పట్టుపట్టిన ప్రతిపక్ష తెలుగుదేశం సభ్యులను నిత్యం సస్పెండ్ చేసి సభాకార్యక్రమాలు జరిపించారు. చర్చలు లేకుండానే చట్టాలు రూపొందించారు. సభలో ప్రతిపక్షం మాట్లాడటానికి కూడా కనీసం మైకు ఇవ్వకుండా వారి ప్రాథమిక హక్కుని కాలరాసారు. రాజ్యం వీరభోజ్యం అన్నట్టు మందబలంతో సభా మర్యాదలు మంటగలిపారు. శాసనసభలో మంత్రులు, శాసన సభ్యులు వాడిన భాష శాసన సభ ప్రతిష్టనే మసక బార్చింది. చేసిన పాపాలకు మొన్నటి ఎన్నికల్లో 11 సీట్లు చేతిలో పెట్టి అధికారంలోంచి తరిమెయ్యదంతో చిన్న పిల్లలు చాకెట్ల కోసం ఏడ్చినట్టు.. జనమివ్వని ప్రతిపక్ష హోదాకోసం తెగ గింజుకొంటూ.. హోదా ఇవ్వలేదని కూటమి ప్రభుత్వాన్ని ఆడిపోసుకొంటూ.. అసెంబ్లీని బహిష్కరించడం అంటే ప్రజాస్వామ్యానికి తలకొరివి పెట్టడమే అవుతుంది.

**- నీరుకొండ ప్రసాద్**

## ఏపీ క్రీడాకారులు అంతర్జాతీయంగా రాణించాలి



- **శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆకాంక్ష**
- **భారత జట్టుకు ఎంపికైన సాఫ్ట్ టెన్నిస్ క్రీడాకారులకు అభినందన**

విజయవాడ (చైతన్యరథం): ఏపీకి చెందిన సాఫ్ట్ టెన్నిస్ క్రీడాకారులు భారత జట్టుకు ఎంపికవడం హర్షించదగ్గ విషయమని, అంతర్జాతీయస్థాయిలో ఆంధ్రా క్రీడాకారులు రాణించాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. ఏపీ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఛైర్మన్ దారం నవీన్‌కుమార్‌తో కలిసి శాప్ ఛైర్మన్‌ను వారి ఛాంబర్‌లో సాఫ్ట్ టెన్నిస్ క్రీడాకారులు ఎన్.అనూష, ఎమ్.భావన, ఎస్.ఆరోన్ రోనాల్డినో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుత క్రీడాకారులు మాట్లాడుతూ మార్చి 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో జరగనున్న 2వ ఇండియా ఇంటర్నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నమెంటులో పాల్గొననున్నట్లు శాప్ ఛైర్మన్‌కు వివరించారు.

సందర్భంగా క్రీడాకారులను శాప్ ఛైర్మన్ అభినందిస్తూ శాప్ నుంచి పూర్తి సహకారం అందిస్తామని, పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర కీర్తి, ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడాప్రోత్సాహకాల బకాయిల విడుదలకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాప్ ఛైర్మన్ రవినాయుడుని ఏపీ సాఫ్ట్‌టెన్నిస్ అసోసియేషన్ తరపున సత్కరించారు.

**నగర క్రీడోత్సవ్-2025 పోస్టర్ ఆవిష్కరణ..**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ నుంచి మార్చి 2వ తేదీ వరకూ విజయవాడ మొగల్రాజపురంలోని పి.బి.సిద్ధార్థ కళాశాలలో ఖేలో భారత్ నగర క్రీడోత్సవ్ -2025 పోటీలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకట గోపీ చౌదరి, స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యుడు దుర్గారావు విజ్ఞప్తి మేరకు పోటీలకు సంబంధించిన నగర క్రీడోత్సవ్-2025 పోస్టర్‌ను శాప్ ఛైర్మన్ రవినాయుడు చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు.

## అసెంబ్లీలో కార్యదర్శులు అందుబాటులో ఉండాలి



- **బడ్జెట్ సమావేశాల సమయంలో సెలవులు రద్దు**
- **ముఖ్యమంత్రి ఆదేశాలు పాటించడం తప్పనిసరి**
- **మంత్రులకు ముందుగానే సమాచారం ఇవ్వాలి**
- **ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**

అమరావతి(చైతన్యరథం): బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో అసెంబ్లీలో సంబంధిత శాఖల కార్యదర్శులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పలు ఆదేశాలు జారీ చేశారని వాటిని కార్యదర్శులు అందరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సచివాలయం సీఎస్ సమావేశ మందిరం నుంచి సోమవారం ఆయన అన్ని శాఖల కార్యదర్శులు, ప్రిన్సిపల్ కార్యదర్శులు, స్పెషల్ సీఎస్‌లతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. బడ్జెట్ సమావేశాల నిర్వహణకు సంబంధించి పలు ఆదేశాలు జారీ చేశారు. బడ్జెట్ సమావేశాల నిర్వహణకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని ముందుగానే మంత్రులకు అందజేయాలన్నారు. అంశాల వారీగా గత ప్రభుత్వంలో తీసుకున్న చర్యలు, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో తీసుకుంటున్న చర్యలను స్పష్టంగా తెలిపే సమగ్ర సమాచారాన్ని ముందుగానే ఇవ్వాలని సూచించారు. ఇందుకు సంబంధించి శాఖల వారీగా ఉన్న నోడల్ అధికారులను అప్రమత్తం చేయాలని కోరారు. సమావేశాలు నిర్వహించే సమయంలోనే స్టార్, అన్ స్టార్ ప్రశ్నలకు సవివరమైన సమాధానాలు మంత్రులు ఇచ్చే విధంగా వారికి తగిన సమాచారాన్ని ఆయా శాఖల కార్యదర్శులు ముందురోజే అందజేయాలన్నారు. సమావేశాల సమయంలో ఆర్జిత సెలవులు, విదేశీ పర్యటన సెలవులు ఎవరికీ మంజూరు చేయవద్దని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అన్నిశాఖల కార్యదర్శులు, ప్రిన్సిపల్ కార్యదర్శులు, స్పెషల్ సీఎస్‌లు వర్చువల్‌గా పాల్గొన్నారు.

# ఆలపాటిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## ఎమ్మెల్యే బొండా ఉమా పిలుపు - పోలింగ్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం

విజయవాడ (చైతన్యరథం): ఈ నెల 27న జరిగే ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పిలుపు ఇచ్చారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి విజయవాడ సింగ్‌నగర్ లోని సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం కూటమి ఏజెంట్లు, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బొండా ఉమా హాజరై పోలింగ్ ఏజెంట్లకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు.

ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జరగబోయే ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన 33 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి



రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటుగా 1 అంకెను మాత్రమే వేసి గెలిపించాలని కోరారు. స్థానిక సెంట్రల్ నియోజకవర్గంలో 21 డివిజన్ ల పరిధిలో మొత్తం 17225 ఓట్లు ఉన్నాయన్నారు. 26 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయని వివరించారు. ఈ 26 కేంద్రాలకు సంబంధించి 26 మంది ప్రధాన పోలింగ్ ఏజెంట్లుగా, వారికి రిలీవర్లుగా మరొక 26 మంది, మొత్తం కలిపి 52 మందిని ఈ సమావేశంలో ఎంపిక చేశామన్నారు. కూటమికి చెందిన మిగిలిన డివిజన్ పార్టీ నాయకులు పోలింగ్ కేంద్రాలకు సమీపంలో ఓటర్ లిస్టులు, ఓటర్ స్లిప్పులను సిద్ధంగా ఉంచుకొని, గ్రాడ్యుయేట్స్ ఓటర్లకు అందుబాటులో ఉండాలని బోండా ఉమా సూచించారు.

విజ్ఞులైన గ్రాడ్యుయేట్స్ ఓటర్లందరూ అపార అనుభవం కలిగి, మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసిన వేత్త ప్రముఖ న్యాయవాది ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి ఓటు వేసి గెలిపిస్తే అందరి సమస్యలు తీరుస్తారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పూర్తి బాధ్యత తీసుకుంటారన్నారు. సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించిన అన్ని అంశాలకు తాను స్వయంగా బాధ్యత తీసుకుంటానన్నారు.

ఈ సమావేశంలో కడప ఆర్టీసీ రీజనల్ ఛైర్మెన్, ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ పూల నాగరాజు, సెంట్రల్ నియోజకవర్గ అబ్జర్వర్ దేవతోటి నాగరాజు, గొట్టుముక్కల రఘురామరాజు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీత సాంబశివరావు, క్లస్టర్ నాయకులు ఎరుబోతు రమణ, సింగం వెంకన్న, దాసరి కనకారావు, బీజేపీ నాయకుడు అర్ముఖం, ఘంటా కృష్ణమోహన్ పాల్గొన్నారు.



## కళాకారులను ఆదుకుంటాం

**సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజశ్వి**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ సహాయ, సహకారాలతో కళాకారులను అన్ని విధాలా ఆదుకుంటామని రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి తెలిపారు. సీఈఓ మల్లికార్జునతో కలిసి విజయవాడ, గుంటూరు, రాజమండ్రి ప్రాంతాలకు చెందిన కళాకారులు, కళా సంఘాలతో సోమవారం ఆమె సమావేశం నిర్వహించారు. మార్చిలో రాజముండ్రి లో పెద్ద ఎత్తున జరగనున్న కళా ప్రదర్శనకు సంబంధించి వారి ఆలోచనలు, సూచనలు పంచుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ సంద ర్భంగా, ఛైర్‌పర్సన్ తేజస్వి మాట్లాడుతూ చిత్రకళకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రభుత్వ సహకారంతో కళాకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కళా ప్రదర్శనల ద్వారా స్థానిక కళాకారులకు, జాతీయ కళాకారులకు వేదిక కల్పించి, వారి ప్రతిభను ప్రపంచానికి తెలియజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ సమావేశానికి హాజరైన కళాకారులు.. ప్రభుత్వ భాగస్వా మ్యం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారిని ఒక వేదికపై ఏకం చేయడం, ఒక తాటిపై తీసుకెళ్లే ప్రయత్నం చేయడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. తమ కళకు ప్రభుత్వ గుర్తింపు లభించడం, ప్రోత్సాహం అందించడం పట్ల ఎంతో ఉత్సాహం వ్యక్తం చేశారు.

# గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏపీ

## అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి - రాష్ట్రస్థాయి సమావేశంలో సీఎస్ విజయానంద్

అమరావతి (చైతన్యరథం) రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సంబంధిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు పూర్తి సమన్వయంతో పని చేయాల్సిన ఆవశ్యకత ఉందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ అన్నారు. సోమవారం నార్కో కోఆర్డినేషన్ (NCORD)కు సంబంధించి మొదటి రాష్ట్ర స్థాయి సమావేశం రాష్ట్ర సచివాలయంలో సీఎస్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, సంబంధిత ఏజెన్సీలు సమన్వయంతో పనిచేసి రాష్ట్రాన్ని గంజాయి, డగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేదుంకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ లక్ష్యంతోనే గత నవంబరు నుండి రాష్ట్రంలో ప్రత్యే కంగా ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూపు ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (EAGLE) ఏర్పాటు చేసినట్లు తెలి పారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి సరిహద్దు రాష్ట్రాలతో కూడా ఎప్పటి కప్పుడు సమ న్వయం చేసుకుంటూ వీటిని పూర్తిగా నిర్మూలించే విధంగా ప్రతి విభాగం కృషి చేయాల్సిన అవసరం ఉందని సీఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.

గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైన వారిలో మార్పు తెచ్చేందుకు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను (డీ అడిక్షన్ కేంద్రాలు) పూర్తి స్థాయిలో మరింత బలోపేతం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి మూడు మాసాలకు ఒకసారి రాష్ట్ర స్థాయి కమిటీ



సమావేశాన్ని నిర్వహించి సమీక్షిస్తామని తెలిపారు. అదే విధంగా జిల్లా స్థాయిలో కూడా జిల్లా కలక్టర్ల అధ్యక్షతన ఏర్పాటైన జిల్లా నార్కో కమిటీల సమావేశాలను కూడా క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో వర్చువల్‌గా పాల్గొన్న డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి సాగు చాలా వరకూ తగ్గిందని అయితే ఒడిశా, తదితర రాష్ట్రాల నుండి ఏపీ మీదుగా గంజాయి రవాణా అవుతోందన్నారు. దానిని నివారించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. అంతర్ రాష్ట్ర గ్యాంగులకు సంబంధించిన డేటా బేస్ ను సిద్ధం చేసి వివిధ విభాగాల సమన్వయంతో వాటి రవాణాను అరికట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఇందుకు రైల్వే, రవాణా, పోస్టల్ తదితర విభాగాల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. అంతేగాక గంజాయి,డ్రగ్స్ కేసుల్లో పట్టుబడిన నిందితులకు సంబంధించిన చాలా కేసులు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయని ఆయా కేసులను సకాలంలో పరిష్కరించగలిగితే ఈ అక్రమాలకు పాల్పడే వారిలో భయం ఏర్పడుతుందని చెప్పారు.

అంతకు ముందు ఈగల్ ఐజిపి, స్టేట్ NCORD కన్వీనర్ ఎ.రవికృష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ రాష్ట్రంలో గత ఏడాది జిల్లా స్థాయిలో 56 సమావేశాలను, ఈ ఏడాది ఇప్పటి వరకూ 2 సమావేశాలను నిర్వహించామన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, సేవనం నియంత్రణకు 26 జిల్లాల్లో జిల్లా నార్కోటిక్స్ కంట్రోల్ సెల్స్ పని చేస్తున్నాయని వివరించారు. అంతేగాక ఈగల్ 1972 టోల్ ఫ్రీ నంబరుతో పని చేస్తోందని చెప్పారు. ఈగల్, ఆర్టీజిఎస్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్, ఎక్సైజ్, జైళ్ళ శాఖలతో ప్రత్యేకంగా యాంటీ డ్రగ్స్, గంజాయి నిర్మూలన కమిటీను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గంజాయి సాగుకు సంబంధించి అల్లూరి సీతారామరాజు జిల్లాలో 7 మండలాల్లో 375 గ్రామాల్లో హాట్ స్పాట్లను గుర్తించి డ్రోన్ల సాయంతో నిరంతర పర్యవేక్షణ చేసి 85 ఎకరాల్లో గంజాయి సాగును నిర్మూలించినట్టు తెలిపారు.

గంజాయి సాగుకు ప్రత్యామ్నాయంగా వేసుకునేందుకు 22 రకాల పంటలకు సంబంధించి దాదాపు 47లక్షల వివిధ రకాల మొక్కలను గిరిజనులకు పంపిణీ చేశామని చెప్పారు. ఈసమావేశంలో ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి.కృష్ణ బాబు, ఎన్సీపీ, డిఆర్ఐ, ఈడి, రైల్వే, పోస్టల్, కోస్టుగార్డు, తదితర కేంద్ర ప్రభుత్వ విభాలకు చెందిన అధికారులు, పోలీస్ సహా రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయాలి

### భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి : మంత్రి అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం (చైతన్యరథం): మహా శివరాత్రి పర్వదినాన సుప్రసిద్ధ శైవ క్షేత్రాలకు తరలి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దేవాదయ, ధర్మాదయ శాఖాధికారులను ఆదేశించారు. ఈ నెల 26న నిర్వహించే మహాశివరాత్రి మహోత్సవాలకు జిల్లా నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా వేలాదిగా టెక్కలి ఎండల మల్లికార్జునస్వామి దర్శనానికి విచ్చేస్తారని, అలానే మరో ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ ముఖలింగం, ఉమారుద్ర కోటేశ్వర ఆలయానికి వస్తారని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ల ఏర్పాట్లు, భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలన్నారు. ముఖ్యంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగు నీరు, మజ్జిగ అందించాలని, ఏర్పాట్లలో ఎక్కడా ఏ లోటూ రాకుండా చూడాలని సూచించారు. పోలీసు యంత్రాంగం అప్రమత్తమై భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. స్వామిదర్శనం శీఘ్రంగా జరిగే విధంగా, సులభ రీతిలో జరిగే విధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు... ప్రసాద వితరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా పోలీసు, రెవెన్యూ, విద్యుత్ తదితర శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి ఈ శివరాత్రి మహోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన రథసప్తమి వేడుకల స్ఫూర్తిని నింపుకుని యంత్రాంగం అప్రమత్తంగా పనిచేసి మహాశివరాత్రి మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## గిరిజన సమస్యలు పరిష్కరించండి



సాలూరు (చైతన్యరథం): గిరిజన సమస్యలను పరిష్కరించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సిదరపు అప్పారావు కోరారు. ఈ మేరకు సాలూరులోని మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని, సాలూరులో గిరిజన భవనం నిర్మించాలని, అటవీ పట్టాలు అందించాలని కోరారు. చెక్‌డ్యాములు నిర్మించాలని, దుగ్గేరు, నంద, వేటగానివలస, కురుకూటిలో పీహెచ్‌సీలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రి శ్రీనివాసరావు, గాసి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి అక్రమాలపై అసెంబ్లీలో చర్చించాలి



విశాఖపట్నం (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. సాయంత్రం విశాఖ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి పెద్దఎత్తున దోపిడీలకు పాల్పడ్డారని, ఎక్కడికక్కడ భూములు దోచుకున్నారని ఆరోపించారు. వాటన్నిటిపై చర్చించి కేసులు నమోదు చేయాలన్నారు. అలాగే తన హయాంలో జరిగిన అక్రమాలపై జగన్ స్పందించాలని, ఈ మేరకు తొలిసారి అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతున్న ఆయన రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పిన తర్వాతే, మాట్లాడాలని ఎంపీ సూచించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టుబడులు వస్తున్నాయని, అన్ని వ్యవస్థలు మెరుగవుతున్నాయన్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేస్తున్న పాకలపాటి రఘువర్మకు ఉపాధ్యాయులంతా మొదటి ప్రాధాన్యత ఓటు చేసి గెలిపించాలన్నారు. సమావేశంలో విశాఖ లోక్సభ నియోజకవర్గం తెదేపా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, పార్టీ నాయకుడు బళ్ల మధు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి రఘువర్మ అభ్యర్థిత్వాన్ని బలపరచండి



ఎచ్చెర్ల (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం మద్దతు ప్రకటించిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ అభ్యర్థిత్వాన్ని బలపరిచి, ఫిబ్రవరి 27వ తేదీన జరిగే ఎన్నికల పోలింగ్‌లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కూటమి నాయకులు కోరారు. సోమవారం సాయంత్రం ఎంపీ క్యాంపు ఆఫీసులో ఎచ్చెర్ల నియోజకవర్గం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు అనెపు రామకృష్ణ, ఎచ్చెర్ల నియోజకవర్గ ప్రముఖ నాయకులైన రణస్థలం మండల పార్టీ ప్రెసిడెంట్ లంక శ్యామ్, శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి భానుజా నాయుడు, విజయనగరం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రౌతు సోమనాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు గొర్లె లక్ష్మణరావు, వివిఎన్పురం ప్రెసిడెంట్ కలిశెట్టి రామారావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ సోంబాబు సామంతుల తదితర నాయకులతో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై వారి క్యాంప్ కార్యాలయంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు సమీక్షా నిర్వహించారు. కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## నెల్లిమర్ల తహసీల్దార్ కార్యాలయంలో రైతు ఆత్మహత్యాయత్నం




విజయనగరం (చైతన్యరథం): నెల్లిమర్ల తహసీల్దార్ కార్యాలయంలో చనుమొల్ల అబద్ధం అనే రైతు, పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. బాధితుడు, ఆయన కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లిమర్ల మండలం గుషిణి పంచాయతీ చనుమొల్ల గ్రామంలోని 202/20సర్వే నెంబర్‌లో చనుమొల్ల అబద్ధంకు ఎకరంన్నర భూమి ఉంది. అందులో 70 సెంట్ల విస్తీర్ణం ఆన్లైన్ చేయాల్సి ఉంది. దీని కోసం రైతు 2020లో మ్యూటేషన్ కోసం దరఖాస్తు పెట్టుకున్నాడు. అప్పటి నుంచి రెవెన్యూ అధికారులు రేపుమాపంటూ వాయిదాలపై వాయిదా వేస్తూ వచ్చారని రైతు తెలిపారు. ప్రస్తుతం గట్టిగా నిలదీస్తే వీఆర్వో రూ. 3 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పడంతో రైతు తీవ్ర మనస్తాపం చెందాడు. దీంతో తహసీల్దార్ కార్యాలయంలో పురుగుల మందు తాగి, అధికారుల ముందే ఆత్మహత్యకు యత్నించాడు. తక్షణమే కుటుంబ సభ్యులు అప్రమత్తమై అతడ్ని ఆసుపత్రికి తరలించారు. అబద్దంకు ప్రాణాప్రాయం తప్పిందని వైద్యులు వివరించారు.

## జగన్‌రెడ్డి హంకారం ఏమాత్రం తగ్గలేదు : రామ్మోహన్‌నాయుడు



విశాఖపట్నం (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు ఉన్న అహంకారానికి తగ్గట్టుగానే ప్రజలు తీర్పు ఇచ్చినా ఆయనలో ఎటువంటి మార్పు రాలేదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజలు స్పష్టంగా తీర్పు ఇచ్చారు. జగన్‌రెడ్డికి ఉన్న అహంకారానికి తగ్గట్టుగానే సార్వ త్రిక ఎన్నికల్లో ప్రజలు ఛీకొట్టారు. అధికారం, కక్ష సాధింపులు, ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం, ఎవరినీ లెక్క చేయకపోవడం, రాజ్యాంగ వ్యవస్థలను తుంగలో తొక్కడం వంటి విషయాలన్నీ చూసిన ప్రజలు కేవలం 11 సీట్లకే వైసీపీని పరిమితం చేశారు. అయినా ఇప్పటికి జగన్‌రెడ్డి అదే రీతిలో మాట్లాడుతుండడం ఆశ్చర్యం కలుగుతోంది. అసలు వైసీపీ వాళ్లు చేస్తున్న పోరాటం దేనికోసం అంటే వాళ్ల నాయకుడికి ప్రతిపక్ష హోదా రాలేదని పోరాటం చేస్తున్నారంట. మొన్న కూడా చూశాం. వాళ్ల నాయకుడికి జెడ్ ప్లస్ కేటగిరీలో సెక్యూరిటీ కల్పించాలట.. అసలు ప్రజల కోసం పోరాటం చేయాలన్న ఆలోచనే జగనరెడ్డికి లేదు. ఆయన కోసం, ఆయనకు సెక్యూరిటీ కోసం మాత్రమే ఆ పార్టీ నాయకులు పోరాటం చేయడం చూస్తున్నారని అని కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు.

## గ్రూప్ - 2 మెయిన్స్ పరీక్షకు 92 శాతం హాజరు




రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) తెలిపింది. గత ఆదివారం నిర్వహించిన గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు మొత్తం 92,250 మంది అభ్యర్థులు అర్హత సాధించగా.. వారిలో 86,459 మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఇక మొత్తం అభ్యర్థుల్లో 92 శాతం మంది పరీక్షకు హాజరయ్యారని అధికారులు వెల్లడించారు. గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష మొత్తం 2 పేపర్లకు జరిగింది. ఈ రెండు పేపర్లకు ఆబ్జెక్టివ్ టైప్‌లో ప్రశ్నలు ఇచ్చారు. పరీక్ష జరిగిన రోజునే ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ ఆన్సర్ కీలను కూడా విడుదల చేసింది. వీటితోపాటు అభ్యర్థుల రెస్పాన్స్‌షీట్లను కూడా వెబ్‌సైట్‌లో అందుబాటులో పెట్టింది. ప్రశ్నలు, జవాబులపై అభ్యంతరాలు ఉంటే అభ్యర్థులు ఫిబ్రవరి 25 నుంచి 27వరకు ఆన్‌లైన్‌లో అభ్యంతరాలు లేవనెత్తాలని కమిషన్ కోరింది. గందరగోళం మధ్య ఆదివారం గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. హైకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాల్సినందున వాయిదా వేయాలని ఏపీపీఎస్సీ కార్యదర్శికి సాధారణ పరిపాలన శాఖ లేఖ రాసినప్పటికీ పరీక్ష రాసే అభ్యర్థులు డిగ్రీ పూర్తిచేసిన వారని, వాయిదా వేస్తే అది శాసనమండలి ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని ఏపీపీఎస్సీ కార్యదర్శి శనివారం సాయంత్రం ప్రభుత్వానికి లేఖ రాశారు. శాసనమండలి ఎన్నికలు నిర్వహించే కేంద్ర ఎన్నికల సంఘం పరిధిలోనే ఏపీపీఎస్సీ ఉన్నందున వాయిదా నిర్ణయం డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులను ప్రభావితం చేస్తుందన్న విషయాన్ని అందులో ప్రస్తావించారు. ఈ క్రమంలో పరీక్ష నిర్వహణపై శనివారం రోజంతా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పరీక్ష వాయిదా వేయలేమని, పరీక్ష నిర్వహించాల్సిందేనని ఏపీపీఎస్సీ ప్రకటన జారీ చేసింది. దీంతో ఆదివారం ఉదయం, సాయంత్రం రెండు పేపర్లకు గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు జరిగాయి.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తులదే గెలుపు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం తథ్యమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం విజయం కోసం రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తన నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. నగరంలో ఉన్న ప్రతి గ్రాడ్యుయేట్ ఓటర్ను ఆయన ప్రత్యక్షంగా కలుసుకుని వారి మొదటి ప్రాధాన్యత ఓటును పేరాబత్తుల రాజశేఖరానికి వేయాలని కోరుతున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి ఆయన స్థానిక 42వ డివిజన్లో పరిశీలకులు బత్తుల తాతబాబు, బోళ్ల వెంకట కృష్ణ ప్రసాద్ తదితరులతో కలిసి పర్యటించి గ్రాడ్యుయేట్లను కలుసుకుని వారికి కరపత్రాలు, నమూనా బ్యాలెట్ పేపర్లు అందచేసి పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయన విజయానికి సహకారం అందించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే తమకు న్యాయం జరుగుతుందని పట్టభద్రులు ఆలోచన చేస్తున్నారన్నారు. నిరుద్యోగులు, పట్టభద్రులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వారి వాణిని మండలిలో వినిపించి పట్టభద్రుల సమస్యలను దూరం చేసే సత్తా పేరాబత్తుల రాజశేఖరానికి ఉందన్నారు. అందుకే పేరాబత్తుల రాజశేఖరం పేరు ఎదుట 1 నెంబర్ వేసి ఆయనకు అఖండ విజయం చేకూర్చాలని గ్రాడ్యుయేట్లను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. ఆయన వెంట టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, స్థానిక టీడీపీ నాయకులు మళ్ల వెంకట రాజు, కేవీ శ్రీనివాస్, ఆదారి లక్ష్మీ నారాయణ తదితరులు ఉన్నారు.

# యనమల సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కౌన్సిలర్లు




తుని (చైతన్యరథం): ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు తునిలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. సోమవారం పలువురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెదేపాలో చేరిన వారిలో రూపాదేవి, శ్రీను, ప్రభావతి, వెంకటరమణ, నాగలక్ష్మి, సుభద్రాదేవి ఉన్నారు. దీంతో ఇప్పటి వరకు 15 మంది కౌన్సిలర్లు టీడీపీలో చేరినట్లయింది. ఇప్పటికే మెజార్టీ సభ్యులు టీడీపీలో చేరగా.. మరికొంతమంది వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. సోమవారం ఉదయం తుని మున్సిపల్ ఛైర్పర్సన్ పదవికి సుధారాణి రాజీమా చేశారు. మరోవైపు తుని పురపాలక ఉపాధ్యక్ష ఎన్నిక వాయిదా పడుతూ వస్తోంది. కోరం లేక నాలుగుసార్లు ఉపాధ్యక్ష ఎన్నికను వాయిదా వేశారు. దీంతో తునిలో మరోసారి ఎన్నిక నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

# మహాశివరాత్రి వేళ 80 ప్రత్యేక ఆర్టీసీ బస్సులు




మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయా ప్రాంతాల్లోని గోదావరి రేవుల్లో పుణ్యస్నానాలు ఆచరించేందుకు, శైవక్షేత్రాలను దర్శించుకునేందుకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం నాలుగు డిపోల నుంచి 80 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసేందుకు ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. ఆ మేరకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ఈ నెల 26న ఆయా రూట్లలో ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు సన్నద్ధమవుతున్నారు. మహాశివరాత్రికి భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని షెడ్యూల్ సర్వీసులతో పాటు ఆయా డిపోల నుంచి ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి షర్మిలాఅశోకా తెలిపారు. గతేడాది మహాశివరాత్రికి జిల్లాలోని రాజమహేంద్రవరం, గోకవరం, కొవ్వూరు, నిడదవోలు డిపోల నుంచి పట్టిసీమ, కోటిపల్లి, వంగలపూడి, భీమవరం, రంప తదితర ప్రాంతాలకు మొత్తం 59 ప్రత్యేక బస్సులను తిప్పగా ఈసారి వీటి సంఖ్యను 80కు పెంచారు. శివరాత్రి రోజున తెల్లవారుజాము 4 గంటల నుంచి ఈ బస్సులు ఆయా రూట్లలో తిరుగుతాయని అధికారులు చెబుతున్నారు.

# ఇలా చేస్తే రాష్ట్రంలో ఎక్కడున్నా పింఛను పొందొచ్చు



సామాజిక పింఛన్ల బదిలీ సౌకర్యంతో లబ్ధిదారులకు మేలు కలగనుంది. సాధారణంగా ప్రతినెలా పింఛను తీసుకునేందుకు దూరప్రాంతాల్లో ఉంటున్నవారు ఉరుకులు పరుగుల మీద తమ సొంతూళ్లకు వెళ్లి తీసుకుంటున్నారు. దీనికి రవాణా ఛార్జీల రూపంలో అధిక మొత్తంలో చేతిచమురు వదులుతోంది. ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారు పింఛను బదిలీ చేయించుకుంటే అక్కడే నగదు తీసుకునే వీలు కలగనుంది. రాష్ట్రంలో పింఛన్లు తీసుకునే సమయంలో ఇతర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు వచ్చేవారి సంఖ్య ప్రతి సచివాలయం పరిధిలో 5 నుంచి 10 మంది వరకు ఉంటున్నారు. 3 నెలలకోసారి తీసుకునే వెసులుబాటు కల్పించడంతో ఇతర ప్రాంతాల వారికి కొంత మేర ఉపశమనం కలిగింది. కాని ఇప్పుడు బదిలీ చేసుకునే అవకాశం కూడా కల్పించడంతో వారికి మరింత లబ్ధి కలగనుంది. ఎన్టీఆర్ భరోసా పింఛను బదిలీ చేసుకోవాలనుకుంటే ముందుగా దగ్గర్లోని సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. దీనికి సంబంధించి వెబ్సైట్లో ప్రభుత్వం ఆప్షన్ ఇచ్చింది. పెన్షన్ ఐడీ, ఏ ప్రాంతానికి బదిలీ చేసుకోవాలనుకుంటున్నారో చిరునామా ఇవ్వాలి. నివాసం ఉంటున్న జిల్లా, మండలం, సచివాలయం పేరు నమోదు చేయాలి. ఈ విధానంతో పంపిణీ శాతం మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ రాత పరీక్షలు



రైల్వే శాఖ ఆధ్వర్యంలోని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్సు(ఆర్పీఎఫ్), రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్ (ఆర్పీఎస్ఎఫ్) పరీక్షలు వచ్చే నెల 2వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ పరీక్షల సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను ఆర్ఆర్బీ విడుదల చేసింది. అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి వివరాలు పొందవచ్చు. ఈ స్లిప్పులో పరీక్ష కేంద్రం, నగరం, పరీక్ష తేదీ, సమయం, మార్గదర్శకాలు వంటి తదితర సమాచారం మాత్రమే ఉంటుంది. ఇక అడ్మిట్ కార్డులు పరీక్షకు 4 రోజుల ముందు అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉంచనుంది. కాగా మొత్తం 4208 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ఆర్ఆర్బి ఈ ఉద్యోగ నియామకాలు చేపట్టింది. ఆర్ఆర్బీ ఆర్పీఎఫ్ రాత పరీక్షలు (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) మార్చి 2 నుంచి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు రైల్వే శాఖ ఇప్పటికే విడుదల చేసిన షెడ్యూల్లో పేర్కొంది. మొత్తం 120 ప్రశ్నలతో 90 నిమిషాల వ్యవధిలో పరీక్ష రాయాల్సి ఉంటుంది. ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు. అలాగే తప్పు సమాధానాలకు 1/3వ వంతు నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. ప్రయత్నించని ప్రశ్నలకు మార్కులు ఉండవు, తీసేవేయరు. రాత పరీక్ష, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, ఫిజికల్ మెజర్మెంట్ టెస్ట్, మెడికల్ స్టాండర్డ్ టెస్ట్, సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. బీఆర్క్, బిప్లానింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జనవరి 30వ తేదీన నిర్వహించిన జేఈఈ (మెయిన్) పేపర్ 2 పరీక్ష ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఫిబ్రవరి 15న ప్రిలిమినరీ కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించిన అధికారులు 22వ తేదీన తుది కీ విడుదల చేశారు. తాజాగా ఫలితాలను కూడా అందుబాటులో తీసుకువచ్చారు. అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్వర్డ్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి స్కోరు కార్డును డౌన్లోడ్ చేసుకోవచ్చు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్ను గెలిపించండి



మైలవరం (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఇబ్రహీంపట్నం, కొండపల్లి, పరిసర ప్రాంత పట్టభద్రులతో కూటమి నేతలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కూటమి బలపరిచిన వ్యక్తికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ అశోక్బాబు, టీడీపీ ఎస్టీసెల్ అధ్యక్షులు ఎం. ధారునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థిని గెలిపించండి : మన్నవ



గుంటూరు (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణ–గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు జిల్లా కోర్ట్లో అడ్వకేట్స్ని కలిసి ఫిబ్రవరి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు 1వ అంకె వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ కోరారు. గత ప్రభుత్వంలో అమాయకులపై పెట్టిన అక్రమ కేసులు నుంచి ఎంతోమంది అమాయకులని కాపాడిన లాయర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై శాసనమండలిలో తన గళాన్ని... బలంగా వినిపించే నాయకుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అని అన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభత్వానికి మద్దతు తెలపాలని మన్నవ మోహనకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, టీడీపీ జోన్5 ఇన్ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర, గుంటూరు లీగల్ సెల్ అధ్యక్షులు చుక్కపల్లి రమేష్, ప్రముఖ న్యాయవాదులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**● గుంటూరులో బీసీ విభాగం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం**



గుంటూరు (చైతన్యరథం): ఈ నెల 27వ తేదిన జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ కోరారు. సోమవారం పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని నెహ్రునగర్, బుచ్చయ్యతోట తదితరల ప్రాంతాలలో పర్యటించారు. పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి కూటమి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రైవేటు రంగంలో ఉద్యోగాల కల్పన సాధారణంగా ప్రతిఏటా పెరుగుతూ ఉంటుంది... కానీ గత జగన్ ప్రభుత్వంలో ఉద్యోగాలు పెరగడం సంగతి అటుంచితే, భారీగా తగ్గిపోయాయి. 2014 టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రైవేటు పరిశ్రమల ఏర్పాటుతో సుమారు 5 లక్షలకు పైగా ఉద్యోగాలు వచ్చాయని, ఐటీ రంగంలోనే 34వేల మందికి, బీపీవో రంగంలో వేలమందికి ఉద్యోగాలొచ్చాయని అన్నారు. గత జగన్ సర్కారు దెబ్బకు ఉన్న పరిశ్రమలు పారిపోయాయని, కొత్త పరిశ్రమలు రాలేదన్నారు. వైసీపీ హయాంలో ఉపాధి అవకాశాలు తగ్గిపోయి... నిరుద్యోగ రేటు పెరిగిపోయిందన్నారు. గత చంద్రబాబు ఐదేళ్ల పాలనలో రెండుసార్లు గ్రూప్–1 నోటిఫికేషన్ విడుదల చేసి 134 పోస్టులు భర్తీ చేశారని, రెండుసార్లు గ్రూప్–2 నోటిఫికేషన్ విడుదల చేసి 1417 పోస్టులు భర్తీ చేయడంతో పాటు మూడుసార్లు డీఎస్సీ ద్వారా సుమారు 22వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేశారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోగా ఉన్నా ఉద్యోగాలనే తొలగిచేశారని మండిపడ్డారు. గత వైసీపీ పాలనలో జాబ్ క్యాలెండర్ గురించి ప్రశ్నించని లక్ష్మణరావు కేవలం తన స్వార్థం కోసం ఏపీ ప్రజలకు అన్యాయం చేసిన వైసీపీతో జతకట్టారని, గతంలో ప్రతి ఏటా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ పై ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణ్ రావు ఎప్పుడైనా ప్రశ్నించారా...? అని నిలదీశారు. గత వైసీపీ అరాచక పాలనలో పరిశ్రమలన్నీ తరలిపోయాయి.. కొత్త పరిశ్రమలు రాలేదు.. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మన ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది అని జగన్ నమ్మబలికి యువత భవిష్యత్తును నిర్వీర్యం చేసారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ అధ్యక్షులు మేకపోతుల సోమశేఖర్, నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి దాసరి రావణ్, జిల్లా కార్యదర్శి పాటిబండ్ల బలరాం, జనసేన నాయకులు యద్దల హేమచంద్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల సంతృప్తి

**●నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు**



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వ అరాచక, రాక్షస, నియంతృత్వ, కక్షలు, వేధింపులు, విధ్వంసక పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసుగెత్తారని... నేడు కూటమి ప్రభుత్వ తొమ్మిది నెలల పాలనలో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున జరిగాయనే ఆనందంతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని గన్నవరం నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్మెంట్ కో–ఆర్డినేటర్, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. సోమవారం సాయంత్రం గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు బాపులపాడు మండలం, మల్లవల్లి గ్రామంలో ఎన్డీయే కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు టీడీపీ నాయకులతో కలిసి గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికి వెళ్ళి మోడల్ బ్యాలెట్లు పంపిణీ చేసి ఆయనకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మల్లవల్లి నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్రం మొత్తం మీద 93 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిస్తే ఉమ్మడి కృష్ణాజిల్లాలో 100 శాతం స్ట్రైక్‌రేట్‌తో విజయం సాధించటం జరిగిందన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల ఎం.ఎల్.సి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూడా 100 శాతంతో గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల గ్రాడ్యుయేట్లు ఆలపాటిని గెలిపించటం ద్వారా పెద్దల సభకు వన్నె తేవాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా టీడీపీ నాయకులు యనమదల వెంకయ్యరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కలపాల కుమార్, స్థానిక టీడీపీ నాయకులు అక్కినేని కృష్ణాజీ, మాజీ ఎం.పి.టి.సి సభ్యులు షేక్ జాన్ బాషా, నీటి సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి రాంబాబు, షేక్ మీర్జావలి, మామిడి గోవింద్, సయ్యద్ ఖాలీషా తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రజలు వైసీపీని ఎప్పుడో బాయ్‌కాట్ చేశారు



అమరావతి /వినుకొండ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైసీపీని ఎప్పుడో బాయ్‌కాట్ చేసిన సంగతి మరిచి రాని ప్రతిపక్ష హోదా కోసం వృథా ప్రయాసను, ఆ పేరిట డ్రామాలను ఇకనైనా ఆపాలని జగన్‌కు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హితవు పలికారు. అసెంబ్లీలో హాజరు కోసం రెండు నిమిషాలు సభకు ఇలా వచ్చి... అలా పారిపోయే వ్యక్తికి ఆ ఎమ్మెల్యే పదవి మాత్రం ఎందుకని ప్రశ్నించారాయన. ప్రజాస్వామ్యంపై, వ్యవస్థలపై వీసమెత్తు గౌరవం లేని జగన్ ఇంకా 30ఏళ్లు రాజకీయాల్లో ఉంటే మాత్రం రాష్ట్రానికికి, ప్రజలకు ఒరిగేదేముంటుందని చురకలు వేశారు. సోమవారం నుంచి ప్రారంభమైన శాసనసభ సమావేశాల అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు చీఫ్ విప్ జీవీ. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ చీఫ్ విప్ హోదాలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, శాసన సభాపతి అయ్యన్నపాత్రుడికి ఆయన స్వాగతం పలికారు. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగించిన అనంతరం సభ రేపటికి వాయిదా వేశారు. శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, భాజపా నేత విష్ణుకుమార్ రాజుతో కలిసి పాల్గొన్నారు. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలను మార్చి 21 వరకూ నిర్వహించాలని బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. అనంతరం మాట్లాడిన చీఫ్ విప్ జీవీ.. జగన్ ప్రతిపక్ష నేతగా కూడా పనికిరాడని ప్రజలే తిరస్కరించిన తర్వాత ఇంకా వైకాపాకు ఆ హోదా ఎక్కడి నుంచి వస్తుందని ఎద్దేవా చేశారు. కేవలం అనర్హత భయంతోనే ఒక్కరోజు వచ్చి ముఖం చూపించి వెళ్లిపోయారని, అలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా అయినా గెలవడం ప్రజలు చేసుకున్న దురదృష్టంగా పేర్కొన్నారు.

# జగన్‌రెడ్డి డ్రామాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ అధినేత, పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి అండ్ కో సోమవారం అసెంబ్లీలో చేసిన డ్రామాను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఎద్దేవా చేశారు. సోమవారం ఏపీ అసెంబ్లీ సమావేశాలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... అసెంబ్లీలో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వచ్చిన జగన్‌రెడ్డి, ప్రజా దేవాలయం లాంటి అసెంబ్లీ వైపు కన్నెత్తి చూడలేదని, అసెంబ్లీకి రాకాపోతే అనర్హతటు వేస్తారనే భయంతో అసెంబ్లీకి వచ్చి, గవర్నర్ ప్రసంగం సమయంలో వారి సభ్యులతో "జగన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా" ఇవ్వాలని నినాదాలు చేయించి, వాక్ అవుట్ పేరుతో డ్రామాలు ఆడి బయటకి వెళ్ళిపోవటం చూసిన రాష్ట్ర ప్రజలలో చులకన అయ్యారని అన్నారు. బ్లూ మీడియా మొదలు పేటియం బ్యాచ్ వరకు చెలరేగిపోయి "నిలదీస్తాడు, కడిగేస్తాడు" అని ఊదర గొట్టారని, కానీ జగన్‌రెడ్డి ఫోటో దిగి వెళ్లిపోయాడని, ప్రతిపక్ష హోదా అనేది ప్రజలు, వ్యవస్థలు ఇవ్వాలి కానీ, డిమాండ్ చేసి, ఆందోళనలు చేస్తే రాదన్న విషయాన్ని జగన్‌రెడ్డికి కూడా తెలుసునని "తెలుగుదేశం పార్టీ 2019 ఎన్నికల్లో 23 సీట్లు సాధించింది. నలుగురు ఎమ్మెల్యేలను లాగేస్తే చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా పోతుందంటూ జగన్ చేసిన కామెంట్స్ గుర్తు చేస్తున్నామని గళ్ళా మాధవి తెలిపారు. ప్రజా సమస్యలపై వైసీపీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రతిపక్ష హోదానే అవసరం లేదని, అసెంబ్లీకి వస్తే చాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. లేని ప్రతిపక్ష హోదా కోసం పాకులాటపై పెడుతున్న దృష్టిలో సగమైనా ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు ప్రయత్నిస్తే మంచిదన్నారు.

# సింగడు రానే వచ్చాడు... పోనే పోయాడు అన్న చందంగా జగన్ తీరు



పొన్నూరు (చైతన్యరథం): ప్రజా తీర్పును జగన్ అవమానిస్తున్నారని, ప్రతిపక్ష హోదా అడిగేందుకే అసెంబ్లీకి రావడం, ప్రతిపక్ష హోదా ఇస్తేనే ప్రజల పక్షాన నిలబడతామనడం సిగ్గుచేటు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు అన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు మండలం కసుకర్రు గ్రామంలో ఏర్పాటుచేసిన బూత్ కన్వీనర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 11 మంది ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీ లో 11 నిమిషాలు ఉండలేదన్నారు. అద్దంకి సింగడు రానే వచ్చాడు.. పోనే పోయాడు అన్న చందంగా జగన్ వింత పోకడలు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోందన్నారు. 11 అనే సంఖ్య జగన్ ను వేధిస్తోందని చివరకు ఆ పదకొండులో 1 కూడా రాబోయే జనాలు తీసేస్తారని పేర్కొన్నారు. కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పొన్నూరు నియోజకవర్గం నుండి నేతలందరూ బూత్‌స్థాయి నుంచి బాధ్యత తీసుకోవాలన్నారు. శాసనసభ్యులు ధూళిపాల నరేంద్ర నేతృత్వంలో మొదటి ప్రాధాన్యత ఓటు ను ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి వేసి అత్యధిక మెజార్టీతో పొన్నూరు నియోజకవర్గం నుంచి ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి : కొమ్మాలపాటి



నరసరావుపేట (చైతన్యరథం): ఈనెల 27వ తేదిన జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా బలపరిచిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీడీపీ నేత కొమ్మాలపాటి శ్రీధర్ వ్యాఖ్యానించారు. సోమవారం నసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే చదలవాడ ఆరవిందబాబుతో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలు నమ్మి సాధారణ ఎన్నికల్లో 164 సీట్లు కట్టబెట్టారని ఎనిమిది నెలల కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందన్నారు. దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని పరిపాలించిందని, నిరుద్యోగుల సమస్యతో రాష్ట్రం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. అభివృద్ధిని కాంక్షించే ప్రజలు కూటమికి జై కొట్టారని, అదేవిధంగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కూటమి పార్టీలు బలపరిచిన అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హాస్టళ్లకు మెరుగులు.. విద్యార్థులకు వసతులు

## సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన పూతలపట్టు ఎమ్మెల్యే



పూతలపట్టు, (చైతన్యరథం): రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డొలా బాల వీరాంజనేయ స్వామిని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ సోమవారం విజయవాడలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేశారు. అనంతరం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పూతలపట్టు నియోజకవర్గంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తులకు రూ. 1.35 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే మురళీమోహన్ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వసతి గృహాల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని, విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సహకరించాలని, అదేవిధంగా పూతలపట్టు నియోజకవర్గంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించాలని మురళీమోహన్ మంత్రిని కోరారు. అనంతరం మంత్రి సానుకూలంగా స్పందించారు.

## హంస, యాళీ వాహనాలపై ఆది దేవతల దివ్య విహారం





శ్రీకాళహస్తి, (చైతన్యరథం): శ్రీకాళహస్తీశ్వరాలయ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సోమవారం ఉదయం గంగాభవానీ సమేత విశ్వేశ్వరుడు హంస వాహనంపై వైభవంగా విహరించారు. జ్ఞానప్రసూనాంబ యాళివాహనంపైనా, మూషికవాహనంపై వినా యకుడు, చప్పరాలపై శ్రీ వల్లీ దేవసేన సమేత కుమారస్వామి, చండీకేశ్వరుడు, భక్తకన్నప్ప స్వామి వారిని అనుసరించారు. తొలుత అలంకార మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు అర్చకులు విశేష అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. యాగశాలలో శాస్త్రోక్తంగా పూజలు జరిపి పురవిహారానికి తీసుకువచ్చారు. చతుర్మాడ వీధుల్లో ఊరేగుతున్న గంగాభవానీ సమేత పరమశివుడు, జ్ఞానప్రసూనాంబను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా పలుప్రాంతాల నుంచి వచ్చిన కళాకారుల ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. రాత్రి గంగాభవానీ సమేత ముక్కంటీశుడు రావణబ్రహ్మ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. మయూర వాహనంపై కొలువుదీరిన జగదాంబ, పంచమూర్తులు పరమేశ్వరుడి వెంట నడిచారు. శ్రీకాళహస్తి పట్టణం తోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కర్పూర హారతులు ఇచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

# దర్శి రోడ్లకు మహర్దశ

## డాక్టర్ గొట్టిపాటి చొరవతో స్పందించిన సర్కారు

## డీపీఆర్‌ల కోసం ధికారులకు సీఎం ఆదేశాలు



దర్శి, (చైతన్యరథం): దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేసిన కృషి ఫలించింది. వైసీపీ హయాంలో ధ్వంసమైన రోడ్లు, ప్రజలు పడిన ఇబ్బందుల గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను పలుసార్లు కలిసి పదేపదే వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించి అందుకు అవసరమైన నిధుల మంజూరుకు వచ్చే తొమ్మిదవ ఫైనాన్సు కమిషన్ నిధులను బడ్జెట్లో కేటాయించేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, ఐటీ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రోడ్లను పట్టించుకోకుండా ప్రజలకు నరకం చూపించారన్నారు. ఎనిమిది నెలల కూటమి పాలనలో మనం గ్రామీణ రోడ్లను పూర్తి చేసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే గ్రామాలలో రూ. 15 కోట్లతో రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. మరో ఐదు కోట్లతో ప్రధాన రహదారుల్లో మరమ్మత్తులు చేపట్టామన్నారు. ముఖ్యంగా దర్శి నియోజకవర్గంలోని గ్రామాల లింకు రోడ్లు అదేవిధంగా కురిచేడు – దొనకొండ ఆర్ అండ్ బి ప్రధాన రహదారి విస్తరణ పనులను గుర్తించాలని ముఖ్యమంత్రిని కోరిన మీదట అంచనాలు రూపొందించాలని ఆదేశాలిచ్చారని వెల్లడించారు. కురిచేడు – దొనకొండ రోడ్డు 25 కోట్లతో ప్రాథమిక అంచనాలను ఇప్పటికే పంపామని అయితే డీటెయిల్ అంచనాలు రూపొందించాలని కోరారు అన్నారు.

# సేవాతత్పరులకు అవినీతి మరకలా

## ఎంపీ వేమిరెడ్డి ఎమ్మెల్యేలు కావ్య, కాకర్లపై వైసీపీ ఆరోపణలు ఖండించిన మాజీ ఎమ్మెల్యే వంటేరు

జలదంకి, (చైతన్యరథం: ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై అవినీతి మరక అంటించడం అత్యంత దుర్మార్గపు చర్య అని మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జలదంకిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని జలదంకి మండల నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ కై రాజకీయాల్లోకి వచ్చిన వారిలో ముందు వరుసలో ఉన్నవారు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కావలి ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి అని ఆయన తెలిపారు. వైసీపీ నాయకులు గత ఐదు సంవత్సరాలలో మునుపెన్నడూ లేని విధంగా మైనింగ్, మద్యం, ఇసుక, దందాలను చేసి అదే భ్రమల్లో బతుకుతున్నారన్నారు. అధికారం లేకపోయేసరికి, అధికారంలో ఉన్నవారు కూడా వాళ్ల మాదిరిగానే చేస్తున్నారని కలలు కంటూ వారి కనుసన్నల్లో ఉన్న మీడియా ద్వారా అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. వారికి తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతామని ఆయన ఘాటుగా విమర్శించారు. రాష్ట్ర ప్రజలు వైసీపీ పార్టీ వారికి తగిన బుద్ధి చెప్పిన వారిలో మార్పు రాలేదన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి జీవితంలో ఎమ్మెల్యే కాలేరని జోస్యం చెప్పారు. మీరు మీ కుమారుడు వ్యాపారాలు చేసుకోవాలే తప్ప రాజకీయాలలో రాణించలేరన్నారు. చిల్లర రాజకీయాలు చేస్తే నియోజకవర్గ ప్రజలు తిప్పి కొడతారని గుర్తించుకోవాలన్నారు. 40 సంవత్సరాలుగా నియోజకవర్గంలో చేసింది ఏమీ లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 సీట్లకు పరిమితమైన మీరు కొంచెం కూడా ఆలోచన లేకుండా బయటకు రావడం సిగ్గుచేటు అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేయాలే తప్ప, చిల్లర రాజకీయాలు చేస్తే, ఎక్కువ రోజులు నిలబడలేరని తెలిపారు. వైసీపీ పార్టీ ఇక అధికారంలోకొచ్చే ప్రసక్తే లేదని ఆయన తెలిపారు.



తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు కొండంత అండ అని సభ్యత్వాలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా చేసుకుంటారని, ఎవరి మీద నా ఆధార పడవలసిన అవసరం పార్టీకి లేదని, 95 వేల సభ్యత్వాలు నియోజకవర్గంలో చేసి రికార్డు సృష్టించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. అమెరికాలో స్థిరపడిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పుణ్యభూమి మీద మమకారంతో, పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు ఇక్కడికి వచ్చారే తప్ప, మరొకటి కాదన్నారు. ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ నాయకత్వంలో నియోజకవర్గం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, దీనిని ఓర్వలేక పక్కదారి పట్టించేందుకు, మీడియాతో కలిసి ప్రతిపక్ష నాయకులు కుట్ర చేస్తున్నారన్నారు. ఈ కుట్రను ఐక్యంగా టిడిపి నాయకులు కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుమోహన్ రెడ్డి సీనియర్ నాయకులు మెదరమెట్ల శేషారెడ్డి, మునగాల తిరుపతి రెడ్డి, పొన్నం రోశిరెడ్డి, జిలుమూడి వేణుగోపాల్ రెడ్డి,జిలుమూడి వినయ్ కుమార్ రెడ్డి, పున్నూరు రామకృష్ణారెడ్డి, తలపనేని మధు నాయుడు, దగుమాటి మాలాద్రి రెడ్డి, వంటేరు నందగోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఇస్తిమా విజయవంతం

## - వీపీఆర్ ఫౌండేషన్ సహకారం మరువలేనిది
## - వేమిరెడ్డి దంపతులకు అల్లాహ్ ఆశీస్సులు ఉండాలి
## - ముస్లిం ప్రముఖుల కృతజ్ఞతలు

జలదంకి, (చైతన్యరథం: కొడవలూరు మండలంలోని చంద్రశేఖరపురం వద్ద రెండు రోజులు నిర్వహించిన తబ్లిగ్ ఎ జమాత్ రాష్ట్ర స్థాయి ఇస్తిమా విజయవంతం కావడంపై ఇస్తిమా నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఇస్తిమా విజయవంతంలో ప్రధాన పాత్ర వహించిన వేమిరెడ్డి దంపతులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఇస్తిమా ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. రెండు రోజుల పాటు నిర్వహించిన తబ్లిగ్ ఎ జమాత్ రాష్ట్ర స్థాయి ఇస్తిమా ముగింపు సందర్భంగా ఆ సంస్థ జిల్లా కార్యదర్శి నిజాముద్దీన్ విపిఆర్ ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్ల సహాయ సహకారాలతో రాష్టం నలుమూలల నుంచి లక్షకు పైగా భక్తులు హాజరైనా ఎక్కడా ఇబ్బందులు లేవన్నారు. విద్యుత్, పోలీసు అధికారులతో మాట్లాడి ఇస్తిమా నిర్వహణకు అనుమతులు ఇప్పించడమే కాకుండా ఇస్తిమా నిర్వహించే గ్రౌండ్ క్లియరెన్స్ కోసం జేసీబీ మొదలు, స్నాన పానాదులకు కోసం 20కి పైగా వాటర్ ట్యాంకర్లతో నిరంతర నీటి సరఫరా, 2 లక్షలకు పైగా వాటర్ బాటిళ్లు అందజేశారన్నారు. ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేస్తూ ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూశారన్నారు. స్థానిక గ్రామాల ప్రజలు కూడా తమకు ఎంతో సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు.వీపీఆర్ దంపతులకు అల్లాహ్ దీవెనలు ఎప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట టీడీపీ మైనారిటి సెల్ కార్యదర్శి ముహమ్మద్ జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ ఇస్తిమా నిర్వహణ విషయంలో సౌకర్యాల కల్పనకు సంబంధించి తాము ఏమడిగినా వేమిరెడ్డి దంపతులు సమకూర్చారని గుర్తు చేశారు. దాదాపు 25 ఎకరాల విస్తీర్ణం గల ఇస్తిమా గ్రౌండ్‌లో సీసీ కెమెరాలు, లక్షలాది వాటర్ బాటిళ్లు, భక్తుల కోసం మొబైల్ టాయిలెట్స్ సమకూర్చి ఇస్తిమా విజయవంతం కావడానికి కృషి చేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులకు ఆయన ముస్లిం సమాజం తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఇస్తిమా విజయవంతంలో వేమిరెడ్డి దంపతుల పాత్ర వెలకట్టలేనిదని చెప్పారు. మంత్రి నారాయణ, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ సహకారంతో ఇస్తిమాను విజయవంతం చేయగలిగామని చెప్పారు. నిరంతరం పర్యవేక్షిస్తూ ముస్లింలకు ఇబ్బందులు లేకుండా చూశారన్నారు. ఈ సందర్భంగా వారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం



నెల్లూరు పట్టణ టిడిపి నాయకులు నాయకులు ఎస్ఆర్ ఇంతియాజ్ మాట్లాడుతూ ఈ ధార్మిక కార్యక్రమంలో వేమిరెడ్డి దంపతులను భాగస్వాములు చేసి విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సేవలు అందేలా సహకరించిన ఘనత రాష్ట వక్ఫ్ బోర్డు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ గారిదన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు నెల్లూరు నగర పాలక సిబ్బందిని కేటాయించిన మంత్రి పొంగూరు నారాయణకు, ఇస్తిమాకు అన్నీ తామై నడిపిన ఎంపి వేమిరెడ్డి దంపతులకు ఇంతియాజ్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ మాట్లాడుతూ స్థానిక టిడిపి నేతల సహకారం, వేమిరెడ్డి దంపతుల దాతృత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సయ్యద్ నౌషాద్, కొడవలూరు మండల టీడీపీ నాయకులు సతీష్, నాగేశ్వరరావుతో పాటు పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామానికీ రోడ్లు

### భూమి పూజలో ఎమ్మెల్యే సునీత, ఇళ్లు, ఇళ్ల పట్టాలు త్వరలోనే అందిస్తామని హామీ

### సదాశివకాలనీకి సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్ అందిస్తానన్న సునీత



అనంతపురం, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏర్పడిన ఈ ప్రభుత్వంలో ఏ గ్రామంలో కూడా రోడ్డు సమస్య లేకుండా చేస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీలోని మధురానగర్, సదాశివనగర్ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో ఒక్కో కాలనీకి 25లక్షల చొప్పున మొత్తం 50లక్షల నిధులు మంజూరు కాగా వాటికి సంబంధించిన పనులను ఎమ్మెల్యే సునీత ప్రారంభించారు. సదాశివకాలనీకి సంబంధించిన వారు ఎమ్మెల్యే వద్దకు తమ సమస్యలు చెప్పుకున్నారు. ఇక్కడ 250 కుటుంబాల వారు ఇళ్లు నిర్మించుకున్నారని, వీటికి ఇంటి పట్టాలు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే వాటికి పట్టాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలో ఉన్న మిగిలిన వారికి కొత్తగా ఇంటి స్థలాలు, ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. అంగన్వాడీ స్కూల్ కు నూతన భవనం నిర్మిస్తామన్నారు. పింఛన్లు, రేషన్ కార్డుల సమస్యలు చెప్పగా.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు, రేషన్ కార్డులు త్వరలోనే అందిస్తామన్నారు. మరోవైపు తాగునీటి సమస్య గురించి కాలనీ వాసులు చెప్పగా.. వాటర్ ప్లాంట్ కోసం షెడ్ ఏర్పాటు చేసుకోవాలని, ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామీణ ప్రాంత సమస్యలపై ఎక్కువగా దృష్టి సారించిందన్నారు. ఇందులో భాగంగా గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. ఇతర మౌలిక వసతులు కూడా కల్పిస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో గ్రామాల అభివృద్ధి గురించి మచ్చుకైనా ఆలోచించలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రోడ్లు వేస్తామని చెప్పామని.. ఇప్పుడు నూతన రోడ్లతో గ్రామాల్లోకి అడుగు పెడుతున్నామని ఎమ్మెల్యే సునీత అన్నారు..



# ఎమ్మెల్యే చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం

### కొత్త బోరు వేసిన అధికారులు

### నీరు పుష్కలంగా పడడంతో గ్రామస్తుల్లో ఆనందం

పుట్టపర్తి, (చైతన్యరథం): పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో పుట్టపర్తి మండలంలోని కప్పల బండ పంచాయతీలో త్రాగునీటి సమస్యకు అధికారులు పరిష్కారం చూపారు. కప్పల బండ పంచాయతీలో ప్రజలు త్రాగునీటి సమస్యతో చాలా ఇబ్బంది పడుతున్నారని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకవచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశాల మేరకు రూ.5 లక్షల 50 వేల మండల నిధులతో సోమవారం నూతన బోరు వేసారు. మామిళ్ళకుంట క్రాస్ లోని దేవాలయం వెనుక వైపున 520 అడుగులు నూతన బోరు వేయడంతో నీరు పుష్కలంగా లభించాయి. గ్రామస్తుల విన్నపం మేరకు నీటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి తక్షణమే నూతన బోరు,పైపు లైన్ పనులు మంజూరు చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారికి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారికి కప్పల బండ పంచాయతీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నూతన బోరు ఏర్పాటుకు సహకరించిన స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలకు స్థానిక ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# దుమ్మురేపిన ధర్మవరం క్రీడాకారులు

### రసవత్తరంగా జరిగిన బాస్కెట్ బాల్ పోటీలు - విజేతలుగా బాల, బాలికల జట్లు



అనంతపురం, (చైతన్యరథం): ఉమ్మడి జిల్లా స్థాయిలో ఈ నెల 22, 23 తేదీల్లో అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఆర్డీటీ. బాస్కెట్బాల్ టోర్నమెంట్ పోటీల్లో ధర్మవరం బాలికల బాలుర జట్లు విజేతలుగా నిలిచారని ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రారెడ్డి తెలియజేశారు. అండర్ 15 విభాగంలో జరిగిన బాలికల ఫైనల్స్ పోటీల్లో బుక్కరాయసముద్రం జట్లతో పోటీ పడగా ధర్మవరం బాలికల జట్టు విజేతగా నిలిచింది. అలాగే బాలుర ఫైనల్ పోటీ నందు ధర్మవరం బుక్కరాయసముద్రంతో పోటీ పడగా ఈ పోటీల్లో ధర్మవరం విజేతగా నిలవడం ధర్మవరం బాస్కెట్బాల్ క్రీడా రంగానికి గర్వకారణమని ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రా రెడ్డి తెలిపారు, సోమవారం సాయంత్రం స్థానిక బాస్కెట్బాల్ గ్రౌండ్లో అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి కార్యదర్శి వాయల్పాడు హిదయతుల్లా, కోచ్ సంజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు వి నాగేంద్ర. ఏ రమేష్ బాబు తదితరులు గెలపొందిన జట్లకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు,



# అన్నీ భూమి సమస్యలే.. వైసీపీ కబ్జాలు, దందాలే

### పరిష్కరించాలని కోరిన మాలేపాటి

దగదర్తి, (చైతన్యరథం): మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌డేకు ఆయా సమస్యలపై అర్జీర్దారులు హాజరయ్యారు. అర్జీదారులకు భరోసాగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలపై అధికారులతో మాట్లాడారు. ముఖ్యంగా దగదర్తి మండలంలోని చెన్నూరు, దుండిగం, దామవరం, తిరువీధిపాడు పంచాయతీల నుండి వచ్చిన అర్జీదారుల పొలాల సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూకబ్జాలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# త్వరలో రాష్ట్రంలో వైసీపీ కనుమరుగు

### పులివెందుల నుంచి జగన్ పరుగో పరుగు - దమ్ము ధైర్యం గురించి అవినాష్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరం

కడప, (చైతన్యరథం): దమ్ము ధైర్యం గురించి అవినాష్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి హరి ప్రసాద్ ఎద్దేవా చేశారు. ప్రజలు తిరస్కరించినా సిగ్గు రాలేదని అన్నారు. హరి టవర్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్ష హెూదా గురించి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో రాద్ధాంతం చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రత్యేక హెూదా ప్రజలిస్తే వస్తుందని కేకలు వేస్తే రాదని తెలుసుకోవాలన్నారు. మాట తప్పను మడమ తిప్పను అనే జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హెూదా ఇవ్వనంతవరకు అసెంబ్లీకి వెళ్ళను అని చెప్పిన ఆయన అసెంబ్లీకి ఎలా వెళ్లాడని అన్నారు. పులివెందుల ఉప ఎన్నిక వస్తుందని పులివెందుల ప్రజలు ఎక్కడ తిరస్కరిస్తారో అని భయపడ్డాడని అన్నారు. ప్రతిపక్ష హెూదా అడిగే హక్కు పవన్ కళ్యాణ్ ఉందన్నారు. కానీ ప్రజలు తిరస్కరించిన జగన్‌కెలా వస్తుందని ప్రశ్నించారు. చిన్నాన్న వివేకానంద రెడ్డిని చెప్పిన హంతకులలో నువ్వొకడివి, తల్లికి చెల్లికి అన్యాయం చేసిన వాడు మీ జగన్, జగత్‌కిలాడీలంతా కలిసి టీడీపీ నాయకుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆ రోజు మా నాయకుడు చంద్రబాబు నాయుడు సీఎం గానే అసెంబ్లీలో అడుగు పెడతానని చెప్పారు. సీఎం గానే అడుగు పెట్టారు. కానీ మీ జగన్ సిగ్గు లేకుండా ప్రతిపక్ష హెూదా ఇవ్వకుంటే రానని బీరాలు పలికి అసెంబ్లీలో ఎలా అడుగు పెట్టాడని ప్రశ్నించారు. ప్రతిపక్ష హెూదా ఇస్తే మీ అన్న జగన్ ఏదో చించుతాడని చెప్తున్నావో గానీ సీఎంగా ఉన్నప్పుడే ఏమి చేయలేకపోయాడు ఇప్పుడేం చేస్తాడని నిలదీశారు. గత ఐదు సంవత్సరాలు వైసీపీ ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలించలేదన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని పరిపాలించారన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ గన్నేపాటి మల్లేష్ టీడీపీ నాయకులు బండి బాబు సాయి పాల్గొన్నారు.



# ఆలస్యంగా వచ్చా.. క్షమించండి




**- గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ప్రతినిధులతో ప్రధాని మోదీ**

**- విద్యార్థుల పరీక్షల కారణంగా ఆలస్యంగా బయలుదేరానని వివరణ**

భోపాల్: మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్లో జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం కొంత ఆలస్యంగా వచ్చారు. దీనిపై తన ప్రసంగంలో మొదటగా ప్రస్తావిస్తూ సదస్సులో పాల్గొన్న ప్రతినిధులకు క్షమాపణలు తెలిపారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10, 12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజభవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నాను.. అని మోదీ తెలిపారు.

అనంతరం ఆయన ప్రసంగం కొనసాగిస్తూ భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతోందని ప్రపంచ బ్యాంకు చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ దేశంలో ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థే పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపార రంగ ప్రముఖులు కుమార మంగళం బిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్, తదితరులు హాజరయ్యారు.

# పీఎం కిసాన్ నిధులు విడుదల



భాగల్‌పూర్: అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించే ఆశయంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పీఎం-కిసాన్ నిధులు సోమవారం జమయ్యాయి. ఈ పథకం కింద 19వ విడత నిధులను ప్రధాని మోదీ విడుదల చేశారు. బీహార్ లోని భాగల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' కింద నిధులు విడుదల చేశారు. తాజాగా విడుదల చేసిన రూ.22వేల కోట్లతో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. రైతులకు ఏటా ఒక్కో విడత రూ.2 వేల చొప్పున మూడువిడతల్లో రూ.6వేల సాయం అందించే "పీఎం కిసాన్" పథకాన్ని కేంద్రం 2019 ఫిబ్రవరి 24న ప్రారంభించింది. ఇప్పటివరకు 11 కోట్లమంది రైతులకు 18 వాయిదాల్లో రూ.3.46లక్షల కోట్లు అందజేసింది. రైతులకు పెట్టబడి, ఆర్థిక సాయంతోపాటు వారి జీవనోపాధిని మెరుగు పరచాలనే సదుద్దేశ్యంతో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ఏడాదికి రూ.6 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది.

**తేజస్ ఎంకే-1ఏ తయారీలో జాప్యం నివారణకు..**

# రక్షణ మంత్రిత్వశాఖ ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు



ఢిల్లీ: ఓవైపు వాయుసేనలో ఫైటర్ జెట్ల సంఖ్య పడిపోతుంటే.. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) మాత్రం విమానాల తయారీపై నిదానంగా స్పందిస్తున్నట్లు విమర్శలు వస్తున్న నేపథ్యంలో తేలికపాటి యుద్ధవిమానం (ఎల్సీఏ) తేజస్ ఎంకే-1ఏ తయారీని వేగవంతం చేయడానికి రక్షణ మంత్రిత్వ శాఖ ఒక హైలెవల్ ప్యానెల్‌ను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఇటీవల వాయుసేన చీఫ్ ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్ పలుమార్లు తేజస్ విమానాల తయారీలో హాల్ పనితీరుపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేశారు. వైమానిక దళంలో ఆపరేషనల్ స్క్వాడ్రన్ల సంఖ్య గణనీయంగా పడిపోతుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు.


తాజాగా ఈ సమస్యను పరిష్కరించడానికి ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటుచేశారు. దీనికి రక్షణశాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ నేతృత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. తేజస్‌ల తయారీలో హాల్ ఉత్పత్తి మందకొడిగా సాగడానికి ప్రధాన అడ్డంకులను గుర్తించి.. పరిష్కారాలను సూచించడం దీని ప్రధాన విధి. ఈ ప్యానెల్ నెల రోజుల్లో తన విధులను పూర్తి చేసి ఓ నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

సమీక్ష సందర్భంగా దేశ వైమానిక రంగంలో ప్రైవేటు సంస్థల పాత్రను బలోపేతం చేయడానికి ఉన్న మార్గాలను ఈ ప్యానెల్ అన్వేషించనుంది. వచ్చే 20 ఏళ్లలో తేజస్‌ల్లోని ఎంకే-1, ఎంకే-1ఏ, ఎం-2 వేరియంట్లకు చెందిన 350 తేలికపాటి యుద్ధ విమానాలను ఆపరేట్ చేయాలని వైమానిక దళం ఆశిస్తోంది.

భారత ప్రభుత్వం దేశీయ తయారీని ప్రోత్సహించేందుకు చేపట్టిన ఆత్మనిర్భర్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తేజస్ ప్రాజెక్టు అత్యంత కీలకమైంది. ఈనేపథ్యంలో ప్రాజెక్టు నత్తనడకపై వాయుసేన చీఫ్ తరచూ విమర్శలు చేయడం మొదలు పెట్టారు. ఇటీవల ఏరో ఇండియా షోలో ఆయన మాట్లాడుతూ మన అవసరాలు ఏమిటి.. ఆందోళనలు ఏమిటో మాత్రమే నేను తెలియజేయగలను. ప్రస్తుతం హాల్‌ను నమ్మే స్థితిలో నేను లేను.. అని కుండబద్ధలు కొట్టినట్లు తన అభిప్రాయం వెల్లడించారు. అంతకు ముందు జనవరిలో ఓ సదస్సులో మాట్లాడుతూ.. 2010లో ఆర్డర్ ఇచ్చిన 40 తేజస్ విమానాల డెలివరీ కూడా ఇప్పటికీ పూర్తి కాలేదని పెదవి విరిచారు. ప్రస్తుతం వాయు సేన వద్ద 36 తేజస్‌లు మాత్రమే ఉన్నాయి. ఇవికాకుండా 2021లో ఆర్డర్ ఇచ్చిన 83 అప్‌గ్రేడెడ్ ఎల్సీఏల కోసం కూడా వాయుసేన ఎదురుచూస్తోంది.

# లాకైన అనుపమ్ ఖేర్ ఎక్స్ ఖాతా

**- కారణం చెప్పాలంటూ మస్క్‌ని ప్రశ్నిస్తూ పోస్ట్**



ముంబయి: బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ ఎక్స్ ఖాతా కొంత సమయం పాటు లాకైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ తాజాగా ఆయన పోస్ట్ పెట్టారు. తన ఖాతా ఉన్నట్టుండి లాక్‌కు గురి కావడానికి కారణమేమిటో చెప్పాలంటూ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ను ప్రశ్నించారు. నటుడు అనుపమ్ ఖేర్ సోషల్ మీడియాలో ఎంతో చురుకుగా ఉంటారు. తాజాగా ఆయన ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ పెట్టారు. కొంతసమయం పాటు తన అకౌంట్ లాకైందని పేర్కొన్నారు. లాగిన్ కావడానికి ప్రయత్నించగా.. వచ్చిన సందేశాన్ని స్క్రీన్ షాట్ రూపంలో షేర్ చేశారు. మీ అకౌంట్ లాకైంది.. ఈ ప్లాట్‌ఫామ్ వేదికగా మీరు పోస్ట్ చేసిన కంటెంట్ విషయమై డిజిటల్ మిలీనియం కాపీరైట్ చట్టం కింద ఎక్స్‌కు ఒక ఫిర్యాదు అందింది.. అని అందులో రాసి ఉంది.

ఎలాన్ మస్క్ ను ట్యాగ్ చేస్తూ ఈ స్క్రీన్ షాట్ షేర్ చేసిన అనుపమ్ ఖేర్.. "డియర్ ఎక్స్.. నా ఖాతాకు సంబంధించి సేవలు పునఃప్రారంభమైనప్పటికీ ఇది ఎందుకు లాకైందో అర్థం కావడం లేదు. 2007 సెప్టెంబర్ నుంచి నాకు ఈ ప్లాట్‌ఫామ్‌లో ఖాతా ఉంది. ఎక్స్‌కు సంబంధించిన నిబంధనలపై నాకు అవగాహన ఉంది. కాబట్టి ఈ విషయం నన్ను కాస్త ఇబ్బంది పెట్టింది. మీ నిబంధనలకు విరుద్ధంగా నేను చేసిన పోస్ట్ ఏమిటి. దాని గురించి తెలుసుకోవాలనుకుంటున్నాను.. అని రాసుకొచ్చారు.

# ఢిల్లీ అసెంబ్లీ సమావేశాల తొలిరోజునే ఆప్ నిరసన



ఢిల్లీ: దేశరాజధానిలో బీజేపీ అధికారంలోకి వచ్చాక జరిగిన తొలి అసెంబ్లీ సమావేశాల మొదటిరోజునే సోమవారం ప్రతిపక్ష ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేతలు భారీ ఎత్తున నిరసనలు చేపట్టారు. సీఎం కార్యాలయం నుంచి బీఆర్ అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోలు తొలగించారంటూ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఆతిశీ ఆరోపించారు. బీజేపీ దళిత వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైందని ఆమె అన్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో బాబా సాహెబ్ అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోలు ఏర్పాటు చేశారని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం కార్యాలయం నుంచి వారి ఫొటోలను తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నిరసన చేపట్టారు. అసెంబ్లీ సమావేశానికి ముందు ఆప్ నేతలు అసెంబ్లీ వెలుపల ఆందోళనకు దిగారు. బీజేపీ ప్రభు త్వం తమ మొదటి క్యాబినెట్ సమావేశం లోపు ప్రతి మహిళ ఖాతాలో రూ.2,500 వేస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని ఆప్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. మార్చి 8 నాటికి ఢిల్లీలోని ప్రతి మహిళ ఖాతాలో మహిళా సమ్మాన్ యోజన మొదటి విడత డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. గత రెండ్రోజులుగా సీఎంను కలవడానికి తమకు సమయం కూడా ఇవ్వటం లేదని విమర్శించారు.

ప్రతిపక్షాలు చేపడుతున్న నిరసనలపై తాజాగా ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యే విజేందర్ గుప్తా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతలకు సభ సజావుగా నడవడం ఇష్టం లేదని, సభకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశంతో వారు ఇక్కడికి వచ్చారని వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలను రాజకీయం చేయొద్దని ఆప్ నేతలను వారించారు.

**కాజీరంగా నేషనల్ పార్క్‌లో..**

# ఏనుగులపై విదేశీ రాయబారుల సవారీ



కాజీరంగా: కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, 61 దేశాల రాయబారులు సోమవారం అసోంలో పర్యటించారు. ఇందులో భాగంగా కాజీరంగా జాతీయ పార్క్‌ను సందర్శించారు. అక్కడ ఏనుగు ఎక్కి సవారీ చేశారు. అనంతరం జీప్‌లో పార్క్ అంతా తిరుగుతూ ఏనుగులకు ఆహారం అందించారు. అస్సాం వ్యవసాయ శాఖ మంత్రి అతుల్ బోరా, కాజీరంగా లోక్‌సభ ఎంపీ కామాఖ్య ప్రసాద్ తాసా, కాజీరంగా నేషనల్ పార్క్ డైరెక్టర్ సోనాలి ఘోష్, డీఎస్ఓ అరుణ్ విఘ్నేష్.. విదేశీ రాయబారులకు అక్కడి విషయాలను వెల్లడించారు. వివిధరకాల జంతువులను సమీపం నుంచి చూడటం మంచి అనుభూతినిచ్చిందని జైశంకర్ తెలిపారు. రాష్ట్రంలో మంగళవారం జరిగే అడ్వాంటేజ్ అసోం 2.0 ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ ప్రారంభ సెషన్‌కు కూడా విదేశీ రాయబారులు హాజరవ్వనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కాజీరంగా పార్క్ లో విదేశీ రాయబారుల విహారం గురించి అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సోషల్ మీడియాలో పేర్కొంటూ పలు ఫొటోలు షేర్ చేశారు.

# న్యూజిలాండ్‌కు సమీపంలో చైనా యుద్ధ విన్యాసాలు

చైనా చుట్టుపక్కల దేశాలనే కాదు.. సుదూరంగా ఉన్న వాటినీ వేధిస్తోంది. తాజాగా సోమవారం న్యూజిలాండ్ తీరానికి అత్యంత సమీపంలో డ్రాగన్ యుద్ధ నౌకలు లైవ్ ఫైర్ డ్రిల్స్‌ను మొదలుపెట్టాయి. దీనిపై ఆ చిన్న దేశం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచాన్ని శాసించేస్థాయిలో నౌకాదళం (బ్లూవాటర్ నేవీ) సిద్ధం చేయాలని బీజింగ్ ప్లాన్‌లో భాగంగానే వీటిని నిర్వహిస్తున్నట్టు నిపుణులు అనుమానిస్తున్నారు. ఆస్ట్రేలియా– న్యూజిలాండ్ మధ్యలో టాస్మాన్ సముద్రంలో రెండు లైవ్ ఫైర్ డ్రిల్స్‌ను చైనా నేవీ నిర్వహించింది. శుక్ర, శనివారాల్లో ఇవి జరిగాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాలకు చెందిన ప్రయాణికుల విమానాలకు ఎటువంటి హెచ్చరికలు లేకపోవడంతో.. హఠాత్తుగా తమ మార్గాలను మధ్యలోనే మళ్లించుకోవాల్సి వచ్చింది. దీనిపై న్యూజిలాండ్ రక్షణ మంత్రి జూడిత్ కొల్లిన్స్ స్పందిస్తూ.. ఈ విన్యాసాలు అసాధారణమని పేర్కొన్నారు. ఆ నౌకల వద్ద అత్యాధునిక ఆయుధాలున్నాయని వెల్లడించారు. ఒక నౌకలో 112 లాంచ్ సెల్స్, యాంటీషిప్ బాలిస్టిక్ క్షిపణలు ఉన్నట్లు పేర్కొన్నారు. వీటి రేంజి సుమారు 540 నాటికల్ మైళ్లు ఉండొచ్చని వెల్లడించారు.

ఈ విన్యాసాలపై చైనా ప్రభుత్వ మీడియా స్పందిస్తూ.. పశ్చిమ దేశాలు కూడా వాటి సముద్ర జలాల్లో ఇలాంటి విన్యాసాలకు అలవాటు పడాలని సలహా ఇచ్చింది. చైనా మిలటరీ వ్యవహారాల నిపుణుడు షాంగ్ జోంగ్ పింగ్ గ్లోబల్ టైమ్స్‌తో మాట్లాడుతూ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీ భవిష్యత్తులో చైనా తీరాల్లోనే కాకుండా.. అంతర్జాతీయ జలాల్లో కూడా ఇటువంటి విన్యాసాలు నిర్వహిస్తుందని వెల్లడించింది. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ స్పందిస్తూ చైనా యుద్ధవిన్యాసాలు అంతర్జాతీయ చట్టాలను పాటించినా.. తమకు ముందస్తు సమాచారం ఇచ్చి ఉండాల్సిందన్నారు. ఆ దేశ విదేశాంగ మంత్రి పోనీ వాంగ్ స్పందిస్తూ.. ఈ పరిణామాలపై చైనాను వివరణ కోరనున్నట్టు వెల్లడించారు. కానీ, బీజింగ్ మాత్రం వీటిని కొట్టిపారేసింది. ఆ దేశ విదేశాంగశాఖ స్పందిస్తూ.. ఆస్ట్రేలియా



ఆకారణంగా ఆరోపణలు చేస్తోందని పేర్కొంది. చైనా ముందస్తు నోటీసులు ఇచ్చినట్టు వెల్లడించింది.

## మోదీతో మేం మాట్లాడితే తప్పేంటి?



తాను, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్రమోదీ వంటివారు కలిసి మాట్లాడుకోవడం ప్రజాస్వామ్యానికి ముప్పు అన్నట్లుగా వామపక్షాలు చిత్రీకరిస్తుండటం ఏమిటని ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా కన్సర్వేటివ్‌లను చూసే విషయంలో అవి ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తున్నాయని ఆరోపించారు. వాషింగ్టన్‌లో జరిగిన 'కన్సర్వేటివ్ రాజకీయ కార్యాచరణ సదస్సు'ను ఉద్దేశించి రోమ్‌నుంచి ఆమె వర్చువల్‌గా ప్రసంగించారు. అమెరికా అధ్యక్షుడిగా బిల్ క్లింటన్, బ్రిటన్ ప్రధానిగా టోనీ బ్లెయిర్ ఉన్నప్పుడు ప్రపంచవ్యాప్త వామపక్ష స్వేచ్ఛాయుత వ్యవస్థను సృష్టిస్తే వారిని రాజనీతిజ్ఞులుగా కీర్తించేవారని గుర్తుచేశారు. 'ట్రంప్ విజయాన్ని చూసి వామపక్షాలు వణికిపోతున్నాయి. వారి అసహనం క్రమేపీ హిస్టీరియాగా మారిపోతోంది. కన్సర్వేటివ్‌లు గెలవడం మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా చేతులు కలుపుతుండటం వారికి మింగుడుపడటం లేదు. మా గురించి చెబుతున్న అబద్ధాలను ప్రజలు ఎంతమాత్రం నమ్మడం లేదు. మాపై ఎంత బురద జల్లుతున్నా ప్రజలు మాత్రం మాకే ఓట్లు వేస్తున్నారు. ఎందుకంటే మేం స్వేచ్ఛను కాపాడుతూ మా దేశాలను రక్షించుకుంటూ వస్తున్నాం. ఉక్రెయిన్ సహా పలు ఉద్రిక్తతలున్నా ట్రంప్ నేతృత్వంలో అమెరికా, ఐరోపా సన్నిహితంగా ఉంటాయి. చీలికలు వస్తాయనేది భ్రమ' అని మెలోని స్పష్టంచేశారు.

## పాక్-బంగ్లా చెట్టాపట్టాల్



ఇటీవల కాలంలో భారత్‌తో సంబంధాలను దూరం చేసుకుంటున్న బంగ్లాదేశ్.. పాకిస్థాన్‌కు చేరువవుతోంది. 1971లో పాక్–బంగ్లాలుగా విడిపోయిన ఈ రెండు దేశాలు ఇప్పుడు తొలిసారి ప్రత్యక్ష వాణిజ్య సంబంధాలను ఏర్పరచుకున్నాయి. 50 వేల టన్నుల బియ్యంతో కరాచీలోని పోర్టు కాసీం నుంచి తొలి సరకు రవాణా నౌక బంగ్లాకు బయల్దేరింది. 1971లో పాకిస్థాన్ నుంచి తూర్పు పాకిస్థాన్ వేరుపడి.. బంగ్లాదేశ్ స్వతంత్రదేశంగా ఆవిర్భవించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి రెండు దేశాల మధ్య అధికారికంగా వ్యాపార సంబంధాలు లేవు. గతేడాది విద్యార్థి ఉద్యమం కారణంగా షేక్ హసీనా ప్రభుత్వం కూలిన తర్వాత అధికార పగ్గాలు చేపట్టిన బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం పాక్‌తో దోస్తీకి తహతహలాడుతోంది. ఆ నేపథ్యంలోనే రెండు దేశాల మధ్య ప్రత్యక్ష వాణిజ్య సంబంధాలు ప్రారంభం కావడం గమనార్హం.

రాజకీయంగా, దౌత్యపరంగా భారత్–బంగ్లా మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్నా.. సాంస్కృతికంగా ఇరు దేశాల మధ్య బంధమింకా బలంగా ఉందనే సంఘటన కుంభమేళాలో చోటుచేసుకుంది. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన కళాకారుల బృందం శనివారం కుంభమేళాలో నృత్య ప్రదర్శన ఇచ్చింది. ఈ గ్రూపునకు ఢాకా వర్సిటీ సహాయక ప్రొఫెసర్ రేచల్ ప్రియాంక నేతృత్వం వహించారు.

# ఇచ్చింది.. 100 బిలియన్ డాలర్లే..



రష్యాపై యుద్ధం చేసేందుకు తమకు అమెరికా అందించిన సాయం 100 బిలియన్ డాలర్లేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ వెల్లడించారు. ఇటీవల ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఈ విషయాన్ని ప్రస్తావించారు. యుద్ధంలో ఆయుధాల కోసం ఇప్పటి వరకు 320 బిలియన్ డాలర్లు ఖర్చుకాగా.. ఇందులో 120 బిలియన్ల డాలర్లను ప్రజలనుంచి సేకరించామని.. మరో 200 బిలియన్ డాలర్లను ఐరోపా సమాఖ్య, అమెరికా అందించాయని జెలెన్ స్కీ కీవ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. "మొత్తంగా అమెరికానుంచి 67 బిలియన్ డాలర్లు విలువైన ఆయుధాలు.. 31.5 బిలియన్ డాలర్ల బడ్జెట్ సపోర్ట్ మాత్రమే అందాయి. ఎవరైనా సరే దానిని 500 బిలియన్ డాలర్లుగా లెక్కగట్టి అంతమొత్తం ఖనిజ సంపద ఇవ్వమని అడగకూడదు" అని పేర్కొన్నారని కీవ్ ఇండిపెండెంట్ పత్రిక పేర్కొంది.

ఉక్రెయిన్‌కు యుద్ధంలో మద్దతు కొనసాగాలంటే బదులుగా 500 బిలియన్ డాలర్లు విలువైన ఖనిజాలను తమకు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారు. ఈ డీల్‌కు కీవ్ కూడా సానుకూలంగా ఉందని ట్రంప్ ఇటీవల పేర్కొన్నారు. చాలా సందర్భాల్లో అమెరికా అధ్యక్షుడు కీవ్‌కు అందించిన సాయాన్ని రకరకాలుగా చెప్పారు. ఓ సందర్భంగా ఏకంగా 350 బిలియన్ డాలర్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

నేటితో ఉక్రెయిన్ యుద్ధానికి మూడేళ్లు పూర్తయ్యాయి. మరోవైపు దీనికి ఒకరోజు ముందు రష్యా ఏకంగా 267 డ్రోన్లతో కీవ్‌పై దాడులు నిర్వహించింది. ఈ స్థాయిలో వీటిని వాడటం ఇదే తొలిసారి. 2022 ఫిబ్రవరి 24న 'ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్' పేరుతో రష్యా యుద్ధాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. నాటో విస్తరణను నిలువరించే ప్రయత్నం, డాన్బాస్ విమోచనం, నాజీయిజం నిర్మూలన వంటివి తమ లక్ష్యాలుగా పుతిన్ ప్రకటించారు. మొదట్లో మాస్కో సేనలు దూకుడు కనబర్చినా.. అనంతరం పాశ్చాత్య దేశాల ఆయుధ సాయంతో కీవ్ సైతం దీటుగా స్పందించింది. మూడేళ్లలో ఇరువైపులా లక్షలాదిమంది సైనికులు మరణించారు/ గాయపడ్డారు. కోట్ల డాలర్ల మేర ఆస్తినష్టం వాటిల్లింది.

# 2వేల మంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై ట్రంప్ వేటు




అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు, మానవతా దృష్టితో సహాయానికీ యూఎస్ ఎయిడ్ సంస్థ ద్వారా అందుతున్న నిధులను అమెరికా ప్రభుత్వం ఆపేసిన విషయం తెలిసిందే. తాజాగా 2 వేలమంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వేటు వేశారు. మిగిలినవారిలో కొంతమందిని మినహాయించి వేలమంది ఉద్యోగులకు బలవంతపు సెలవులు ఇచ్చినట్టు యూఎస్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ వెబ్‌సైట్‌లోని నోటీసు ద్వారా తెలుస్తోంది. ఉద్యోగుల తొలగింపునకు ఫెడరల్ జడ్జి అనుమతించిన తర్వాతే ట్రంప్ యంత్రాంగం ఈ విషయంలో ముందుకెళ్లారు.

ప్రభుత్వ ప్రణాళికను నిలిపివేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరిన ఉద్యోగుల విజ్ఞప్తిని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి కార్ల్ నికోలస్ తిరస్కరించారు. ప్రభుత్వం చేసే అనవసరపు ఖర్చులను తగ్గించడానికి పనిచేస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ ఇప్పటికే అనేకమంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటువేసిన విషయం తెలిసిందే. తాజాగా తీసుకొన్న నిర్ణయం మిగిలిన ఉద్యోగుల్లో భయాందోళన కలిగిస్తోంది. అయితే యుఎస్ ఎయిడ్ ద్వారా వృథా ఖర్చులు ఎక్కువవుతున్నాయని, అది నేరగాళ్ల సంస్థ అని మస్క్ ఇప్పటికే ఆరోపించిన విషయం తెలిసిందే. అందుకే నిధులను ఆపేస్తున్నట్లు ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా దాదాపు 600మంది ఉద్యోగులను కార్యాలయ భవనంలోకి వెళ్లనీయకుండా నిలిపివేశారు. ఈ ఆదేశాలపై ఫెడరల్ జడ్జి అమీర్ అలీ గతవారం తాత్కాలికంగా స్టే ఇచ్చారు. అమెరికా కాంగ్రెస్ సభ్యులు యూఎస్ ఎయిడ్ ద్వారా సాయం అందించడానికి ఆమోదం తెలిపినప్పుడు ప్రభుత్వం దాన్ని ఎలా నిలిపేయగలదని జడ్జి నిలదీశారు.

అయినా ట్రంప్ తన చర్యలను సమర్థించుకుంటున్నారు. యూఎస్ ఎయిడ్ ద్వారా భారత్‌లో జరిగిన ఎన్నికలలో పోలింగ్ శాతం పెంచడానికి అమెరికా ప్రభుత్వం రూ.182 కోట్లు ఇచ్చిందని ట్రంప్ పలుమార్లు ఆరోపించారు. ఇకపై అటువంటి నిధులను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచంలో అధిక సుంకాలు విధించే దేశాల్లో ఒకటైన భారత్‌వద్ద చాలా డబ్బు ఉందని, ఆ దేశానికి తామెందుకు నిధులివ్వాలని ప్రశ్నించారు. దీంతో ఈ విషయంపై ఇరుదేశాల మధ్య భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.

# గాజ ఒప్పందంపై నీలినీడలు

**- ఖైదీల విడుదలపై అడ్డం తిరిగిన ఇజ్రాయెల్**

**- నిరవధికంగా ఆలస్యం చేస్తామని నెతన్యాహు ప్రకటన**

గాజా కాల్పుల విరమణ ఒప్పందంపై మళ్లీ నీలినీడలు అలముకుంటున్నాయి. హమాస్ గురువారం ఆరుగురు బందీలను విడుదల చేసింది. ప్రతిగా ఇజ్రాయెల్ 600కు పైగా పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టాల్సి ఉంది. అయితే వారి విడుదలను నిరవధికంగా ఆలస్యం చేస్తున్నట్టు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. అప్పగింతల సమయంలో హమాస్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు బందీలను అవమానపరిచేలా ఉన్నాయని తెలిపారు. కాల్పుల విరమణ తొలి దశ ఒప్పందంలో భాగంగా ఇంకొక్క విడత బందీల మార్పిడి కార్యక్రమం మాత్రమే మిగిలి ఉంది. ఇందులో భాగంగా నాలుగు మృతదేహాలను హమాస్ అప్పగించాల్సి ఉంది. ఆ అప్పగింత కార్యక్రమం జరిగే వరకు 600కు పైగా ఖైదీలను విడిచిపెట్టబోమని నెతన్యాహు చెబుతున్నారు. దీంతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని గాడిలో పెట్టేందుకు మధ్యవర్తులు (ఈజిప్ట. ఖతార్ దేశాలు) ప్రయత్నాలు ప్రారంభించారు. అప్పగింత కార్యక్రమాలు అవమానకరంగా ఉన్నాయని ఇజ్రాయెల్ పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని, ఇది తప్పుడు వాదన అని హమాస్ పేర్కొంది..

వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయెల్ దూకుడు పెంచింది. అక్కడి పాలస్తీనా మిలిటెంట్లపై ఆపరేషన్ నిర్వహిస్తున్న తమ దళాలు.. ఈ ఏడాది కాలంపాటు కొనసాగుతాయని పేర్కొంది. వెస్ట్‌బ్యాంక్ ఉత్తర ప్రాంతం నుంచి 40 వేల మంది పాలస్తీనియన్లను శరణార్థి శిబిరాల నుంచి వేరే ప్రాంతాలు తరలిస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ తెలిపారు. ఈ ప్రకటన వెలువడగానే ఇజ్రాయెలీ యుద్ధ ట్యాంకులు.. జెనిన్ ప్రాంతంలోకి ప్రవేశించడం ప్రారంభించాయి. 2002 తర్వాత వెస్ట్‌బ్యాంక్‌లోకి ఇజ్రాయెల్ ట్యాంకులు ప్రవేశించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.



### ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ..

# బంగ్లాపై న్యూజిలాండ్ విజయం.. టోర్నీ నుంచి పాకిస్థాన్ ఔట్!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో న్యూజిలాండ్ జోరు కొనసాగుతోంది. బంగ్లాదేశ్‌తో సోమవారం జరిగిన కీలక మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన న్యూజిలాండ్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. బౌలింగ్‌లో మైకేల్ బ్రేస్ వేల్.. బ్యాటింగ్‌లో రచిన్ రవీంద్ర సత్తా చాటడంతో న్యూజిలాండ్ సునాయస విజయాన్నందుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 236 పరుగులు చేసింది. కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో(110 బంతుల్లో 9 ఫోర్లతో 77) హాఫ్ సెంచరీతో రాణించగా.. జకేర్ అలీ(55 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 45) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో మైకేల్ బ్రేస్‌వెల్(4/26) నాలుగు వికెట్లు తీయగా.. విల్ రూర్కీ(2/48) రెండు వికెట్లు పడగొట్టాడు. మ్యాట్ హెన్రీ, కైల్ జెమీసన్ తలో వికెట్ తీసారు.

**శతక్కొట్టిన రచిన్..**

అనంతరం న్యూజిలాండ్ 46.1 ఓవర్లలో 5 వికెట్లకు 240 పరుగులు చేసి గెలుపొందింది. రచిన్ రవీంద్ర(105 బంతుల్లో 12 ఫోర్లు, సిక్స్‌తో 112) సెంచరీతో చెలరేగగా.. టామ్ లాథమ్(76 బంతుల్లో 3 ఫోర్లతో 55) హాఫ్ సెంచరీతో రాణించాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో రిషద్ హొస్సేన్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, నహిద్ రాణా, టస్కిన్ అహ్మద్ తలో వికెట్ తీసారు.

పిచ్ స్లోగా ఉండటంతో పాటు ఆరంభంలోనే విల్ యంగ్(0), కేన్ విలియమ్స్(5) ఔటవ్వడంతో కాస్త ఉత్కంఠ నెలకొంది. కానీ రచిన్ రవీంద్ర.. డెవాన్ కాన్వే, టామ్ లాథమ్‌తో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. విజయం ముంగిట రచిన్, లాథమ్ ఔటవ్వగా.. గ్లేన్



ఫిలిప్స్(21నాటౌట్), బ్రేస్ వెల్(11నాటౌట్) విజయలాంఛనాన్ని పూర్తి చేశారు.

***పాకిస్థాన్ ఔట్..***

ఈ విజయంతో గ్రూప్-ఏ నుంచి న్యూజిలాండ్ సెమీస్ బెర్త్ ఖరారు చేసుకుంది. గ్రూప్-ఏ నుంచి రెండేసి మ్యాచ్‌లు గెలిచిన భారత్, న్యూజిలాండ్ సెమీఫైనల్‌కు అర్హత సాధించాయి. అయితే గ్రూప్-ఏ టాపర్ ఎవరా? అనేది ఇరు జట్ల మధ్య ఆదివారం(మార్చి 2) జరిగే మ్యాచ్ ఫలితం నిర్ణయించనుంది. న్యూజిలాండ్ తాజా విజయంతో గ్రూప్-ఏ లోనే ఉన్న ఆతిథ్య పాకిస్థాన్, బంగ్లాదేశ్ టోర్నీ నుంచి నిష్క్రమించాయి.

1996 వన్డే ప్రపంచకప్ తర్వాత ఐసీసీ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న పాకిస్థాన్.. లీగ్ దశలోనే ఇంటి ముఖం పట్టడం ఆ దేశ అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. భారీ అంచనాలతో బరిలోకి దిగిన పాక్ ఘోర పరాజయాలను నమోదు చేసింది. న్యూజిలాండ్, భారత్ చేతిలో చిత్తుగా ఓడింది.

# బాబర్ ఆజామ్ వల్లే పాకిస్థాన్‌కు ఓటమి: షోయబ్ అక్తర్



పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజామ్‌పై ఆ జట్టు మాజీ పేసర్, రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. పాకిస్థాన్ క్రికెట్‌కు అతను ఏ మాత్రం రోల్ మోడల్ కాదని, ఓ ఫ్రాడ్ అని మండిపడ్డాడు. బాబర్ ఆజామ్ స్లో బ్యాటింగ్ కారణంగానే పాకిస్థాన్ ఓటమిపాలైందని షోయబ్ అక్తర్ అభిప్రాయపడ్డాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో బాబర్ ఆజామ్‌ను పోల్చడం ఆపేయాలని అభిమానులకు సూచించాడు. విరాట్ కోహ్లీ సూపర్ స్టార్ అయితే బాబర్ ఆజామ్ టుక్ టుక్ బ్యాటింగ్‌కు హీరోనని వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 6 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసిన విషయం తెలిసిందే. విరాట్ కోహ్లీ సెంచరీతో చెలరేగడంతో ఈ మ్యాచ్ ఏకపక్షంగా ముగిసింది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన షోయబ్ అక్తర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. పాకిస్థాన్ క్రికెట్ టీమ్ గురించి మాట్లాడాలని కూడా లేదని, డబ్బులు ఇస్తున్నారని మాట్లాడుతున్నానని తెలిపాడు.

'మేం తరుచూ బాబర్ ఆజామ్‌ను విరాట్ కోహ్లీతో పోలుస్తాం. ఇప్పుడు కోహ్లీ హీరో ఎవరో చెప్పండి. సచిన్ టెండూల్కర్ 100 శతకాలు సాధిస్తే విరాట్ కోహ్లీ అతని ఘన వారసత్వాన్ని కొనసాగిస్తున్నాడు. బాబర్ ఆజమ్ హీరో ఎవరు? టుక్ టుక్. బాబర్ ఆజామ్ తప్పుడు హీరోలను ఎంచుకున్నాడు. అతని ఆలోచన విధానం తప్పు. బాబర్ ఆజామ్ మొదటి నుంచి మోసగాడే. పాకిస్థాన్ క్రికెట్ టీమ్ గురించి మాట్లాడేందుకు కూడా నాకు ఇష్టం లేదు. కానీ డబ్బులు ఇస్తున్నారనే కారణంతోనే మాట్లాడుతు న్నాను.'అని అక్తర్ అసహనం వ్యక్తం చేశాడు.

మరోవైపు అద్భుత శతకంతో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన విరాట్ కోహ్లీపై అక్తర్ ప్రశంసల జల్లు కురిపించాడు.



అతను ఓ సూపర్ హీరో అంటూ కొనియాడాడు. 'విరాట్ కోహ్లీ ఇలా రాణించడం గతంలో కూడా చూశాం. పాకిస్థాన్‌తో మ్యాచ్ ఉందని కోహ్లీకి చెబితే.. అతను సెంచరీ చేస్తాడు. అతనికి హ్యాట్సాఫ్. కోహ్లీ ఓ సూపర్ స్టార్. వైట్ బాల్ రన్ ఛేజర్. ఈ తరం అత్యుత్తమ బ్యాటర్. ఈ విషయంలో అతనిపై ఎలాంటి సందేహం అక్కర్లేదు. అతని ప్రదర్శన పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఈ ప్రశంసలకు అతను పూర్తి అర్హుడు.'అని షోయబ్ అక్తర్ చెప్పుకొచ్చాడు. ఈ గెలుపుతో గ్రూప్-ఏ నుంచి టీమిండియా సెమీస్ బెర్త్ దక్కించుకోగా.. పాకిస్థాన్ టోర్నీ నుంచి నిష్క్రమించేందుకు రెడీ అయ్యింది.

# కుల్దీప్ సంచలనం..

### 300 వికెట్ల మైలురాయిని చేరుకున్న ఐదో భారత స్పిన్నర్‌గా రికార్డ్



టీమిండియాలో అత్యుత్తమ స్పిన్నర్లలో ఒకరైన కుల్దీప్ యాదవ్ సైలెంట్‌గా భారీ మైలురాయిని సాధించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్థాన్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్ లో మూడు కీలక వికెట్లు పడగొట్టి భారత జట్టు విజయంలో ముఖ్య పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ కేవలం 241 పరుగులు మాత్రమే చేసింది. కుల్దీప్ యాదవ్ 9 ఓవర్లలో 40 పరుగులకు 3 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా కుల్దీప్ యాదవ్ మిడిల్ ఆర్డర్ లోని ఇద్దరు పాక్ బ్యాటర్లు సల్మాన్ ఆఘా, షాహీన్ షా అఫ్రిదిలను వరుసగా ఔట్ చేయడం ద్వారా పాకిస్థాన్ జట్టుపై తీవ్ర ఒత్తిడిని పెంచాడు.

ఈ మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్ మూడు వికెట్లు పడగొట్టడం ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో 300 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. భారత్ తరఫున 300 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో కుల్దీప్ ఇప్పుడు 13వ స్థానంలో ఉన్నాడు. అంతే కాకుండా 300 వికెట్ల మైలురాయిని చేరుకున్న ఐదో భారత స్పిన్నర్‌గా కుల్దీప్ నిలిచాడు. ఈ నేపథ్యంలో కుల్దీప్ పలువురి ప్రశంసలు అందుకున్నాడు.

***కుల్దీవ్ యాదవ్ అంతర్జాతీయ క్రికెట్ గణాంకాలు..***

- టెస్టులు: 13 మ్యాచ్‌లు, 56 వికెట్లు, బెస్ట్ బౌలింగ్ 5/40
- వన్డేలు: 109 మ్యాచ్ లు, 174 వికెట్లు, బెస్ట్ బౌలింగ్ 6/25
- టీ-20 మ్యాచ్‌లు: 40 మ్యాచ్‌లు, 69వికెట్లు, బెస్ట్ బౌలింగ్ 5/17

**అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్ల పూర్తి జాబితా..**

- ***అనిల్ కుంబ్లే-953***
- ***రవిచంద్రన్ అశ్విన్-765***
- ***హర్భజన్ సింగ్-707***
- ***కపిల్ దేవ్ -687***
- ***రవీంద్ర జడేజా-604***
- ***జహీర్ ఖాన్-597***
- ***జవకల్ శ్రీనాథ్-551***
- ***మహ్మద్ షమీ-458***
- ***జస్ప్రీత్ బుమ్రా-443***
- ***ఇషాంత్ శర్మ-434***
- ***అజిత్ అగార్కర్ -349***
- ***ఇర్ఫాన్ పఠాన్-301***
- ***కుల్దీప్ యాదవ్-301***

**ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌కు కుల్దీప్ అర్హుడు..**

భారత్, పాక్ మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీతో విరాట్ కోహ్లీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. కానీ కొంత మంది ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌కు మరొక ఆటగాడు అర్హుడని పేర్కొన్నారు. ఆ ఆటగాడు మరెవరో కాదు కుల్దీప్ యాదవ్. ఈ మ్యాచ్‌లో కుల్దీప్ 3వికెట్లు పడగొట్టాడు. పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో ప్రమాదకం౼మైన బ్యాటర్ల సల్మాన్ అలీ ఆఘా, షాహీన్ షా అఫ్రిది, నసీమ్ షాలను ఔట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ భారీ స్కోరు చేయకుండా కుల్దీప్ ఆపాడు. ఈ నేపథ్యంలో కుల్దీప్ యాదవ్ కూడా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌కు అర్హుడని కొందరు అభిప్రాయపడుతున్నారు.



# కోహ్లీ సెంచరీ కోసం లెక్కలు వేశాను: అక్షర్ పటేల్

టీమిండియా స్టార్ బ్యాటర్ కోహ్లీ సెంచరీ కోసమే తాను లెక్కలు చేశానని ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ తెలిపాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ శతకంతో చెలరేగడంతో టీమిండియా 6 వికెట్ల తేడాతో గెలుపొందిన విషయం తెలిసిందే. ఈ విజయంతో గ్రూప్-ఏ నుంచి సెమీస్ బెర్త్ ఖరారు చేసుకుంది.

అయితే ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ సెంచరీకి చివర్లో అక్షర్ పటేల్ సహకరించాడు. ఎలాంటి బౌండరీలు కొట్టకుండా సింగిల్స్‌తో అతనికి ఎక్కువగా స్ట్రైక్ ఇచ్చాడు. ఓ దశలో కోహ్లీ శతకం అసాధ్యమనిపించింది. కానీ అక్షర్ పటేల్.. సింగిల్స్‌తో కోహ్లీ శతకం చేసుకునేలా ప్రోత్సహించాడు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌటైంది. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్‌ను విరాట్ కోహ్లీ తనదైన బ్యాటింగ్‌తో నడిపించాడు. రోహిత్ శర్మ త్వరగానే ఔటవ్వడంతో క్రీజులోకి వచ్చిన కింగ్ కోహ్లీ.. శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్‌లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు



రిస్కీ షాట్స్ ఆడకుండా క్విక్ సింగిల్స్, డబుల్స్ తీసి సెంచరీ దిశగా సాగాడు.

అయితే విరాట్ కోహ్లీ సెంచరీ మార్క్ కావాల్సిన పరుగుల కంటే భారత విజయ సమీకరణం తక్కువగా ఉండటంతో శతకం అసాధ్యమనిపించింది. ఓ దశలో కోహ్లీ కూడా సెంచరీ చేయడం కుదురదని భావించాడు. ముఖ్యంగా కుష్దీల్ వేసిన 43వ ఓవర్‌లో భారత్ విజయానికి 4 పరుగులు అవసరమవ్వగా.. కోహ్లీ సింగిల్ తీసాడు. రెండో బంతికి అక్షర్ పటేల్ మళ్లీ సింగిల్ తీసి స్ట్రైక్ ఇవ్వడంతో షాక్ అయ్యాడు. అక్షర్ వైపు చూడగా.. నవ్వుతూ సెంచరీ చేసుకోవాలని సూచించాడు. ఆ మరుసటి బంతిని బౌండరీకి తరలించిన కోహ్లీ సెంచరీతో పాటు విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

కోహ్లీ శతకంపై స్పందించిన అక్షర్ పటేల్.. తొలిసారి తాను లెక్కలు చేసినట్లు తెలిపి నవ్వులు పూయించాడు. 'చివర్లో కోహ్లీ సెంచరీ కోసం నేను కూడా లెక్కలు చేశాను. నేను ఆడేటప్పుడు బంతి ఎడ్జ్ కావద్దని కోరుకున్నా. కోహ్లీ శతకం చాలా సరదాగా అనిపించింది. డ్రెస్సింగ్ రూమ్ నుంచి హై ప్రెజర్ గేమ్ చూడటం ఇదే తొలిసారి. అందులో విరాట్ భయ్యా సెంచరీ చేయడం ప్రత్యేక అనుభూతినిచ్చింది. ఈ మ్యాచ్ చాలా సరదాగా అనిపించింది. 50 ఓవర్ల ఫీల్డింగ్ తర్వాత కూడా విరాట్ కోహ్లీ వికెట్ల మధ్య పరుగెత్తిన తీరు అతని ఫిట్‌నెస్‌కు నిదర్శనం'అని అక్షర్ పటేల్ చెప్పుకొచ్చాడు.

# యాక్టింగ్‌కు ఛాలెంజ్ విసిరే పాత్ర అది...



రామాయణాన్ని ఆధారంగా చేసుకొని బాలీవుడ్‌లో 'రామాయణ' అనే భారీ బడ్జెట్ చిత్రం రూపొందుతోన్న విషయం తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రంలో రావణ్ పాత్రలో కనిపించనున్నారు కన్నడ నటుడు యశ్. ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం గురించి యశ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. "ఇదొక అద్భుతమైన పాత్ర. ఈ కథలో నటించడానికి ప్రత్యేకమైన కారణాలంటూ ఏమీ లేవు. కేవలం ఆ పాత్రలో నటించాలనే ఉద్దేశంతోనే ఓకే చెప్పాను. రామాయణానికి సంబంధించి ఇదికాకుండా వేరే ఏదైనా పాత్ర చేస్తారా అంటే.. నేను తప్పకుండా నో అనే చెబుతా. ఒక నటుడిగా ఇది నాకు సవాలుతో కూడుకున్న పాత్ర. ఆ పాత్రలో ఎన్నో షేడ్స్ ఉంటాయి. యాక్టింగుకు ఎంతో స్కోప్ ఉంటుంది" అన్నారు.

రణబీర్ కపూర్, సాయిపల్లవి జంటగా నటిస్తోన్న చిత్రమిది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న చిత్రం వచ్చే ఏడాదిలో విడుదలయ్యే అవకాశముంది. సహ నిర్మాతగా వ్యవహరించడంపైనా యశ్ మాట్లాడుతూ.. "డీనెగ్ సీఈవో నమిత్ మల్హోత్రాను గతంలో కలిశా. ఆయన 'రామాయణ' గురించి నాతో చెప్పారు. ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తున్నా పలు కారణాల వల్ల సాధ్యపడట్లేదని చెప్పారు. భారతీయ చిత్రాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న ఆయన విజన్ నన్ను ఆకర్షించింది.. దాంతో, ఈ ప్రాజెక్టుకు సహ నిర్మాతలుగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నా" అని తెలిపారు.

**'టాక్సిక్ టీమ్ బిగ్ ప్లాన్..!**

యశ్ ప్రస్తుతం 'టాక్సిక్' కోసం వర్క్ చేస్తున్నారు. దర్శకురాలు గీతూ మోహన్ దాస్ దీనిని రూపొందిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోన్న సినిమాకు సంబంధించిన ఒక ఆసక్తికర విషయం తాజాగా బయటకు వచ్చింది. అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను అలరించేలా టీమ్ దీనిని నిర్మిస్తోంది. కన్నడతోపాటు ఇంగ్లీష్‌లోనూ ఒకేసారి షూట్ చేస్తున్నారు. అన్ని భారతీయ భాషలతోపాటు పలు విదేశీ భాషల్లోనూ ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకు వచ్చేలా టీమ్ ప్లాన్ చేస్తోంది. ఆ మేరకు భారీగానే ఖర్చు పెడుతోందట.

# ఊర్వశికి బంపర్ ఆఫర్

బాలయ్య బాబు 'డాకు మహారాజ్' సినిమాలో ఊర్వశి రౌతేలాకి మంచి పాత్ర దక్కింది. ఆమె పాత్రలో గ్లామర్‌తో పాటు యాక్షన్‌కూడా బాగానే హైలైట్ అయింది. ఈ నేపథ్యంలో ఊర్వశి రౌతేలాకి మరో బంపర్ ఆఫర్ తగిలినట్టు తెలుస్తోంది.




ప్రశాంత్ నీల్ -ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న సినిమాలో ఊర్వశి రౌతేలాకి ఛాన్స్ దొరికిందట. ఇప్పటికే, ఈ సినిమా రెగ్యులర్ చిత్రీకరణ మొదలైంది. వచ్చే షెడ్యూల్‌లో ఊర్వశి రౌతేలా కూడా షూట్‌లో జాయిన్ కానుంది.

కాగా ప్రస్తుతం జరుగుతున్న తొలి షెడ్యూల్‌లో తారక్‌లేని సన్నివేశాల్ని చిత్రీకరిస్తున్నారు. మార్చి నుంచి ఎన్టీఆర్ సెట్స్‌లోకి అడుగు పెడతారట. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఓల్డ్ కోల్‌కత్తా బ్యాక్‌డ్రాప్‌లో ప్రత్యేక సెట్‌ను రెడీ చేస్తున్నారు. ఈ సెట్‌లోనే ఈసినిమా రెండో షెడ్యూల్ స్టార్ట్ కాబోతుంది. ఈ పీరియాడిక్ మాస్ యాక్షన్ డ్రామాలో ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ కనిపించబోతుంది. మలయాళ యువ హీరో టొవినో థామస్ కీలక పాత్రలో నటించనున్నాడు.

ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.మైత్రీ మూవీమేకర్స్,ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఆమధ్య ఈ సినిమా గురించి ప్రశాంత్ నీల్ మాట్లాడుతూ.. 'ఆడియన్స్ ఊహించని స్థాయిలో ఈ మూవీని తీస్తున్నాను. ఎన్టీఆర్‌పై అభిమానంతోఈ సినిమా చేస్తున్నాను' అని ఆయన పేర్కొన్నారు.

# వీరమల్లును కొల్లగొట్టినాదిరో..

పవన్ కల్యాణ్ నుంచి రానున్న పాన్ ఇండియా చిత్రాల్లో 'హరిహర వీరమల్లు' ఒకటి. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకులుగా వ్యవహరిస్తున్నారు. ఏఎం రత్నం సమర్పణలో ఎ దయాకర్ రావు నిర్మిస్తున్నారు. నిధి అగర్వాల్ కథానాయిక. తాజాగా ఈ సినిమా నుంచి రెండో పాట విడుదలైంది. 'కొల్లగొట్టినాదిరో..' అంటూ సాగే పాటను మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటశాల ఆలపించారు. చంద్రబోస్ లిరిక్స్, కీరవాణి స్వరాలు అందించారు. పాటలో పవన్‌తో కలిసి అనసూయ, పూజిత పొన్నాడ డ్యాన్స్ చేశారు. 'బిగ్ స్క్రీన్‌లో పాట మోత మోగిపోద్దంటూ' ఈ పాటను ఉద్దేశించి గతంలో అనసూయ చెప్పిన విషయం తెలిసిందే.



## బ్లో అప్

నభానటేష్



## 3న ఓటీటీకి 'పట్టుదల'

అజిత్ హీరోగా మాగిజ్ తిరుమనేని తెరకెక్కించిన యాక్షన్ థ్రిల్లర్ 'విదాముయార్చి'. తెలుగులో 'పట్టుదల' పేరుతో ఈనెల 6న బాక్సాఫీసు ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఓటీటీ వేదికగా సందడి చేసేందుకు సిద్ధమైంది. ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో మార్చి 3న రిలీజ్ కానుంది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీలో స్ట్రీమింగ్ అవుతుందని.. సోషల్ మీడియా వేదికగా ఓటీటీ సంస్థ ప్రకటించింది. త్రిష హీరోయిన్‌గా అలరించిన ఈ మూవీలో అర్జున్, రెజీనా తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

కథేంటంటే...: అజర్‌బైజాన్‌లోని ఓ అమెరికన్ కంపెనీలో ఉన్నతోద్యోగిగా పనిచేస్తుంటాడు అర్జున్ (అజిత్). ఆయన భార్య కాయల్ (త్రిష). ప్రేమించి పెళ్లి చేసుకున్న వారు పన్నెండేళ్లు అన్యోన్యంగా జీవిస్తారు. తర్వాత వైవాహిక బంధంలో మనస్పర్థలు చోటుచేసుకుంటాయి. అర్జున్ నుంచి విడిపోవాలనే నిర్ణయానికొస్తుంది కాయల్. తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లే ప్రయత్నంలో ఉన్న ఆమెని... తానే కారులో తీసుకువెళతానని, అది ఇద్దరికీ గుర్తుండిపోయే ఆఖరి ప్రయాణంలా ఉంటుందని చెబుతాడు అర్జున్. అందుకు కాయల్ ఓకే చెబుతుంది. అలా మొదలైన ఆ ఇద్దరి ప్రయాణంలో అనుకోని అవాంతరాలు ఎదురవుతాయి. ఆ తర్వాత కాయల్ కనిపించకుండా పోతుంది. ఇంతకీ కాయల్ ఏమైంది? ఆమెని వెదుక్కుంటూ వెళ్లిన అర్జున్ ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నాడు? దారి మధ్యలో తెలుగువారిగా పరిచయమైన రక్షిత్ (అర్జున్), దీపిక (రెజీనా)కీ అర్జున్, కాయల్‌కీ సంబంధం ఏమిటన్నది మిగతా కథ.



# ఓటీటీలోనూ 'డాకు మహారాజే'!

నందమూరి బాలకృష్ణ నటించిన రీసెంట్ బ్లాక్‌బస్టర్ మూవీ 'డాకు మహారాజ్' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాను దర్శకుడు బాబీ కొల్ల డైరెక్ట్ చేయగా పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకట్టుకుంది. పైగా థియేటర్లలో సూపర్ హిట్ అయిన డాకు మహారాజ్ అటు ఓటీటీలోనూ సూపర్ హిట్ అయింది. ఈ నెల 21న నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ అయిన సినిమాకు ఓటీటీ రెస్పాన్స్ అద్భుతంగా ఉంది. ముఖ్యంగా డాకు మహారాజ్‌ను చూసి ఇతర భాషల ప్రేక్షకులు ఫిదా అయిపోతున్నారు. ఈ క్రమంలోనే మలయాళ ప్రేక్షకులు ఓరేంజ్‌లో ఎంజాయ్ చేస్తున్నారు. రీసెంట్‌గా ఇలాంటి విజువల్ మాస్ ఫీస్ట్ చూడలేదు, బాలయ్య మాస్ స్క్రీన్ ప్రెజెన్స్ వేరే లెవల్ అని పోస్ట్‌లు పెడుతున్నారు.



మొత్తానికి 'డాకు మహారాజ్' సినిమా పాకిస్తాన్, బంగ్లాదేశ్, యుఏఈ వంటి దేశాలలో టాప్ 2లో ట్రెండింగ్ అవుతుండటం విశేషం. కాగా ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్ మరియు శ్రద్ధా శ్రీనాథ్ ప్రధాన పాత్రల్లో నటించారు. అలాగే, చాందిని చౌదరి, ఊర్వశి రౌతేలా, బాబీ డియోల్, బేబీ వేద అగర్వాల్ మరియు వీటీవీ గణేష్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన సినిమాకి థమన్ సంగీతం అందించారు. ఈ సినిమాలో బాలయ్యపై యాక్షన్ సీక్వెన్స్‌లను ఎఫెక్టివ్‌గా డిజైన్ చేశారు. అదే విధంగా పాత్రల చిత్రీకరణతో పాటు ఆ పాత్రల నేపథ్యాన్ని కూడా పర్ఫెక్ట్‌గా డిజైన్ చేశారు.